

ధర్మంచండి - తరించండి

స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం

కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.

సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...

శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి

శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్

A/c No. 30178925930, IFSC No. SBIN0010105

మరిన్ని వివరాలకు : 08573-281112, 281747

వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States

Y. Sreedevi
Proprietor

9397317951
Cell: 9515348320
GST : 36AHXPY3131E1ZX

NANDINI MEMENTOS

Corporate Gifting & Printing Services

Specialists in Medals*Gift Items*Shalls

E.mail- nandinimementos2@gmail.com

Chikkadpally, Hyderabad 500 020.

సంపుటి : 23 | సంచిక : 74 | ది.24-5-2024 | విజయవాడ | శుక్రవారం | పేజీలు : 8 | వెల : రూ.3/-

గౌతమ బుద్ధుడి సందేశం అందరికీ అవసరం : సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,మే 23 (వార్తాప్రభ) : ధ్యానాన్ని ఒక పనిగా చేయడం కాదని.. ప్రతి పనిని ధ్యానంగా చేయడాన్ని పాటించాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. బుద్ధ పూర్ణిమ పురస్కరించుకుని ఆయన సికింద్రాబాద్‌లోని మహాబోధి బుద్ధ విహార్‌ను సందర్శించారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ‘‘నేను పని చేసేటప్పుడు ధ్యానంగా ఉంటా. సమాజంలో అశాంతి, అసూయలను అధిగమించాల్సిన బాధ్యత అందరిది. మంచి సందేశం, ఆలోచనను పెంపొందించుకోవాలి.. సమాజానికి మేలు చేయాలన్న తలంపును ఇతరులకు పంచాలి. గౌతమ బుద్ధుడి సందేశం అందరికీ అవసరం. మహాబోధి బుద్ధ విహార్‌కు తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుంది. ధ్యాన మందిరం కోసం నిధులు కేటాయిస్తాం. ప్రతిపాదనలు పంపితే ఎన్నికల కోడ్ ముగిశాక నిధులు మంజూరు చేస్తాం’’ అని తెలిపారు..

ఆ ఒక్క వీడియోనే లీకైందా?

● వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణా రెడ్డి

గుంటూరు,మే 23 (వార్తాప్రభ) : మాచర్ల పాల్వాయి గేట్ ఈవీఎం ధ్వంసం ఉదంతంపై తెలుగు రాజకీయాల్లో ఆసక్తికర చర్చ నడుస్తోంది. ఈ వీడియో లీకేజీ వ్యవహారంలో ఎన్నికల సంఘం తీరుపైనా అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇదే విషయంపై స్పందిస్తూ ఎన్నికల సంఘానికి వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి కొన్ని సూటి ప్రశ్నలు సంధించారు. మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఈవీఎంను ధ్వంసం చేశారని చెబుతున్న పాల్వాయి గేట్ వీడియో నిజమైనదేనని ఎన్నికల సంఘం ప్రకటిస్తుందా?. వీడియో సరైందేనా? కాదా? అనేది నిర్ధారించకుండానే ఎన్నికల సంఘం చర్యలకు ఎలా దిగుతుంది?. ఒక వేళ నిజమైనదే అయితే ఆ వీడియో సోషల్ మీడియాలోకి ఎలా వస్తుంది?. మాచర్ల నియోజకవర్గంలో పోలింగ్ నాడు ఈవీఎంలకు సంబంధించి ఏడు ఘటనలు జరిగాయని ఈసీనే చెబుతుంది కదా.అలాంటప్పుడు కేవలం ఒక వీడియో మాత్రమే ఎలా లీక్ చేస్తుంది?. ఈసీకి చిత్తశుద్ధి ఉంటే మొత్తం వీడియోలను, 7 చోట్ల జరిగిన ఘటనలకు సంబంధించిన ఫుల్ వీడియోలను ఎందుకు బయటపెట్టదు?. అన్ని వీడియోలు బయటకు వచ్చినప్పుడే అసలేం జరిగిందన్నది బయటకు వస్తుంది కానీ, ఒక చిన్న క్లిప్పింగ్‌ను మాత్రమే బయటకు ఎలా వస్తుంది?. తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకునేందుకు, గుర్తించేందుకు ఈసీ ఎందుకు సరైన పద్ధతిలో నిర్ణయాలు తీసుకోవడం లేదు?. సోషల్ మీడియాలో సర్కులేట్ అవుతున్న రెండు వీడియోలను పరిశీలిస్తే అమాయక ఓటర్లపై టీడీపీ గుండాలు దాడి చేస్తున్నట్లు స్పష్టంగా తెలుస్తోంది. వారి మీద ఎన్నికల సంఘం చర్యలెందుకు తీసుకోవడం లేదు? దాని వెనక ఉన్నవారిని ఎందుకు పట్టుకోవడం లేదు? అని సజ్జల రామకృష్ణా రెడ్డి ప్రశ్నించారు.

ఈసీకి సజ్జల 10 ప్రశ్నలు : 13న జరిగితే 21వ తేదీన వీడియో బయటకు ఎందుకు వచ్చింది?. గుర్తు తెలియని వ్యక్తులని ఎలా ఫిర్యాదు చేయగలిగారు?. స్వయంగా ఎమ్మెల్యే ఉంటే ఇంత గోప్యత ఎందుకు? ఇన్నాళ్లూ టీడీపీ వాళ్లు గుర్తించలేదా?. పిన్నెల్లి అనుచరులు తమను బెదిరించారనే టీడీపీ వాదన నమ్మేలా ఉందా?. ఈ నెల 20న ఫిర్యాదు నమోదు అయ్యిందని ఈసీ వివరణ, అంటే ఇంతకాలం సీఈవో ఆఫీస్ ఆ ఫుటేజీని చూడలేదా?. అసలు ఇంతకాలం ప్రిసైడింగ్ ఆఫీసర్ ఏం చేశారు?. మిగతా వీడియోల సంగతి ఏంటి?. అందులో ఎవరు ఇన్‌వాల్వ్ అయ్యారనేది ఈసీ ఎందుకు దాస్తోందని సజ్జల రామకృష్ణా రెడ్డి ప్రశ్నించారు.

మంత్రి అంబటి, మోహిత్‌రెడ్డి పిటిషన్లను డిస్మిస్ చేసిన హైకోర్టు

అమరావతి,మే 23 (వార్తాప్రభ) : రీపోలింగ్ జరపాలని కోరుతూ మంత్రి అంబటి రాంబాబు, చంద్రగిరి వైసీపీ అభ్యర్థి మోహిత్‌రెడ్డి వేర్వేరుగా దాఖలు చేసిన రెండు పిటిషన్లను ఏపీ హైకోర్టు డిస్మిస్ చేసింది. పోలింగ్ రోజు హింసాత్మక ఘటనల నేపథ్యంలో సత్తెనపల్లిలోని నాలుగు పోలింగ్ కేంద్రాల్లో రీపోలింగ్ జరపాలని మంత్రి అంబటి ఉన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. మరో వైపు తిరుపతి జిల్లా చంద్రగిరిలో రీపోలింగ్ నిర్వహించాలని మోహిత్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను కూడా న్యాయస్థానం తోసిపుచ్చింది.

మంత్రి అంబటి రాంబాబుకు చుక్కెదురు : ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో మంత్రి అంబటి రాంబాబుకు చుక్కెదురయ్యింది. తాను పోటీ చేసిన సత్తెనపల్లిలో రీ పోలింగ్ జరపాలనే పిటిషన్‌ను హైకోర్టు ధర్మాసనం తోసిపుచ్చింది. ఎన్నికల ప్రక్రియ ముగిసిన తర్వాత రీ పోలింగ్ జరపడం ఏంటి అని ప్రశ్నించింది. మంత్రి అంబటి రాంబాబు వేసిన పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. సత్తెనపల్లిలో 4 పోలింగ్ బూత్‌లలో అక్రమాలు జరిగాయని, రీ పోలింగ్ నిర్వహించాలని అంబటి రాంబాబు కోర్టును ఆశ్రయించారు. ఆ పిటిషన్‌ను విచారించి, కొట్టి వేసింది. మరోవైపు చంద్రగిరిలో స్ట్రూటినీ రీ షెడ్యూల్ చేయాలని, రీ పోలింగ్ నిర్వహించాలని చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పిటిషన్ వేశారు. ఆ పిటిషన్‌ను కూడా హైకోర్టు ధర్మాసనం డిస్మిస్ చేసింది.

కోలకతా హైకోర్టు ఇచ్చిన తీర్పును బీజేపీ స్వాగతిస్తుంది : బీజేపీ నేత లక్ష్మణ్

హైదరాబాద్,మే 23 (వార్తాప్రభ) : ముస్లింలకు ఇచ్చిన రిజర్వేషన్లను రద్దు చేస్తు కోల్ కతా హైకోర్టు ఇచ్చిన తీర్పును బీజేపీ స్వాగతిస్తుందని బీజేపీ నేత, రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె. లక్ష్మణ్ అన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. 77ముస్లిం వర్గాలను ఓబీసీలో చేర్చడాన్ని కోర్టు తప్పుపట్టిందని చెప్పారు. ముస్లిం సమాజాన్ని రాజకీయ ప్రయోజనాలకోసం బెంగాల్ ప్రభుత్వం ఓబీసీ హోదా ఇచ్చిందని, ముస్లిం సంతుష్టికరణకు ఇది చెంపపెట్టు లాంటిదన్నారు. ముస్లిం రిజర్వేషన్లలపై మాట్లాడితే మోదీని తప్పుబట్టారని లక్ష్మణ్ అన్నారు. సర్వేలు చేయకుండా మూకుమ్మడిగా ముస్లింలను బీసీలలో చేరుస్తున్నారని లక్ష్మణ్ ఆరోపించారు. ఇదే తరహాలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణలలో కూడా బీసీలలో ముస్లింలను చేర్చారు. బీసీ (ఈ) కింద ముస్లింలకు ఇచ్చిన రిజర్వేషన్లు మేం ఎప్పటి నుంచో తప్పుబడుతున్నాం. ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్న వారిపై బీసీ సంఘాలు నిర్ణయం తీసుకోవాలని లక్ష్మణ్ కోరారు. రాజ్యాంగ బద్ధమైన పదవిలోఉండి కోర్టు తీర్పులకు విరుద్ధంగా మాట్లాడుతున్నారు.. కోర్టును అవమాన పరిచేలా మమతా బెనర్జీ మాట్లాడుతున్నారు. అంబేద్కర్ ఆత్మ క్షోభించేలా మాట్లాడుతున్నారు. ఈ విషయాన్ని రాజకీయాలకు ముడిపెట్టి మాట్లాడుతున్నారని లక్ష్మణ్ ఆవేదన వ్యక్తం చేశారు. కోర్టును అవమాన పరిచేలా నేతలు చేసిన వ్యాఖ్యలపై ఆందోళన కార్యక్రమాలు చేపడతామని లక్ష్మణ్ చెప్పారు. దేశ వ్యాప్తంగా ఈ నిరసన కార్యక్రమాల్లో బీసీలు పాల్గొనాలని బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడిగా పిలుపునిస్తున్నానని లక్ష్మణ్ తెలిపారు.

ఏపీలో పోలింగ్ ను మించిన కౌంటింగ్ టెన్షన్..!

ఇంటెల్ రిపోర్ట్స్‌తో అలర్ట్..!

ఏపీలో ఈసారి జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఎన్నడూ లేనంత భారీ స్థాయిలో పోలింగ్ జరిగింది. పోలింగ్ రోజు ఓటర్లు భారీ సంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి ఓట్లేశారు. ప్రధాన పార్టీలు పోలింగ్ ను ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో ఏకంగా 82 శాతం పోలింగ్ నమోదైంది. ఇదే ఇప్పుడు ఆయా పార్టీలను టెన్షన్ పెడుతోంది. పోలింగ్ సరళి మాకు అనుకూలమంటే మాకు అనుకూలమంటూ పైకి చెప్పుకుంటున్న నేతలకు లోలోపల మాత్రం ఫలితాలపై టెన్షన్ పెరుగుతోంది.

ఫైల్ ఫోటో

విజయవాడ,మే 23 (వార్తాప్రభ) : అదే సమయంలో రాష్ట్రంలో పోలింగ్ రోజు పలు చోట్ల చోటు చేసుకున్న హింసాత్మక ఘటనలు, వాటిపై ఈసీ తీసుకుంటున్న కఠిన చర్యలు, మరోవైపు నిఘా వర్గాల నివేదికలు నేతల్ని కలవరపెడుతున్నాయి. ఇప్పటికే రాష్ట్రంలో చోటు చేసుకున్న హింసపై తీవ్రంగా స్పందించిన ఈసీ పలువురు కీలక అధికారుల్ని సస్పెండ్ చేయడంతో పాటు బదిలీ వేటు కూడా వేసింది. అంతే కాదు సిట్ ఏర్పాటు చేసి విచారణ చేయిస్తోంది. ఈ నివేదిక కూడా ఇప్పటికే డీజీపీకి అందింది. అయితే ఇదంతా ఓ ఎత్తు.. ఇకపై జరిగేది మరో ఎత్తు అన్న అంచనాలు వెలువడుతున్నాయి. దీనికి కారణం నిఘా వర్గాల నుంచి వస్తున్న హెచ్చరికలే. ముఖ్యంగా కౌంటింగ్ కు ముందు నుంచే రాష్ట్రంలో పలు చోట్ల హింస ప్రజ్వరిల్లే ప్రమాదం పొంచి ఉందంటూ నిఘా వర్గాల నుంచి హెచ్చరికలు అందుతున్నాయి. అందులోనూ పవన్ కల్యాణ్ పోటీ చేసిన పిఠాపురం వంటి చోట్ల కూడా హింసకు అవకాశం ఉందంటూ అందిన నిఘా అలర్ట్స్ రాష్ట్రంలో పోలీసుల్ని సైతం కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి. దీంతో కౌంటింగ్ పై టెన్షన్ మరింత పెరుగుతోంది. ఇప్పటికే కౌంటింగ్ లో పలు జాగ్రత్తలు తీసుకుంటున్న పార్టీలు... ఎక్కడైనా తేడా వస్తే మాత్రం రెచ్చిపోయేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. కౌంటింగ్ లో అక్రమాలు జరిగితే ఎదుర్కొంటామని, ఈసీ నిష్పక్షపాతంగా వ్యవహరించాలని వైసీపీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి చేసిన వ్యాఖ్యలు చూస్తుంటే రాజకీయ పార్టీలు ఏ స్థాయిలో అలర్ట్ గా ఉన్నాయో అర్థమవుతోంది. ఇవన్నీ చూస్తుంటే ఈసారి కసిగా జరిగిన పోలింగ్ రేపు ఏదైనా ఫలితాల్లో తేడా వస్తే హింసకు కూడా కారణమవుతుందన్న ఆందోళన వ్యక్తమవుతోంది.

తెలంగాణలో సంచలన మార్పులకు పార్టీల శ్రీకారం..!

కొత్త అధ్యక్షుడి ఎంపికపై ముమ్మర కసరత్తు

తెలంగాణ,మే 23 (వార్తాప్రభ) : తెలంగాణలో రాజకీయ పార్టీలు మార్పులు కూర్పుల దిశగా ముందుకు సాగుతున్నాయి. మూడు ప్రధాన పార్టీలు కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలు సంస్థాగతంగా సంచలన మార్పులకు శ్రీకారం చుట్టబోతున్నాయి. రాష్ట్ర రాజకీయాల్లో చక్రం తిప్పే పార్టీల రాష్ట్ర అధ్యక్షుల నియామకాలపై ఫోకస్ పెట్టాయి కాంగ్రెస్, బీజేపీ. ఇక మరో పార్టీ బీఆర్ఎస్ సైతం ఇదే దిశగా అడుగులు వేస్తోంది. పార్టీని ఏ రకంగా ముందుకు తీసుకెళ్లాలి? ఎలాగూ రాష్ట్ర అధ్యక్షుడిగా కేసీఆర్ ఉంటారు, వర్కింగ్ ప్రెసిడెంట్ గా కేటీఆర్ ఆల్రెడీ ఉన్నారు. అడిషనల్ గా ఇంకేమేమి చేయాలి? ఈ దిశగా కేసీఆర్ కసరత్తు చేస్తున్నారు.

పార్టీల్లో సంస్థాగత మార్పులు.. తెలంగాణలో అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు ముగిశాయి. పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు జూన్ 4న విడుదల కాబోతున్నాయి. అప్పటివరకు రాజకీయ పార్టీల నేతలకు కొంత గ్యాప్ దొరికింది. ఈ గ్యాప్ లో.. ఆయా పార్టీల్లో ఎలాంటి సంస్థాగత మార్పులు చేయాలి? అనేదానిపై అన్ని పార్టీలు దృష్టి పెట్టాయి. అసెంబ్లీ ఎన్నికలకు ముందు బండి సంజయ్ ని తొలగించిన ఆయన స్థానంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా కిషన్ రెడ్డిని నియమించారు.

బీజేపీ కొత్త అధ్యక్షుడు ఎవరు? కాగా, అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల వరకు మాత్రమే కిషన్ రెడ్డి అధ్యక్షుడిగా ఉంటారని ముందుగానే జాతీయ స్థాయి నాయకత్వం క్లారిటీ ఇచ్చింది. దాంతో దాదాపుగా జూన్ నెలలోనే కిషన్ రెడ్డి అధ్యక్ష పదవి నుంచి తప్పుకోవడం ఖాయం. అదే నెలలోనే బీజేపీలో అధ్యక్ష మార్పు ఉండబోతోంది.

పీసీసీ పగ్గాలు ఎవరికి? ఇటు కాంగ్రెస్ పార్టీ విషయానికి వస్తే.. ఆ పార్టీ అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డి ఉన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీని విజయతీరాలకు చేర్చారు. ఆయన కృషికి ఫలితం దక్కింది. ముఖ్యమంత్రి కూడా అయ్యారు. దీంతో కాంగ్రెస్ కూడా కచ్చితంగా పీసీసీ అధ్యక్షుడిని మార్చబోతోంది. లోక్ సభ ఎన్నికల ఫలితాల తర్వాత కాంగ్రెస్ కి కొత్త అధ్యక్షుడు రానున్నారు.

పార్టీ బలోపేతం దిశగా కేసీఆర్ అడుగులు.. ఇక బీఆర్ఎస్ విషయానికి వస్తే.. రాష్ట్ర అధ్యక్షుడిగా మొదటి నుంచి కూడా కేసీఆర్ ఉన్నారు. 2019లో బీఆర్ఎస్ మరోసారి అధికారం చేపట్టింది. ఆ తర్వాత వర్కింగ్ ప్రెసిడెంట్ పదవిని కేటీఆర్ కి కట్టబెట్టారు. అధ్యక్షుడిగా కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా కేటీఆర్ ఇద్దరూ.. ఈ ఎన్నికల్లో కీలక పాత్ర పోషించారు. అయితే అనుకున్న ఫలితాలు రాలేదు. బీఆర్ఎస్ అధికారం కోల్పోయింది. మళ్లీ కార్యకర్తలను, పార్టీని పునరుత్తేజం చేసేందుకు క్షేత్రస్థాయిలో బలోపేతం చేసే దిశగా కేసీఆర్ అడుగులు వేస్తున్నారు.

హరీశ్ రావుకి ప్రాధాన్యత..! అధికారంలో ఉన్న పదేళ్లు పార్టీని పట్టించుకోలేదు, సంస్థాగతంగా నిర్మించలేదనే ఒక విమర్శ ఉంది. ఎన్నికలకు ఒక ఏడాది ముందు మాత్రమే అన్ని జిల్లాల్లో బీఆర్ఎస్ కార్యాలయాలను ప్రారంభించారు. జిల్లా అధ్యక్షులను మాత్రమే నియమించింది తప్పితే రాష్ట్ర కార్యవర్గం కానీ జిల్లా కార్యవర్గం కానీ ఎక్కడా లేదు. కాబట్టి కార్యవర్గ నిర్మాణాలతో పాటు, బీఆర్ఎస్ లో ఉన్న మరో కీలక నేత హరీశ్ రావుకి కొంత ప్రాధాన్యత ఇచ్చే దిశగా అడుగులు పడుతున్నట్లుగా తెలుస్తోంది.

మొత్తంగా మూడు ప్రధాన పార్టీల్లో ఎలాంటి మార్పులు జరగబోతున్నాయి? ఆ పార్టీల్లో ఏం జరగబోతోంది? లోక్ సభ ఎన్నికల ఫలితాల తర్వాత ఎలాంటి మార్పులు ఉండనున్నాయి? ఉన్న నాయకత్వాన్ని ఎలా కూర్పు చేయబోతున్నారు? ఇలాంటి అంశాలపై స్పెషల్ అనాలసిస్.. ”చక్రం తిప్పే రాష్ట్ర అధ్యక్షులు ఎవరు?

బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించిన పిన్నెల్లి

గుంటూరు,మే 23 (వార్తాప్రభ) : ఏపీ రాజకీయాల్లో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. పీవీప్యాట్ మెషీన్ ధ్వంసం కేసులో ఇరుక్కున్న మాచెర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణా రెడ్డి ముందస్తు బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించారు. ముందస్తు బెయిల్ కోరుతూ హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ లంచ్ మోషన్ పిటిషన్‌ను హైకోర్టు అనుమతించింది.

కోర్టులో లొంగిపోతారా? : ఇదిలాఉంటే నరసరావుపేట కోర్టులో పిన్నెల్లి రామకృష్ణారెడ్డి లొంగిపోతారనే ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలోనే అనుమానం వ్యక్తం చేస్తున్న పోలీసులు నరసరావుపేటలో అప్రమత్తమయ్యారు. కోర్టు ఆవరణలో భారీగా పహారా కాస్తున్నారు పోలీసులు. అయితే, పిన్నెల్లి కోర్టులో లొంగిపోయే అవకాశం ఉందని కేవలం అనుమానం మాత్రమే ఉందని, ఎలాంటి ఖచ్చితమైన సమాచారం లేదని పోలీసులు చెబుతున్నారు.

సీఈసీకి డీజీపీ నివేదిక : పాల్వయి గేట్ గ్రామంలో పోలింగ్ బూత్‌లోకి వచ్చిన ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి వీవీప్యాట్ యంత్రాన్ని ధ్వంస చేశారు. ఈ వ్యవహారాన్ని సీరియస్ గా తీసుకున్న ఎన్నికల సంఘం పిన్నెల్లిని అరెస్ట్ చేయాలని రాష్ట్ర పోలీసులను ఆదేశించింది. దాంతో పిన్నెల్లిని అరెస్ట్ చేసేందుకు పోలీసులు ప్రయత్నించగా ఆయన పరారీలో ఉన్నారు. ప్రస్తుతం ఆయన ఆచూకీ కోసం ప్రత్యేక పోలీస్ బృందాలు గాలిస్తున్నాయి. ఇదే విషయాన్ని ఈసీకి కూడా నివేదించారు రాష్ట్ర డీజీపీ. సీఈఓ ద్వారా కేంద్ర ఎన్నికల కమిషన్‌కు డీజీపీ నివేదిక పంపారు. మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని అరెస్టు చేసేందుకు నాలుగు ప్రత్యేక బృందాలు ఏర్పాటు

చేసినట్లు నివేదికలో పేర్కొన్నారు. పిన్నెల్లిపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఆయన్ను అరెస్టు కచేసేందుకు పాలన విభాగం ఎడిషనల్ ఎస్పీ ఆధ్వర్యంలో నాలుగు ప్రత్యేక బృందాలు నియమించామన్నారు. లుకౌట్ నోటీసులు ఇచ్చామని నివేదికలో పేర్కొన్నారు డీజీపీ. పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని త్వరలో అరెస్టు చేస్తామని డిజీపీ తెలిపారు. సిట్ ఐజీ వినీత్ బ్రిజీలాల్ ఇచ్చిన నివేదికను కూడా పంపుతున్నట్లు డీజీపీ తెలిపారు. ఈ కేసులో పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని ఏ -1 గా చేర్చామని చెప్పారు.

వాయుగుండంగా మారుతున్న అల్పపీడనం!

విజయవాడ, మే 23 (వార్తాప్రభ) : నైరుతి బంగాళాఖాతం మీదగా సముద్ర మట్టానికి 3.1 కిలోమీటర్ల వరకు ఆవర్తనం విస్తరించి ఉంది. దీని ప్రభావంతో ఏర్పడే అల్ప పీడనంవల్ల ఏపీలో వర్షాలు కురవనున్నాయి. శుక్రవారం ఉదయానికి ఇది వాయుగుండంగా మారుతుందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. వచ్చే ఐదురోజులు తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ అంచనా వేసింది.

మే 24, శుక్రవారం.. కాకినాడ, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీ సత్య సాయి, వైయస్ఆర్, అన్నమయ్య, అల్లూరి సీతారామ రాజు, అనకాపల్లి, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో తేలికపాటి జల్లులు కురుస్తాయి. అలాగే మోస్తరు వర్షాలు కూడా పడే అవకాశం ఉంది. కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, నంద్యాల, శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, విశాఖపట్నం, జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురుస్తాయి.

మే 25, శనివారం.. అల్లూరి సీతారామ రాజు, విశాఖపట్నం, అనకాపల్లి, శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో తేలికపాటి జల్లులతో పాటు మోస్తరు వర్షాలు కురుస్తాయి. వైయస్ఆర్, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి, కాకినాడ, శ్రీ సత్య సాయి, జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురవనున్నాయి. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పొలాల్లో పనిచేసే రైతులు, రైతు కూలీలు, పశువులు, గొర్రెల కాపరులు చెట్లకింద ఉండొద్దని, బహిరంగ ప్రదేశాల్లో ఉండరాదని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ సూచించింది.

హైదరాబాద్ ను ఉమ్మడి రాజధానిగా చేసేందుకు కుట్ర.. హరీష్ రావు కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్,మే 23 (వార్తాప్రభ) : హైదరాబాద్ ను జాయింట్ క్యాపిటల్ చేసే కుట్ర జరుగుతోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. హైదరాబాద్ పై జరుగుతున్న కుట్రను ఆపాలంటే mlc గా బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. హన్మకొండ హంటర్ రోడ్డులోని సీఎస్ఆర్ గార్డెన్స్ లో వర్ధన్నపేట నియోజకవర్గం పట్టభద్రుల ఉప ఎన్నిక సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హరీష్ రావు హాజరై మాట్లాడారు. గోదావరి నీళ్లను ఒక్క చుక్కా తీసుకోకద్దు అంటూ కొట్లాడామన్నారు. ఇప్పుడు ప్రభుత్వం గోదావరి నీళ్లు కాపాడే ప్రయత్నమే చేయడం లేదని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందరిని మోసం చేసిందని ఆరోపించారు. సీఎం కేసీఆర్ ఒక్కడు కూడా జై తెలంగాణ అనలేదని అంటున్నారన్నారు.

In the Court of
Asst. Commissioner of Labour
At Gudivada
E.C. No. 8/2023
Between :-
Thota Prabha Kumari & Others
... Applicants
And
V. Suresh Kumar & Another
... Opposite Parties
To
O.P. - I :
V. Suresh Kumar,
S/o. Venkateswara Rao,
R/o. D.No. 6-13,
Muppalla Village,
Chandarlapadu Mandal,
N.T.R. Dt.

పై నెంబరు E.C. 8/2023 Case లో తేది. 11-6-2024న Hon'ble Asst. Commissioner of Labour Court At Gudivada నందు వాయిదా కలదు. కావున ఈ O.P. I అడ్రస్సులో ఉన్న వారు 11-6-2024 తేదీన మధ్యాహ్నం 3.00 గంటలకు హాజరు కావలసినది.

J.V. Srinivasa Rao
Advocate
D.No. 2-114, Ganguru,
Penamalur Mandal,
Krishna Dt. Ph. 9490332669.
Vijayawada
22-5-2024

వార్తాప్రభ - పంచాంగం

శుక్రవారము, మే 24, 2024

రాహుకాలం - 10:35 నుండి 12:13 వరకు

యమగండం - 15:29 నుండి 17:07 వరకు

అమృత ముడియలు - 01:38, మే 25 నుండి, 03:16, మే 25 వరకు

దుర్ముహూర్తం - 08:08 నుండి 09:00 వరకు

తిథి - పాడ్యమి 19:25 వరకు

నక్షత్రం - అనూరాధ 10:10 వరకు

వార్తాప్రభ - రాశిఫలాలు



మే 24 ఏ రాశివారికి అనుకూల ఫలితాలున్నాయి...ఏ రాశులవారికి ప్రతికూల ఫలితాలున్నాయో ఇక్కడ తెలుసుకోండి...

మేష రాశి.. మేష రాశి వారికి ఈ రోజు మంచి రోజు. మీ వృత్తి జీవితంలో మీ భావోద్వేగాలు మిమ్మల్ని ఆధిపత్యం చేయనివ్వొద్దు. ఇది మీ పనితీరుపై ప్రభావం చూపిస్తుంది. ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా ఉంటుంది. రోజంతా బిజీగా ఉంటారు.

వృషభ రాశి.. ఈ రోజు మీకు సాధారణంగా ఉంటుంది. నూతన ప్రణాళికలు అమలుచేసేందుకు మంచిరోజు. వృత్తి పరమైన పనులు బాధ్యతాయుతంగా నిర్వహించండి. ఆర్థికంగా ఈరోజు మంచిరోజు. చిన్న చిన్న అనారోగ్య సమస్యలు మిమ్మల్ని ఇబ్బందిపెడతాయి.

మిథున రాశి.. ఈ రోజు మిథునరాశి వారికి ఈ రోజు సానుకూలంగా ఉంటుంది. డబ్బు సంబంధిత విషయాల్లో తెలివిగా వ్యవహరించండి. అనవసర వాదనలకు దూరంగా ఉండడం మంచిది.

కర్కాటక రాశి.. కర్కాటక రాశివారికి అనుకూలమైనరోజు. నూతన పెట్టుబడులు పెట్టేందుకు ఈ రోజు మంచి రోజు. కొంత భయంగా ఉన్నప్పటికీ రిస్క్ తీసుకోవడం అవసరం అని గుర్తించండి. మీ సృజనాత్మక ఆలోచనలు మంచి ఫలితాలను ఇస్తాయి.

సింహ రాశి.. ఈ రోజు మీకు శుభప్రదంగా ఉంటుంది. కెరీర్ విషయంలో మంచి ఫలితాలు పొందుతారు. వైవాహిక జీవితంలో ఉండే చిన్న చిన్న సమస్యలను పరిష్కరించుకునేందుకు ప్రయత్నించాలి. ఆరోగ్యంలో హెచ్చుతగ్గులుంటాయి.

కన్యా రాశి.. కన్యా రాశి వారికి ఈ రోజు అదృష్టం కలిసొస్తుంది. ఈ రోజు మీరు తీసుకునే రిస్క్ దీర్ఘకాలంలో ప్రయోజనకరంగా ఉంటుంది. మీరు ఇష్టపడే వ్యక్తితో లోతుగా కనెక్ట్ అవ్వడానికి ఇది అద్భుతమైన రోజు. ఆర్థిక సంబంధిత విషయాలు మీకు అనుకూలంగా ఉంటాయి. ఆహారం పట్ల శ్రద్ధ వహించండి.

తులా రాశి.. కుటుంబానికి సమయం కేటాయించాలి. అప్పుడే చాలా సమస్యలకు పరిష్కారం లభిస్తుంది. ఉద్యోగం, వ్యాపారంలో మీరు కష్టానికి తగిన ఫలితం పొందుతారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం. కొందరు రాజకీయప్రయోజనాలు పొందుతారు.

వృశ్చిక రాశి.. కొన్ని నిర్ణయాలు తీసుకునేందుకు వెనుకాడవద్దు. ఉద్యోగులు పనితీరుతో మంచి గుర్తింపు పొందుతారు. రోజంతా ఆనందంగా ఉంటారు. ఆర్థిక పరిస్థితి బాగానే ఉంటుంది..ఖర్చులు నియంత్రించండి.

ధనస్సు రాశి.. ఆర్థిక సమస్యలనుంచి బయటపడేందుకు మీ భాగస్వామిని సంప్రదించండి. కార్యాలయంలో అంకితభావంతో పనిచేయండి. వ్యాపారులు నూతన పెట్టుబడులు పెట్టేముందు మరోసారి ఆలోచించండి. ఆరోగ్యం మెరుగుపడుతుంది. అదృష్టం కలిసొస్తుంది.

మకర రాశి.. ఈ రోజంతా మీరు జాగ్రత్తగా ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలి. అనవసర విషయాల్లో రిస్క్ తీసుకోవద్దు. కుటుంబంలో కొంత గందరగోళం ఉంటుంది కానీ పరిస్థితులు మెరుగుపడతాయి. మ్యూచువల్ ఫండ్స్ లో పెట్టుబడులు కలిసొస్తాయి.

కుంభ రాశి.. ఈ రోజు మీరు పూర్తి విశ్వాసంతో ఉంటారు. మీ అభిరుచులను కొనసాగించేందుకు ప్రయత్నించండి. సవాళ్లకు భయపడొద్దు. ఆరోగ్యాన్ని, ఆహారాన్ని నిర్లక్ష్యం చేయవద్దు. ఆర్థిక సంబంధిత నిర్ణయాలు తీసుకునేముందు ఆర్థిక సలహాదారు సహాయం తీసుకోవచ్చు. సానుకూల ఆలోచనతో ముందుకు సాగండి.

మీన రాశి.. ఈ రోజంతా మీరు ఉత్సాహంగా ఉంటారు. కొత్త సవాళ్లను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉంటారు. ఆర్థిక సంబంధిత విషయాల్లో జాగ్రత్తగా వ్యవహరించాలి. ఖర్చులు తగ్గించాలి. మీ కమ్యూనికేషన్ నైపుణ్యం ఈరోజు మీరు మరింత ఉపయోగపడుతుంది.

రాష్ట్ర ఎన్నికల సంఘం వైఫల్యాలపై కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు

● ఎన్నికల నిర్వహణలో ఘోరంగా విఫలమైన రాష్ట్ర ఎన్నికల సంఘం ● ఎన్నికల సంఘం నిష్పాక్షికతపై అనుమానాలు ఉన్నాయి

● పోలింగ్ అనంతర హింస ఎన్నికల సంఘం వైఫల్యమే ● ఏపీ ఎడిటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వివిఆర్ కృష్ణంరాజు



విశాఖపట్నం,మే 23 (వార్తాప్రభ) : రాష్ట్రంలో స్వేచ్ఛగా, సజావుగా, ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించడంలో ఎన్నికల సంఘం ఘోరంగా విఫలమైందని ఏ.పీ. ఎడిటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వి వి.ఆర్. కృష్ణంరాజు అన్నారు. ఆయన నేడు ఇక్కడ మఠం వద్ద విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం వైఫల్యాలపై కేంద్ర ఎన్నికల సంఘం విచారణ జరపాలని కోరారు. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘంపై చీఫ్ ఎలక్షన్ కమిషనర్ కు ఫిర్యాదు పంపినట్లు ఆయన తెలియజేశారు. దేశవ్యాప్తంగా ఇప్పటివరకు ఐదు రౌండ్ల ఎన్నికలు పూర్తయ్యాయని కానీ ఎక్కడ పోలింగ్ అనంతరం రాష్ట్రంలో జరిగిన అన్ని హింసాత్మక సంఘటనలు జరగలేదని కృష్ణంరాజు చెప్పారు. పల్నాడు, నంద్యాల ,అనంతపురం, తిరుపతి చిత్తూరు, గుంటూరు జిల్లాల్లో హింసాత్మక సంఘటనలో పాల్గొన్న 4668 మందిపై కేసులు నమోదు చేశారని ఆయన అంటూ రాష్ట్ర ఎన్నికల చరిత్రలో ఇంత పెద్ద సంఖ్యలో హింసాత్మక సంఘటనలు జరగటం ఇదే మొదటిసారి అన్నారు . 10 చోట్ల కూటమి సానుభూతిపరులు ఒకచోట వైసిపి నాయకుడు ఈవీఎంలను ధ్వంసం చేశారని ,ఈ సంఘటన లపై ముందస్తు సమాచారం ఉన్నప్పటికీ ఎన్నికల సంఘం ఉదాసీనంగా వ్యవహరించిందన్నారు. 2019 ఎన్నికల్లో సుమారు 80% ఓటింగ్ నమోదయిందని, ఈసారి ఎన్నికల్లో అది మరింత పెరిగే అవకాశం ఉందని ఎన్నికల సంఘానికి తెలిసినప్పటికీ ఏర్పాట్ల విషయంలో ఘోరంగా విఫలమైందన్నారు. చిన్న పోలింగ్ కేంద్రాల్లో మూడు నుంచి నాలుగు బూతులు ఏర్పాటు చేశారని ,ఒక్క బూతుకు వేయి నుంచి 1500 ఓట్లు కేటాయించారని దీనివల్ల ఓటర్లు అనేక గంటలపాటు క్యూ లైన్ లో నిలబడాల్సి వచ్చిందని కృష్ణంరాజు తెలియజేశారు ఈ పోలింగ్ బూత్లలో సిబ్బందికి ,ఓటర్లకు కనీస సదుపాయాలు కూడా కల్పించలేదని ,ఎండ ఎక్కువగా ఉన్నప్పటికీ టెంట్లు కూడా ఏర్పాటు చేయలేదని ఆయన చెప్పారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన వెంటనే రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగమంతా ఎన్నికల సంఘం ఆధీనంలోకి వచ్చిందని కృష్ణంరాజు గుర్తు చేశారు కొన్నిచోట్ల పోలింగ్ బూత్ సిబ్బంది కూడా ఒక పక్షానికి అనుకూలంగా వ్యవహరించారని ఆరోపణలు కూడా ఉన్నాయని వాటిపై కూడా ఎన్నికల సంఘం విచారణ జరిపించాలని ఆయన కోరారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నిస్పాక్షికతపై కూడా అనుమానాలు వస్తున్నాయని ఆయన అంటూ ఒక రాజకీయ పక్షం చేసిన పలు ఫిర్యాదులపై ఎన్నికల సంఘం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని అన్నారు. శాంతిభద్రతలు సజావుగా ఉన్న ప్రాంతాల్లో కూడా ఎన్నికల సంఘం ప్రతిపక్షాల అభ్యర్థన మేరకు పోలీసు అధికారులను బదిలీ చేసిందని తదనంతరం ఆయ ప్రాంతాల్లో అనుభవం లేని వారిని నియమించడంతో అక్కడ శాంతిభద్రతల సమస్యలు తలెత్తయని కృష్ణంరాజు అన్నారు. అలాగే బిజెపి అధ్యక్షురాలు కొంతమంది పోలీసు అధికారులు జాబితాను రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఇవ్వటం, ఆ జాబితాలో కొందరిని ఎన్నికల సంఘం నియమించటం కూడా సమంజసంగా లేదన్నారు. రాష్ట్ర పోలీసులతో పాటు సుమారు 30 వేల మంది కేంద్ర సాయుధ బలగాలు కూడా ఎన్నికల విధుల్లో నిమగ్నమైనప్పటికీ శాంతిభద్రతలు కాపాడలేకపోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పిన్నెల్లి రామకృష్ణారెడ్డి వ్యవహారాన్ని ప్రస్తావిస్తూ ఈవీఎం ధ్వంసం సంఘటనకు ముందు ఆయన ఆ పోలింగ్ కేంద్రంలో రిగ్గింగ్ జరుగుతోందంటూ ఫిర్యాదులు పంపినప్పటికీ ఎన్నికల సంఘం, పోలీసులు స్పందించలేదన్నారు . అధికారులు సకాలంలో స్పందించి ఉంటే ఈ సంఘటన జరిగి ఉండేది కాదన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ ఎన్నికల్లో డబ్బు పంపిణీ జరిగిందని పారిశ్రామిగ్రతలు వ్యాపారవేత్తలు ఎన్నారైలు పోటీ చేసిన చోట్ల ఓటుకు 5వేల రూపాయల వరకు పంచినట్లుగా వార్తలు వచ్చాయని ఆయన అంటూ ఎన్నికల్లో మద్యం డబ్బు ప్రభావాన్ని అరికట్టడంలో ఎన్నికల సంఘం ఘోరంగా విఫలమైందన్నారు.

జిల్లా ప్రజా పరిషత్ సమావేశం నిరవధిక వాయిదా

కాకినాడ,మే 23 (వార్తాప్రభ) : ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రజా పరిషత్ సాధారణ సర్వ సభ్య సమావేశము ఎన్నికల నిబంధనల మేరకు నిరవధికంగా వాయిదా పడింది. జిల్లా ప్రజా పరిషత్ అధ్యక్షులు విప్పర్తి వేణుగోపాలరావు అధ్యక్షతన స్థాయి సంఘ సమావేశములలో 1,2,4 మరియు 7 స్థాయి సంఘ సంఘసమావేశములు విప్పర్తి వేణుగోపాలరావు అధ్యక్షతన, 3వ స్థాయీ సంఘసమావేశము స్థాయీ సంఘ చైర్ పర్సన్ మరియు వైస్ చైర్ పర్సన్ బుర్రా అనుబాబు అధ్యక్షతన,5వ స్థాయీ సంఘ-సమావేశము స్థాయీ సంఘ చైర్ పర్సన్ మరియు జడ్.పి.టి.సి సభ్యులు రొంగల పద్మావతి వారి అధ్యక్షతన మరియు 6వ స్థాయీ సంఘసమావేశము స్థాయీ సంఘ చైర్ పర్సన్ మరియు జిల్లా పరిషత్ వైస్ చైర్ పర్సన్ మేరుగు పద్మలత అధ్యక్షతన గురువారం నిర్వహించారు.సార్వత్రిక ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్నందున, ప్రవర్తనా నియమావళికి లోబడి సమావేశములు నిర్వహించి ఏవిధమైన శాఖపరమైన సమీక్షలు, తీర్మానములు చేయకుండా/అమోదించకుండా సమావేశ ములను ముగించారు.ఈ సమావేశంలో జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో జి.యస్. రాంగోపాల్, ఆయా జిల్లాల వివిధ శాఖల జిల్లా అధికారులు, జిల్లా ప్రజా పరిషత్ పరిపాలనాధికారులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

కాగిత కృష్ణ ప్రసాద్ పదివేల మెజార్టీతో గెలుపొందుతారు

● మున్సిపల్ మాజీ చైర్మన్ అబ్దుల్ ఖయ్యూం (హన్ను)

పెడన,మే 23 (వార్తాప్రభ) : ఈనెల 4వ తేదీన జరగనున్న అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపులో పెడన నియోజకవర్గం నుంచి టిడిపి ఉమ్మడి అభ్యర్థి కాగిత కృష్ణ ప్రసాద్ పదివేల పై చిలుకు ఓట్ల మెజార్టీతో గెలుపొందనున్నారని పెడన మున్సిపల్ మాజీ చైర్మన్ అబ్దుల్ ఖయ్యూం (హన్ను) చెప్పారు. ఈ మేరకు ఆయన గురువారం నాడు వార్త ప్రభ ప్రతినిధులతో మాట్లాడారు. బిజెపి జనసేన బలపరచిన టిడిపి అభ్యర్థి కృష్ణ ప్రసాద్ భారీ మెజార్టీతో గెలవడం తధ్యమన్నారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాల తో పాటు పెడన పట్టణంలో కూడా టిడిపికి మెజార్టీ రానుందని తెలిపారు. ఈ రాష్ట్రం అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చెందాలంటే 40 సంవత్సరాల దీర్ఘ అనుభవం కలిగిన చంద్రబాబు నాయుడు నాయకత్వం అవసరమన్నారు. ఐదు సంవత్సరాల వైసిపి పాలనలో అన్ని వర్గాలు కూడా ఇబ్బందులు పడ్డారని హన్ను అన్నారు. ముఖ్యంగా రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆవేదన చెందారు. జరుగుతాయి ఈ ఎన్నికల్లో ప్రజలు సరైన తీర్పు ఇచ్చినట్టుగానే పోలింగ్ సరళిని చూస్తే అర్థమవుతుందని అన్నారు.

దళిత ఎమిలమ్మ మరణం తీరనిలోటు

● ఎంఆర్పిఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు చిక్కం జానయ్య మాదిగ

నందవరం,మే 23 (వార్తాప్రభ) : జై భీమ్ ఎమ్మార్పీఎస్ నందవరం మండలం ఉపాధ్యక్షుడు కనకవీడు ఎర్రన్న మాదిగ ఆధ్వర్యంలో కర్నూలు జిల్లా నందవరం మండలం జై భీమ్ ఎమ్మార్పీఎస్ కనకవీడు గ్రామ అధ్యక్షుడు జైనపోగు రాజకుమార్ తల్లి దళిత ఎమిలమ్మ (60) అనారోగ్యంతో నిన్నటి దినమున మరణిస్తే,నేడు ఆమే పార్థివ దేహానికి పూలమాలేసి నివాళులర్పించిన జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు చిక్కం జానయ్య మాదిగ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోను జై భీమ్ ఎమ్మార్పీఎస్ సంఘ నాయకుడకు ఏ ఆపద, ఇబ్బందులు వచ్చిన వారికి ఆత్మస్థైర్యాన్ని నింపి,ధైర్యాన్నిచ్చి అండగా నిలబడి ఆదుకుంటామని మాట్లాడి, ఎమిలమ్మ గ్రామానికి ఎంతో మంచి సేవలు చేసి మంచి పేరును సంపాదించుకొని మరణించడం తీరని లోటని మాట్లాడం జరిగింది.ఈ కార్యక్రమంలో జై భీమ్ ఎమ్మార్పీఎస్ నందవరం మండల అధ్యక్షులు శవాల బుజ్జి బాబు మాదిగ, జై భీమ్ ఎమ్మార్పీఎస్ నందవరం మండల ప్రధాన కార్యదర్శి శవాల శాంతిరాజు, ఎమ్మిగనూరు ఎస్బిఐ బ్యాంక్ పవన్ కుమార్, కనకవీడు గ్రామ జై భీమ్ ఎంఆర్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సజీవ సంస్కృతి నిలయాలు గ్రంథాలయాలు

● గ్రంథాలయ అధికారి పి. సంపత్ కుమార్.

విజయవాడ,మే 23 (వార్తాప్రభ) : చిత్త రంజన్ గ్రేడ్-2 శాఖ గ్రంథాలయం సత్య నారాయణ పురం నందు వేసవి విజ్ఞాన శిక్షణా తరగతులలో భాగంగా ది. 23-05-2024 (గురువారం) ఉదయం మొదటిగా విద్యార్థులచే పుస్తక పఠనం, పుస్తక సమీక్షలు, నీతి కథలు చదివించి చెప్పిండమైనది. తదుపరి రిటైర్డ్ బ్యాంకు మేనేజర్ టి సుబ్బన్న గణితం లో శిక్షణ ఇవ్వడమైనది. కేంద్రం విద్యాలయం రిటైర్డ్ సోషల్ సీనియర్ టీచర్ సాంఘిక శాస్త్రం లో శిక్షణ ఇవ్వడమైనది. రిటైర్డ్ లెక్చరర్ బి. సావిత్రి, కె.కనక దుర్గా దేవి తెలుగు పద్యాలు, శ్లోకాలలో శిక్షణ ఇవ్వడమైనది. టి.అన్నపూర్ణ టీచర్ యోగా, ధ్యానం, వజ్రాసనం , శశాంక్ ఆసనం లలో శిక్షణ మరియు విద్యార్థులు మంచి అలవాట్లు- చెడు అలవాట్ల వలన కలిగే నష్టాలు, నీతి కథలు తదితర విషయాలలో శిక్షణ ఇవ్వడమైనది. తదుపరి క్లాసికల్ డాన్స్ లో పోటీలు నిర్వహించబడినవి. చిన్నారి శ్రీ తన్వి మొదటి స్థానంలో నిలిచారు. ఈ బహుమతులు సమ్మర్ క్యాంప్ ముగింపు రోజున అందజేయబడతాయని అన్నారు. గ్రంథాలయ అధికారి పి. సంపత్ కుమార్ మాట్లాడుతూ "సజీవ సంస్కృతి నిలయాలు- గ్రంథాలయాలు "అన్నారు. యోగా, ధ్యానం చిన్ననాటి నుంచే అలవర్చుకుంటే భవిష్యత్తులో విద్యార్థుల ఆలోచనా విధానాలలో మార్పుతో పతిళ్ళను జయించి మెరుగైన ఫలితాలు పొందవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి పి. సంపత్ కుమార్, సిబ్బంది, చిన్నారులు తదితరులు పాల్గొనడమైనది.

నరేందర్.. ఆ పేరులోనే పవరుందేమో..

● రెండు చేతులు.. ఒక కాలు కోల్పోయినా చెక్కుచెదరని ఆత్మవిశ్వాసం

మంగళగిరి,మే 23 (వార్తాప్రభ) : మంగళగిరి రోటరీక్లబ్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మంగళకరము 2024 జెమ్ ఎంకె1 హ్యాండ్స్.. కృత్రిమ చేతుల ఉచిత పంపిణీ శిబిరం ఉత్సాహభరిత వాతావరణంలో సాగుతోంది. మంగళగిరిలోని వీటీజేఎం అండ్ ఐవీటీఆర్ డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో మే నెల 20వ తేదీన ప్రారంభమైన కృత్రిమ చేతుల ఉచిత పంపిణీ శిబిరం గురవారం నాలుగోరోజుకు చేరుకుంది. శిబిరానికి విచ్చేస్తున్న దివ్యాంగ లబ్ధిదారులు వివిధ దుర్ఘటనల్లో చేతులు కోల్పోయినవైనం తెలుసుకుంటుంటే... కళ్లు చెమర్చకమానవు. మూడోరోజు శిబిరానికి తెలంగాణ రాష్ట్రం నారాయణపేట నుంచి విచ్చేసిన దివ్యాంగ లబ్ధిదారుడు ఎంతో చలాకీగా కనిపించాడు. ఆ కుర్రోడి ఆత్మవిశ్వాసాన్ని స్వయంగా తిలకించిన క్రిస్ గల్లీ (జెర్మనీ) నిపుణుల బృందం ఆశ్చర్యచకితులైంది. దివంగత ప్రముఖ సినీ గేయ రచయిత సిరివెన్నెల సీతారామశాస్త్రి తనకెంతో ఇష్టమైనపాటగా చెప్పుకునే 'పట్టుదల' సినిమాలోని... 'ఎప్పుడూ ఒప్పుకోవద్దురా ఓటమి... ఎప్పుడూ వదులుకోవద్దురా ఓరిమి...' బహుశా ఈ దివ్యాంగ కుర్రోణ్ణినుద్దేశించి రాసివుంటాడేమో ఆ మహానుభావుడు. ఇక విషయానికొస్తే... నారాయణపేట నుంచి విచ్చేసిన దివ్యాంగుడి పేరు ఎస్.నరేందర్. తన ఐదో ఏట తండ్రి అంజప్ప హఠాన్మరణం చెందారు. అమ్మ అంజమ్మ, తమ్ముడు నందకిశోర్. వ్యవసాయ కూలీ కుటుంబం. ఇంటర్ మొదటి సంవత్సరం పూర్తయిన రెండేళ్లక్రితం .. 2022 జూలై 10న పొలం వెళ్లాడు నరేందర్. ఆ సమయంలో సన్నగా వర్షం కురుస్తోంది. అక్కడి గుడిసె పై కప్పు సరిచేద్దామని పొరపాటున ఎత్తు తక్కువలోవున్న 11 కేవీ హైటెన్షన్ వైరును తాకాడు. ఆ తర్వాతేమైందో తెలియదు. కొన్నాళ్లకు రెండు చేతులూ... ఒక కాలు కోల్పోయి అచేతనుడిగా మిగిలాడు. చిరుప్రాయంలోనే విషాద జీవితం. అయినా మొక్కవోని ధైర్యం. ఏటికి ఎదురీదకలిగినోడు ఎంతకష్టాన్నయినా భరిస్తాడన్న చందంగా తనకు తాను నిబ్బరపరుచుకున్నాడు. గత ఏడాదిన్నరగా విపత్కర పరిస్థితులను ఎదురొడ్డుతూ జీవితం మ-ుగిసిపోలేదు.. అన్న దృఢసంకల్పంతో నరేందర్ ముందుకు నడిచాడు. ఈ క్రమంలో మంగళగిరి రోటరీక్లబ్ కృత్రిమచేతుల ఉచితపంపిణీ సమాచారం తెలుసుకుని బుధవారం ఇక్కడికి విచ్చేశాడు. తనలాంటి వారికి స్ఫూర్తిదాయకంగా నిలిచిన నరేందర్ మనోధైర్యాన్ని స్వయంగా గమనించిన మంగళగిరి రోటరీ ప్రతినిధులేకాదు... జర్మనీ నిపుణుల బృందం కూడా ఆశ్చర్యపోయారు. నరేందర్ కు రెండు కృత్రిమ చేతులు అమర్చడమేకాదు.. అప్పటికేవున్న కృత్రిమ కాలును సవ-ుతం సరిచేశారు క్రిస్ గల్ బృందం. తోడుగా వచ్చిన మేనమామతో చేయి కలిపి... మంగళగిరి రోటరీ ప్రతినిధులు, క్రిస్ గల్ బృందం వద్ద సెలవు తీసుకున్నాడు నరేందర్. రేపటి భవిష్యత్ ఆశాకిరణాలు స్వస్థలంలో నరేందర్ కు సాదర స్వాగతం పలికేందుకు సన్నద్ధమవుతున్నాయి.

వైభవంగా జరిగిన తిమ్మనీడు కోదండ రామస్వామి దేవాలయం 11 వ వార్షికోత్సవం

హనుమాన్ జంక్షన్, మే 23 (వార్తాప్రభ) : హనుమాన్ జంక్షన్ ఏలూరు రోడ్ లోని తిమ్మనీడు శ్రీ కోదండ రామస్వామి దేవాలయం 11 వ వార్షికోత్సవం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా గురువారం తెల్లవారజాము నుండే దేవాలయ చైర్మన్, మానవత స్వచ్ఛంద సేవా సంస్థ గౌరవ సలహాదారు బెజవాడ శ్రీరామమూర్తి పర్యవేక్షణలో పెద్ద ఎత్తున పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం 5 గంటలకు స్వామి వారికి పంచామృతాభిషేకం అనంతరం స్వామి వారి కళ్యాణ మహోత్సవం ఆలయ అర్చకులు నల్లపాటి హయగ్రీవాచార్యులు (అగ్ని) ఇతర అర్చకులు వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవం లో బెజవాడ రేవంత్, నాగస్వాతి దంపతులు, దేసిన శివ నాగేశ్వరరావు, లక్ష్మీదేవి, దేశిన శ్రీనివాసరావు, వెంకట కోటేశ్వరి, వేల్పూరి ధనుష్ కుమార్, భవానీ దంపతులు ఈ కళ్యాణ మహోత్సవం లో పాల్గొన్నారు. దేవాలయాన్ని ప్రత్యేకంగా పూలతో అలంకరించారు.ఈ సందర్భంగా మహా అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేశారు. సాయంత్రం శ్రీ కోదండ రామస్వామి వారి ఉత్సవ మూర్తులు ఊరేగింపు (గ్రామోత్సవం) హనుమాన్ జంక్షన్ లో నిర్వహించారు.

బ్రహ్మపురంకు నామకరణం చేసి నేటికీ 90 సంవత్సరాలు

పెడన,మే 23 (వార్తాప్రభ) : పెడన పట్టణంలోని బ్రహ్మపురం ప్రాంతానికి ఒక ప్రత్యేకత ఉంది. బీరక మల్లికార్జునుడు అనే పెద్దాయన ఈ ప్రాంతానికి ఆ పేరు పెట్టారు. 1934వ సంవత్సరం మే నెల 24వ తేదీన ఈ నామకరణం జరిగిందన్నట్టుగా చరిత్ర చెబుతుంది. అప్పట్లో బ్రహ్మంగారి బొమ్మను ప్రతిష్టించి ఈ ప్రాంతానికి బ్రహ్మపురం అని నామకరణ చేశారు.ప్రస్తుతం ఒక సామాజిక వర్గానికి చెందిన ధనవంతులంతా ఇక్కడే ఉన్నారు. రాజకీయంగా కూడా ఈ ప్రాంతం ప్రసిద్ధి చెందింది. నాలుగు సార్లు శాసనసభ్యులుగా పని చేసిన కాగిత వెంకటరావు రాజకీయ రంగ ప్రవేశం చేయకముందు ఈ ప్రాంతానికి చెందిన వారే. అలాగే ఇప్పటివరకు మున్సిపల్ చైర్మన్ గా పనిచేసిన ముగ్గురు కూడా ఈ ప్రాంతం నుంచి ప్రాతినిధ్యం వహించారు. 90 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శుక్రవారం బీరక మల్లికార్జునుడు వారసులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.

సింహాసనం అధిరోహించేది ఎవరు?

విస్సన్నపేట,మే 23 (వార్తాప్రభ) : వైసీపీ ప్రభుత్వం పై సుదీర్ఘకాలంగా వ్యతిరేకత ఉన్న మీడియా ఒకవైపు జగన్ రాడని ప్రచారం చేస్తున్న మరోవైపు జగనే మరలా ముఖ్యమంత్రి అని డిబేట్ గవ్వల శాస్త్రం జాతకం న్యూమరాలజీ సైకాలజిస్టులు ఎవరికి తోచినవి వారు భారీ ప్రచారం చేయటం అందరం చూస్తూనే ఉన్నాం. 20 24 ఎన్నికలు నందు పెరిగిన బారులు తీరిన మహిళా ఓటింగ్ ఎటువైపు అనేది ఎవరికి తోచిన విధంగా వారు అన్వయించుకుంటూ ముందుకు వెళుతున్నారవెళుతున్నారే తప్ప వారి అంతరాత్మకు వారే సమాధానం చెప్పుకోలేని పరిస్థితిలో ఉన్నారన్నది నగ్న సత్యం.వాస్తవానికి విశ్వసనీయతకు విలువలకు పట్టం కడుతూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేశారని కొందరు ప్రచారం చేస్తూ ఉంటే మరోవైపు సూపర్ సిక్స్ పథకాలే మహిళలను ఆసక్తిగా పోలింగ్ బూత్ కు సైకిల్ గుర్తుపై ఓటు వేసేందుకు రాత్రి 10 గంటల సమయానికి కూడా క్యూలో నిలుచుని ఓటు వేశారని తెలుగు తమ్ముళ్లు అంటున్నారు. అమరావతిలో గతంలో భూములు పొందిన పలు పార్టీల నాయకులు కూటమి గెలుస్తుందని భారీగా డిబేట్ల లో పాల్గొంటూ తమ వాడి వేడి వాణిని వినిపిస్తున్నారు. ముందస్తు అంచనాలంటూ కొందరు టిడిపి అధికారంలోకి వస్తుందని మరికొందరు వైసీపీ వస్తుందని వేద పండితులు నిర్ణయించిన బ్రహ్మ ముహూర్తం ఖరారు అయిందని వారి వారి గణాంకాలు వారు బ్లాక్ బోర్డ్ లపై తెలియజేస్తున్నారు. అసలు ఆడపడుచులు గత వైసిపి ప్రభుత్వం పరిపాలనలో వైఎస్ జగన్మోహన రెడ్డి ముఖ్యమంత్రిగా గ్రామ వాలంటీర్ల సహాయ సహకారాలతో సచివాలయ వ్యవస్థల అనుసంధానంగా అందించిన పథకాలకు కృతజ్ఞతాపూర్వకంగా వారు ఓటు వేశారా లేక కూటమి గెలిస్తే సూపర్ సిక్స్ పథకాల ద్వారా తమ జీవితాలను బంగారు బాటలో నడపవచ్చు అని నమ్మి ఓటు వేశారా అనేది తెలియవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. ఎవరికి వారు మహిళ ఓట్ బ్యాంకు మాది కాదు మాది అనే వాళ్ళే తప్ప వాస్తవానికి పోల్ మేనేజ్మెంట్ లో అనుభవజ్ఞులైన రాజకీయ మేధావుల నాయకత్వంలో విజయవంతంగా కూటమి మరియు వైసీపీ సాధించాయని చెప్పాలి. ఇచ్చిన మాట ప్రకారం సుదూర ప్రాంతాల నుండి వచ్చిన సాఫ్ట్వేర్లు హార్డ్వేర్లు ఫార్మసిస్టులు తదితరాల వారికి చార్జీల రూపంలో చిరు ప్రోత్సాహాలను ఎన్నారైల సౌజన్యంతో కొన్నిచోట్ల అందించినట్లుగా అనుకుంటున్నారు. ఎవరు ఎన్ని చెప్పినా మేకపోతు గాంభీర్యంతో మేము గెలుస్తామని చెప్పుతున్నారే తప్ప వాస్తవానికి ఆడపడుచుల ఓట్లు ఏ గుర్తుకు వేశారన్నదే అంచనా కట్టడం సస్పెన్స్ యాక్షన్ థ్రిల్లర్ సినిమాల దర్శకుడు హిచ్ కాక్ వల్ల కూడా కాదని పలువురు అనుకుంటున్నారు.

బీఆర్ఎస్ పార్టీవి శవ రాజకీయాలు

■ బీఆర్ఎస్ నేత శ్రీధర్ రెడ్డి హత్యకు దురాలవాట్లు, భూతగదాలు, ఆర్థిక లావాదేవీలే కారణం ■ శ్రీధర్ రెడ్డి హత్యను అడ్డం పెట్టుకుని తనపై బురదజల్లుతున్నారు ■ బీఆర్ఎస్, కేటీఆర్ నీచ రాజకీయాలు పరాకాష్టకు చేరాయి ■ ఇక కేటీఆర్ ను నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరు ■ ఇకనైనా శవ రాజకీయాలు మానండి: మంత్రి జూపల్లి కృష్ణారావు

కొల్లపూర్, మే 23 :(వార్తా ప్రభ ప్రతినిధి): చిన్నంబావి మండలం, లక్ష్మిపల్లి గ్రామంలో బీఆర్ఎస్ నేత శ్రీధర్ రెడ్డి హత్యకు దురాలవాట్లు, భూతగదాలు, ఆర్థిక లావాదేవీలే కారణమని ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. వ్యక్తిగత కారణాల వల్ల జరిగిన హత్యను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఆ పార్టీ నాయకులు రాజకీయ హత్యగా చిత్రీకరించడం దుర్మార్గపు చర్య అని మంత్రి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. వ్యక్తిగత కారణాలతో హత్య జరిగిన .... రాజకీయ రంగు పులిమి లేనిపోని రాద్దాంతం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హత్యకు దారితీసిన పరిస్థితులు, పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని కేటీఆరే చెప్పుతున్నారని, అట్లాంటప్పుడు రాజకీయ హత్య అని ద్వంద వైఖరి ప్రదర్శించడం ఆయనకే చెల్లిందని కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను మంత్రి తప్పుపట్టారు. హత్య జరిగిన క్షణాల్లోపే కేటీఆర్, బీఆర్ఎస్ నాయకులు రంగంలోకి దిగి ప్రభుత్వంపై, వ్యక్తిగతంగా తనపై దుష్ప్రచారం చేయడాన్ని మంత్రి తీవ్రంగా ఖండించారు. ఏం జరిగింది, ఎలా జరిగిందని తెలుసుకోకుండానే కావాలనే తనపై బురదజల్లే ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. శవ రాజకీయాలు చేయడం బీఆర్ఎస్ కు కొత్త కాదని తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఎక్కడ శవముంటే అక్కడ గద్దలా వాలి, నేరారోపణలు చేయడం సిగ్గుచేటని ధ్వజమెత్తారు. నేనెంటో ప్రజలకు తెలుసని, ఇన్నేళ్ల రాజకీయ జీవితంలో ఎలాంటి మచ్చ లేదని, అందుకే కోల్లాపూర్ నియోజకవర్గ ప్రజలు దశాబ్దాలుగా తనను ఆదరిస్తున్నారని, ఇలా తమ ఎదుగుదలను చూసి ఓర్వలేక పోతున్నారని అన్నారు. గంట్రావ్ పల్లి గ్రామంలో జరిగిన మల్లేష్ హత్యకు కూడా రాజకీయ రంగు పులిమారని, ఇప్పుడు శ్రీధర్ రెడ్డి హత్యను కూడా రాజకీయం చేస్తున్నారని దుయ్యబట్టారు. శ్రీధర్ రెడ్డి హత్యపై పోలీసులు నిష్పక్షపాతంగా దర్యాప్తు చేస్తున్నారని, విచారణలో అన్ని విషయాలు వెలుగులోకి వస్తాయని, అప్పటి వరకు బీఆర్ఎస్ నాయకులు వేచి ఉండాలని సూచించారు.బీఆర్ఎస్ నీచ రాజకీయాలు పరాకాష్టకు చేరాయని, ఇకనైనా శవ రాజకీయాలను చేయడం మానుకోవాలని కేటీఆర్ కు హితవు పలికారు.

ఎమ్మెల్సీగా మల్లన్నను ఆశీర్వదించండి

పట్టభద్రులకు పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి విజ్ఞప్తి

తొర్రూర్ మే 23(వార్తా ప్రభ) నల్గొండ, ఖమ్మం, వరంగల్ నియోజకవర్గ పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో గ్రాడ్యుయేట్లు తమ మొదటి ప్రాధాన్యత ఓటుని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న కి వేయాలని గురువారం తొర్రూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీ రాజేందర్రెడ్డి ఆధ్వర్యంలో గ్రాడ్యుయేట్స్ సన్నాక సమావేశం నిర్వహించారు,మే 27 న జరగనున్న పోలింగ్ లో పట్టభద్రులు పెద్ద ఎత్తున పాల్గొని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి మద్దతుగా నిలవాలని కోరారు. పట్టభద్రులను కలిసి తమ యొక్క ఓటును తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటును వేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ సభను ఉద్దేశించి పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వ అసమర్థ విధానాలపై తీన్మార్ మల్లన్న అలుపెరుగని పోరాటం చేశారని,కేసీఆర్ సర్కార్ అక్రమ కేసులు పెట్టినా బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దెదించేవరకూ పోరాటం ఆపలేదన్నారు. కేసీఆర్ నియంతపోకడలను నిర్భయంగా ప్రశ్నించినందుకు తీన్మార్ మల్లన్నను అనేక ఇబ్బందులకు గురిచేశారని అయినా వెనకడుగు వేయలేదని పేర్కొన్నారు.ఆయన కుటుంబ సభ్యులని,భార్య బిడ్డలని కూడా హింసించారనిఅన్నారు. నిరుద్యోగులని ముప్పు తిప్పలు పెట్టిన కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దెదించడంలో క్యూ న్యూస్ ద్వారా తీన్మార్ మల్లన్న ముఖ్యపాత్ర పోషించారని కొనియాడారు.ఈఉప ఎన్నిక బీఆర్ఎస్ వైఫల్యంతో వచ్చిందని.. పట్టభద్రులంతా తీన్మార్ మల్లన్నను గెలిపించి, ప్రశ్నించే గొంతుకు పట్టం కట్టి చట్టసభకు పంపాలని కోరారు. తనగళాన్నే ఆయుధంగాచేసుకొని నిరుద్యోగుల మేలు కోసం మల్లన్న పాటుపడతారని అన్నారు. జాబ్ క్యాలెండర్ ప్రకటన, పారదర్శకంగా పోటీ పరీక్షల నిర్వహణ, ప్రభుత్వ %-% ప్రైవేటు సంస్థల్లో ఉద్యోగ కల్పన అంశాల్లో పట్టభద్రులకు ఎల్లవేళలా అండగా నిలుస్తారని తెలిపారు. మే 27 న జరగనున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకొని, తీన్మార్ మల్లన్నను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులుజిల్లా నాయకులు మాజీ పిసిసి సభ్యులు రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు

నిబంధనలకు విరుద్ధంగా డి.సీ.ఎస్.హెచ్ గా విధులు నిర్వహిస్తున్న రవిబాబు ను తొలగించాలి

■ డి.సీ.హెచ్.ఎస్ గా రవిబాబు భాద్యతలు చేపట్టిన నాటి నుండి జరిగిన నియామకాలు,కాంట్రాక్ట్ పనులపై విచారణ జరిపించాలి ■ బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్

భద్రాద్రి కొత్తగూడెం మే 23 :(వార్తా ప్రభ ప్రతినిధి) కలెక్టరేట్లి డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్(%ణజఌూ%)గా విధులు నిర్వహిస్తున్న రవిబాబు కన్నా 2008 నుండి అనుభవం ఉన్న డాక్టర్లు జిల్లాలో అందుబాటులో వుండగా వారిని కాదని ఏవిధమైన అనుభవం లేని గుగులోతు రవిబాబును నియమించడం నిబంధనలకు విరుద్ధమనీ తక్షణమే అతని డి.సీ.హెచ్.ఎస్ భాద్యతల నుండి తొలగించాలని కోరుతూ బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ యెర్రా కామేష్ జిల్లా కలెక్టర్ ప్రియాంక అల కు వినతిపత్రం అందజేశారు.ఈసందర్భంగా కామేష్ మాట్లాడుతూ రవిబాబు డి.సీ.హెచ్.ఎస్ గా భాద్యతలు చేపట్టిన తర్వాత ఎంబిబిఎస్ చేసిన వారిని మాత్రమే డ్యూటీ డాక్టర్లుగా నియమించాలనే నిభందనలకు విరుద్ధంగా డెంటల్ డాక్టర్లను డ్యూటీ డాక్టర్లుగా నియమించడం పూర్తిగా నిబంధనలకు విరుద్ధమని అట్టి నియామక ప్రక్రియలో లక్షల రూపాయలు చేతులు మారినట్టు ఆరోపించారు.అదేవిధంగా ఇల్లందు,చర్ల,మణుగూరు,అశ్వారావుపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో లక్షల రూపాయల పనులను టెండర్ ప్రక్రియ పిలువకుండా కేటాయించారని,ఇల్లందు సీ.హెచ్.సీ లో ఏవిధమైన నిబంధనలను పాటించకుండా పనిముట్లను,సామాగ్రిని కోనుగులు చేశారని ఇల్లందు సీ.హెచ్.సీ లో టెండర్ ప్రక్రియ చేపట్టకుండా లక్షల రూపాయల సివిల్ పనులను కేటాయించారని,రవిబాబు భాద్యతలు చేపట్టిన తర్వాత జరిగిన డిప్యూటేషన్ లపై విచారణ జరిపించి అనుభవం లేని రవిబాబును భాద్యతల నుండి తొలగించి,రవిబాబు భాద్యతలు చేపట్టిన తర్వాత జరిగిన అవినీతి,అక్రమాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

నేతాజీ నగర్ కాలనీలో వీధిలైట్ల సమస్య పరిష్కారం

◆ జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో దగ్గరుండి మరమ్మతులు చేయించిన కాలనీ అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్

హైదరాబాద్, మే 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)శేరిలింగంపల్లి, గచ్చిబౌలి డివిజన్ నేతాజీ నగర్ కాలనీ లో గత 20 రోజులుగా వీధిలైట్లు వెలగడం లేదు. వీధిలైట్లు వెలగకపోవడంతో కాలనీ ప్రజలు చాలా ఇబ్బందులకు గురయ్యారు. ఈ సమస్యను కాలనీ అధ్యక్షుడు భేరి రామచందర్ యాదవ్ జిహెచ్ఎంసి సిబ్బందికి సమాచారం చేరవేశారు. ఈ సమస్యపై జిహెచ్ఎంసి ఏఈ రాజశేఖర్, సూపర్వైజర్ వనిత సత్వరమే స్పందించి తమ సిబ్బంది పవన్, రాజు, ప్రశాంత్ లను పంపించి వీధిలైట్ల మరమ్మతుకు తగు చర్యలు తీసుకున్నారు. చాలా రోజులుగా ఉన్న ఈ సమస్యను కాలనీ అధ్యక్షులు భేరి రామచంద్ర యాదవ్ జిహెచ్ఎంసి సిబ్బందితో దగ్గరుండి మరీ వీధిలైట్ల మరమ్మతులు చేయించారు. వీధిలైట్లు వెలగడంతో కాలనీ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

జిల్లా కాంగ్రెస్ లో శేరిలింగంపల్లి నాయకులకు పదవులు

శేరిలింగంపల్లి,మే 23 (వార్తాప్రభ):రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ కమిటీ (డీసీసీ) ఉపాధ్యక్షులు గా కల్పన ఏకాంత్ గౌడ్,ఎలాల ఈశ్వరయ్యలు,జనరల్ సెక్రటరీగా సురరం ముత్యం రెడ్డి లను రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు చల్లా నర్సింహ్మారెడ్డి నియమించారు. గురువారం శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసి వారి చేతుల మీదుగా నియామక పత్రాలను అందుకున్నారు. అనంతరం వారిని శాలువతో సత్కరించి శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వి.జగదీశ్వర్ గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి,పిసిసి అధ్యక్షులు ఏ.రేవంత్ రెడ్డి కి,ప్రభుత్వ సలహాదారులు నరేందర్ రెడ్డి,టిపిసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్,డిసీసీ అధ్యక్షులు రంగారెడ్డి జిల్లా మరియు అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఛైర్మన్ చల్లా నర్సింహ్మారెడ్డి,శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గం ఇన్చార్జి వి.జగదీశ్వర్ గౌడ్ కి మరియు తమ నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి వారు పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ లేబర్ సెల్ చైర్మన్ నల్ల సంజీవ రెడ్డి,వైస్ చైర్మన్ బి.కృష్ణ ముదురాజ్,రంగారెడ్డి జిల్లా చైర్మన్ వీరేందర్ గౌడ్,నియోజకవర్గ నాయకులు ఏకాంత్ గౌడ్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సౌందర్యరాజన్ తదితరులు పాల్గొన్నారు.

తీన్మార్ మల్లన్న కు మొదటి ప్రాధాన్యత ఓటు ఇవ్వండి

- కాంగ్రెస్ ఇన్చార్జి రఘునాథ్ యాదవ్

శేరిలింగంపల్లి,మే 23 (వార్తాప్రభ):ఎమ్మెల్సీ ఉప ఎన్నికల వరంగల్-నల్గొండ-ఖమ్మం పట్టభద్రుల భాగంగా ఖమ్మం పాలేరు నియోజకవర్గంలో ముఖ్య కార్యకర్తల సమావేశం గురువారం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశంలో ఎమ్మెల్సీ ఉప ఎన్నికల ఖమ్మం పాలేరు నియోజకవర్గం ఇంచార్జ్ రఘునాథ్ యాదవ్ నియోజకవర్గంలోని బూత్ స్థాయి నాయకులతో మరియు పట్టభద్రులతో అనేక విషయాలు చర్చించారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగుల విషయంలో ఇంటికో ఉద్యోగం అని నిరుద్యోగ భృతి అని లక్షల్లో ఉద్యోగాలు అని చెప్పి మాయ మాటలు చెప్పి పట్టబద్రులను,నిరుద్యోగులను మోసం చేశారు.బిఆర్ఎస్ పార్టీకి ఈ ఉప ఎన్నికలలో తగిన గుణపాఠం నేర్పించాలని,నిరుద్యోగ యువత కోసం నిరంతరం పోరాటం చేసిన కాంగ్రెస్ పార్టీ మరియు వివిధ సంఘాల అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి రఘురాం రెడ్డి,తెలంగాణ విద్య మరియు మౌలిక సదుపాయాల కార్పొరేషన్ చైర్మన్ మొవ్వ విజయ్ బాబు,స్వర్ణక్క,నెల్లూరు భద్రయ్య,బ్రహ్మన్న మరియు ఎన్ ఎస్ యు ఐ,యూత్ కాంగ్రెస్,బూత్ కమిటీ సభ్యులు,విద్యార్థులు,నిరుద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

యువత చదువుతో పాటుగా అన్ని రంగాల్లో రాణించాలి

రాజన్న సిరిసిల్ల, మే,23:(వార్తా ప్రభ) సిరిసిల్ల, తంగాలపల్లి, ఎల్లారెడ్డిపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన దోస్తీ మీట్ - 2024 కబడ్డీ, వాలీబాల్ క్రీడా పోటీలకు గురువారం ముఖ్య అతిధిగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ హాజరై, ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ దేశ భవిష్యత్తు నేటి యువత చేతిలో ఉంటుందని, చెడు వ్యసనాలకు అలవాటు పడి భవిష్యత్ నాశనం చేసుకోవద్దని, అదే ఉద్దేశ్యంతో కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా జిల్లాలో యువతను క్రీడల వైపు ప్రోత్సహించేందుకు, మాధకద్రవ్యాల వలన కలుగు అనార్థలపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించడానికి జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో దోస్తీ మీట్ - 2024 లో భాగంగా ఈక్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందని, ఈ క్రీడల్లో మండల స్థాయిలో గెలుపొందిన జట్లు జిల్లా స్థాయిలో నిర్వహించే పోటీల్లో పాల్గొంటాయి అన్నారు. యువత చదువుతో పాటుగా అన్ని రంగాల్లో రాణించాలని, క్రీడల్లో ప్రతి ఒక్కరు గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని, అదే స్ఫూర్తి ని నిజ జీవితంలో అలవర్చుకుంటు ముందుకు సాగాలని యువతకు పిలుపునిచ్చారు. క్రీడలలో పాల్గొనడం వల్ల శారీరకంగా, ఆరోగ్యంగా దృడంగా ఉండడంతో పాటు మానసికంగా ఉల్లాసంగా, ఉత్సాహంగా ఉంటారని అన్నారు.నిజ జీవితంలో సమిష్టి కృషి తోనే విజయాలను సులువుగా చేరుకోగలమనే దానికి ఉదాహరణ క్రీడలని అన్నారు. క్రీడ ఓటమి చెందిన వారు తమ లోపాలను సవరించుకొని ముందుకు వెళ్లడం అలవర్చుకోవాలని అన్నారు.

ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలి - జిల్లా కలెక్టర్ ప్రియాంక అల

భద్రాద్రి కొత్తగూడెం మే 23 :(వార్తా ప్రభ ప్రతినిధి) సుజాతనగర్ లో గల ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం జిల్లా కలెక్టర్ ప్రియాంక అల తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రంలో గల ధాన్యాన్ని పరిశీలించి తేమ శాతం అధికంగా ఉన్నట్లు గుర్తించి, తదుపరి ధాన్యం కొనుగోలు కేంద్రానికి వచ్చినటువంటి ధాన్యం యొక్క నిర్ణీత తేమశాతం (17%) వచ్చేవరకు ఆరబెట్టుకోవాలని రైతులకు తెలిపారు కొనుగోలు కేంద్రంలో గల ధాన్యాన్ని అకాల వర్షాలకి తడవకుండా టార్పాసులతో కప్పి ఉంచాలని కొనుగోలు చేసిన ధాన్యాన్ని సకాలంలో సంబందిత మిల్లులకు తరలించాలని ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులకు సూచించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రానున్న రోజుల్లో వర్షాలు పడే అవకాశం అధికంగా ఉన్నందువలన ధాన్యం కొనుగోలు ప్రక్రియను త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే ట్యాగింగ్ చేసిన రైస్ మిల్లుకు సరఫరా చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, డి ఆర్ డి ఓ విద్యాచందన, జిల్లా మేనేజర్ పౌరసరఫరాల కార్పొరేషన్ త్రినాథ్ బాబు , జిల్లా పౌరసరఫరాల అధికారి రుక్మిణి , జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు జిల్లా సహకార అధికారి ఖుర్షీద్ తదితర అధికారులు పాల్గొన్నారు.

అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పనులను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ప్రియాంక అల

భద్రాద్రి కొత్తగూడెం మే 23 :(వార్తా ప్రభ ప్రతినిధి) సుజాతనగర్ మండలం వేపలగడ్డ గ్రామంలోని ఎంపీపీ ఎస్ పాఠశాలలో అమ్మ ఆదర్శ కమిటీ పాఠశాల పనులను జిల్లా కలెక్టర్ ప్రియాంక అల తనిఖీ చేశారు. పాఠశాలలో చేసిన పనులను పరిశీలించారు. ఎలక్ట్రికల్ పనులు, విద్యుత్ తీగలు బయటకు వేలాడటం గమనించి, పనులు తాత్కాలికంగా చేయటం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరిగి మళ్లీ పాఠశాల తనిఖీకి వస్తానని, పనులు అన్ని నాణ్యత పాటిస్తూ శాశ్వత ప్రతిపదికపైన పనులు పూర్తి కావాలని అధికారులను ఆదేశించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా మంచినీరు, , మరుగుదొడ్లు, ఫ్యాన్లు, లైట్లు అన్ని సౌకర్యాలు నాణ్యతతో పనులు పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు. విద్యార్థులు తిరిగి పాఠశాలల ప్రారంభం నాటికి అన్ని వసతులు కల్పించాలని ఆదేశించారు. అన్ని హంగులతో నూతన విద్యా సంవత్సరం ఆరంభానికి ఏర్పాట్లు చేయాలన అన్నారు ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ విద్యా చందన, తాసిల్దార్ శిరీష, కొత్తగూడెం తాసిల్దార్ పుల్లయ్య, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

శానిటరీ ఫీల్డ్ అసిస్టెంట్లు ఆర్ పి లతో సమావేశ కార్యక్రమం

కుత్బుల్లాపూర్ మే 23 (వార్తాప్రభ) : కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిదిలో శానిటరీ ఫీల్డ్ అసిస్టెంట్లు, కుత్బుల్లాపూర్ ఆర్ పి లతో కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయంలో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలో ఒక్క జివిపి పాయింట్ లేకున్నా శానిటరీ ఫీల్డ్ అసిస్టెంట్, ఆర్పీలు, పొదుపు సంఘం గ్రూపు సభ్యులు ఇంటింటికి వెళ్లి చెత్త ను స్వచ్ఛ ఆటోలో వేయాలని బయట ప్రాంతాలలో వేయకుండా ప్రజల్లో అవగాహన కార్యక్రమం ను నిర్వహిస్తారని తెలిపారు. ఈ సమావేశంలో వి.నర్సింహా, డిప్యూటీ కమిషనర్, డాక్టర్ భార్గవ నారాయణ, ఏ ఎం ఓ హెచ్, హిమబిందు, డిప్యూటీ ప్రాజెక్టు అధికారి పాల్గొన్నారు.

అన్నిదానాల కన్నా అన్నదానం గొప్పవరం

■ శ్రీ వాసవి అన్నపూర్ణ పౌర్ణమి సేవా సమితి

జవహర్ నగర్,మే,23:(వార్తా ప్రభ) అన్ని దానాల కన్నా అన్నదానం గొప్ప వరమని జవహర్ నగర్. మున్సిపల్ కార్పొరేషన్. అంబేద్కర్ నగర్. శ్రీ వాసవి అన్నపూర్ణ. పౌర్ణమి సేవా సమితి. సభ్యులు అన్నారు . గురువారం రోజున. నోబుల్ హై స్కూల్ ఎదురుగా. శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయం .వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సేవా సమితి సభ్యులు మాట్లాడుతూ. ప్రతి నెల అమావాస్య అన్నదనంతో మొదలైన.అన్నదాన కార్యక్రమం. ఆర్య వైశ్యులు. నేడు ప్రతి నెల. పౌర్ణమి రోజున అన్నదాన కార్యక్రమం నిర్వహించదం. జరుగుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాప్రా మండలం జవహర్ నగర్ అంబేద్కర్ నగర్. శ్రీ వాసవి అన్నపూర్ణ పౌర్ణమి. సేవా సమితి సభ్యులు.పాల్గొని అన్నదానము నిర్వహించారు.

ఎడిటోరియల్

దేశం సంచలన ఫలితాలను చూడబోతోందా ?

ఈసారి జాతీయ రాజకీయాల్లో సంచలన ఫలితాలు నమోదు అవుతాయని విశ్లేషణలు ఉన్నాయి. అది ఎలా అంటే బీజేపీ నాయకత్వంలోని ఎన్డీయే కూటమి వరసగా మూడోసారి గెలిచి అధికారం చేపట్టినా ఒక పెను సంచలనమే అవుతుంది. ఎందుకంటే ఒక్క కాంగ్రెస్ కే ఆ క్రెడిట్ ఇప్పటిదాకా ఉంటూ వచ్చింది. 1952 నుంచి వరసగా జరిగిన ఎన్నికలను తీసుకుంటే పండిట్ నెహ్రూ తొలి ప్రధానిగా ఉన్నారు. ఆయన నాయకత్వంలో 1952, 1957, 1962లో కూడా కాంగ్రెస్ దేశంలో వరసగా గెలిచింది.అలా హ్యాట్రిక్ రికార్డుని తొలిసారి సొంతం చేసుకున్న నెహ్రూ 1964లో మరణించారు. ఇక ఆయన రాజకీయ వారసురాలిగా అధికారాన్ని 1966లో చేపట్టి దేశానికి తొలి మహిళా ప్రధాని అయిన శ్రీమతి ఇందిరా గాంధీ నాయకత్వంలో 1967, 1971లలో రెండు సార్లు కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ఆమె హ్యాట్రిక్ విజయం అయితే సాధించలేకపోయారు. 1977లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటమి పాలు అయి జనతా ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది.ఆ తరువాత 1980లో ఇందిరా మరోసారి గెలిచినా 1984లో రాజీవ్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ వరసగా రెండోసారి గెలిచినా ఆ ఊపుని 1989లో కంటిన్యూ చేయలేకపోయారు. ఇక వరసగా రెండేసి మార్లు కేంద్రంలో అధికారంలోకి రావడం అన్నది వాజ్ పేయి నాయకత్వంలోని బీజేపీ సంకీర్ణ ప్రభుత్వం కూడా చేసి చూపించింది.ఇక 2004, 2009లలో యూపీయే కూడా వరసగా రెండు సార్లు అధికారంలోకి వచ్చింది. ఇక 2014, 2019లలో మోడీ నాయకత్వంలో ఎన్డీయే సర్కార్ రెండు సార్లు అధికారంలోకి వచ్చింది. ఈసారి అంటే 2024 లో కనుక మోడీ తిరిగి అధికారంలోకి వస్తే నెహ్రూ రికార్డుని సమం చేసినట్లు అవుతుంది. అంటే 1962 నాటి మాదిరిగా తిరిగి 62 ఏళ్ల తరువాత తన ప్రజాకర్షణ శక్తితో మోడీ సాధించి చూపించారు అని చెప్పుకోవాల్సిందే.అయితే బీజేపీ కానీ ఎన్డీయే కానీ తమ విజయం మీద ధీమా పడుతూంటే ఇండియా కూటమి అంతే స్థాయిలో విశ్వాసం వ్యక్తం చేస్తోంది. కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ అయితే దేశంలో ఈసారి అనూహ్యమైన ఫలితాలు నమోదు అవుతాయని అంటున్నారు. మోడీ నాయకత్వంలోని ఎన్డీయే కూటమి ఓడిపోబోతోంది అని చెప్పి సంచలనం సృష్టించారు. మోడీ రాజ్యాంగం మీద రిజర్వేషన్ల మీద దాడి చేశారు అని ఆయన తీవ్ర విమర్శలు చేశారు.అందువల్ల ఈసారి దేశంలో వచ్చే ఫలితాలు ఆశ్చర్యకరంగా ఉంటాయని ఆయన చెప్పారు. ఇండియా కూటమి భారీ మెజారిటీతో గెలవబోతోంది అని అన్నారు. అంతే కాదు ఢిల్లీలోని ఏడు ఎంపీ సీట్లను ఇండియా కూటమి గెలుచుకుంటుందని మరో మాట చెప్పారు. మోడీ పట్ల బీజేపీ పట్ల ప్రజలలో తీవ్ర వ్యతిరేకత ఉందని అది తమ ప్రచారంలో స్పష్టంగా కనిపిస్తోంది అని రాహుల్ గాంధీ అన్నారు.మొత్తం మీద చూస్తే ఇండియా కూటమి ధీమా చూసినా ఒక వేళ విపక్షం అధికారం చేపట్టినా దేశ రాజకీయాల్లో సంచలన ఫలితాలు నమోదు అవుతాయి అంటున్నారు. అదే విధంగా చూస్తే మోడీ మూడవసారి వచ్చినా అది కూడా అద్భుతమైన ఫలితం అవుతుంది. మొత్తానికి చూస్తే ఈసారి ఫలితాలు దేశమంతా ఆసక్తిని రేపనున్నాయన్నది వాస్తవం అని అంటున్నారు. ఇంకా రెండు విడతల పోలింగ్ మాత్రమే ఉన్న వేళ ఏమి జరుగుతుందో వేచి చూడాల్సిందే.

జూన్ 4న ఓట్ల లెక్కింపుకు అన్ని విధాల సన్నద్ధం...

■ ఈసిఐ నిబంధనల ప్రకారం అన్ని విధాలుగా ఏర్పాట్లు..

■ జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు.

విజయవాడ వశ్చిమ మే 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)ఎన్నికల కమిషన్ నిబంధనలను పాటిస్తూ ఓట్ల లెక్కింపుకు అన్ని ఏర్పాట్లు చేసి సిద్దం చేస్తున్నామని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ డిల్లీరావు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనాకు వివరించారు సాధారణ ఎన్నికలలో భాగంగా కౌంటింగ్ కేంద్రాలలో

చేపట్టవలసిన ఏర్పాట్లపై సచివాలయం నుండి గురువారం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, కలెక్టర్లతో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. నగరంలోని క్యాంప్ కార్యాలయంలోని వీడియోకాన్ఫరెన్స్ ద్వారా జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ జూన్ 4వ తేదీన చేపట్టనున్న ఓట్ల లెక్కింపుకు అన్ని విధాల సన్నద్ధంగా ఉన్నామని, ఎన్నికల కమీషన్ నిబంధనల ప్రకారం ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఇప్పటికే స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద మూడంచెల భద్రతతో కట్టుదిట్టంగా సిసి కెమెరాల నిఘాతో నిరంతరం అప్రమత్తంగా ఉన్నామన్నారు. కౌంటింగ్ కేంద్రాలు స్ట్రాంగ్ రూములు ఉన్న నోవా, నిమ్రా ఇంజనీరింగ్ కళాశాలల వద్ద ఒక కంపెనీ సెంట్రల్ రిజర్వుడ్ పోలీస్ ఫోర్స్, 156 మంది స్పెషల్ ఆర్మడ్ పోలీస్ ఫోర్స్, 477 మంది సివిల్ పోలీస్ ఫోర్స్‌తో పాటు 149 సిసి కెమెరాలను మానిటరింగ్ రూమ్‌కు అనుసంధానం చేసి రోజు వారి నిరంతర పర్యవేక్షణతో భద్రత కల్పించామన్నారు. ఓట్ల లెక్కింపుకు సంబంధించి ఎప్పటికప్పుడు సమచారం అందించేందుకు వీలుగా మీడియా సెంటర్‌తో పాటు, అభ్యర్థులు, ఏజెంట్లకు తెలిపే విధంగా పబ్లిక్ కమ్యూనికేషన్ రూమ్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. కౌంటింగ్ కేంద్రాలలో బ్యారీ కేడిరగ్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాల పోస్టల్ బ్యాలెట్, ఈవియంల కౌంటింగ్‌నకు అడిషనల్ ఏఆర్‌వోలు, కౌంటింగ్ సూపర్వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లు, మైక్రో అబ్జర్వర్లను నియమించడం జరిగిందన్నారు. ఈనెల 27వ తేదీన ఓట్ల లెక్కింపు పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఏర్పాటు చేశామన్నారు. నోవా, నిమ్రా కళాశాలలో జిల్లాలోని ఏడు నియోజకవర్గాలకు చెందిన పార్లమెంట్, అసెంబ్లీ ఓట్ల లెక్కింపుకు కౌంటింగ్ హాల్స్‌లో పార్లమెంట్, అసెంబ్లీకి ఒక్కొక్కదానికి 14 టెబుల్స్ చొప్పున ఏర్పాటు చేసున్నామన్నారు. పోస్టల్ బ్యాలెట్ లెక్కింపుకు పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి ప్రత్యేకంగా టెబుల్స్ ఏర్పాటు చేసి కౌంటింగ్ ప్రక్రియ పూర్తికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లాలో ఓట్ల లెక్కింపు ప్రక్రియలో ఎన్నికల నిబంధనలను పాటిస్తూ సజావుగా, సక్రమంగా, ప్రశాతంగా నిర్వహించేందుకు అన్ని విధాల సన్నద్ధంగా ఉంటూ పకడ్బందిగా ఏర్పాట్లు చేపడుతున్నామని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ డిల్లీరావు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనాకు వివరించారు. కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్, మైలవరం నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి డా. పి. సంపత్ కుమార్, డిఆర్‌వో వి. శ్రీనివాసరావు, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి, డిఆర్‌డిఏ పిడి కె. శ్రీనివాసరావు ఉన్నారు.

ఓట్ల లెక్కింపునకు పటిష్టమైన ఏర్పాట్లు

■ కలెక్టర్ డీకే బాలాజీ!!

మచిలీపట్నం మే 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)సాధారణ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల సంఘం మార్గదర్శకాలు అనుగుణంగా ఓట్ల లెక్కింపునకు పటిష్టమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ తెలిపారు రాష్ట్ర ఎన్నికల సంఘం ముఖ్య కార్యనిర్వహణాధికారి ఎంకే మీనా గురువారం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి జూన్ 4న ఓట్ల లెక్కింపు ఏర్పాట్లపై సమీక్షించారు జిల్లా కలెక్టర్ కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి వీడియో కాన్ఫరెన్స్లు హాజరై జిల్లాలో ఓట్ల లెక్కింపు ఏర్పాట్లు ఎన్నికల సంఘం సీఈఓ కు వివరించారు. సాధారణ ఎన్నికలకు సంబంధించి జిల్లాలో మచిలీపట్నం పార్లమెంటు నియోజకవర్గం, 7 అసెంబ్లీ నియోజకవర్గాలకు మే 13న పోలింగ్ జరిగిన నేపథ్యంలో కృష్ణ విశ్వవిద్యాలయంలో ఏర్పాటుచేసిన కౌంటింగ్ కేంద్రంలో జూన్ 4వ తేదీన ఓట్ల లెక్కింపు చేపట్టటకు పటిష్టవంతమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి నియోజకవర్గం పార్లమెంటు, అసెంబ్లీ ఓట్ల లెక్కింపునకు వేరు వేరు కౌంటింగ్ హాళ్లు ఏర్పాటు చేసినట్లు, పార్లమెంటు, అసెంబ్లీ ప్రతి నియోజకవర్గానికి 14 చొప్పున టేబుళ్ళు, ప్రతి టేబుల్ కు కౌంటింగ్ సూపర్వైజర్ తో పాటు ఇద్దరు కౌంటింగ్ సహాయకులు, ఒక్కొక్క మైక్రో అబ్జర్వర్ లను నియమించినట్లు కలెక్టర్ తెలిపారు. వీరికి విధులు కేటాయించుటకు ఈనెల 26వ తేదీన మొదటి ర్యాండమైజేషన్, జూన్ 3 తేదీన రెండవ ర్యాండమైజేషన్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆయా నియోజకవర్గాల్లో పోలైన ఓట్ల సంఖ్యను బట్టి 15 నుండి 22 రౌండ్ల వరకు ఫలితాలు ప్రకటించడం జరుగుతుందన్నారు. పోస్టల్ బ్యాలెట్ లెక్కింపునకు పార్లమెంట్ నియోజకవర్గం 14 టేబుళ్ళు, 4 రౌండ్లు, అసెంబ్లీ నియోజకవర్గాలకు పోలైన బ్యాలెట్ సంఖ్యను బట్టి టేబుళ్ళు ప్రత్యేకంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. కౌంటింగ్ సిబ్బందికి మే 28, జూన్ 3 వ తేదీల్లో రెండు పర్యాయాలు కౌంటింగ్ శిక్షణ నిర్వహించడం జరుగుతుందన్నారు. కౌంటింగ్ కేంద్రం వద్ద మూడంచెల భద్రత ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. డి ఆర్ ఓ కె చంద్రశేఖర రావు, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సమన్వయ అధికారి దుర్గా కిషోర్, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు

యువతకు మాతృ భాష తో పాటు ఇంగ్లీష్ భాష ఆవశ్యకత ఎక్కువ ఉంది

- బోడ్డపాటి చంద్రశేఖర్

విజయవాడ, మే 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)వేసవి విజ్ఞాన శిబిరంలో సందర్భంగా స్పోకెన్ ఇంగ్లీష్, కాంపౌండ్ నౌన్స్ నేర్పించే కార్యక్రమం ఠాగూర్ స్మారక గ్రంధాలయం, గవర్నర్ పేట, విజయవాడ నందు బొడ్డపాటి చంద్ర శేఖర్ చే విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్ లో శిక్షణ ఇవ్వటం జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు ప్రతీ ఒక్కరికీ తమ మాతృ భాషతో పాటు ఇంగ్లిష్ భాష అవశ్యకత చాలా ఎక్కువగా అవసరం అయిందని పేర్కొన్నారు. తరచూ ఇంగ్లీషు మాట్లాడటం, అర్థం చేసుకోవటం, రాయటం, చేయాలని కేవలం మాట్లాడటం పైనే దృష్టి పెడితే ఇంగ్లీషు భాష రాదు అని పేర్కొన్నారు. నిత్య జీవితంలో ఇంగ్లిష్ పదాలు వాడటం అలవాటు చేసుకుంటే భాష మీద మెల్లగా పట్టు వస్తుంది అని ఆయన పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులకు టంగ్ ట్విస్టర్స్ పలకటం లో శిక్షణ ఇచ్చారు. సాధన చేయించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థిని , విద్యార్థులు, గ్రంథాలయాదికారిణి కె.రమాదేవి, సిబ్బంది పాల్గొన్నారు.

పౌర్ణమి సందర్భంగా దుర్గమ్మ కి ప్రత్యేక పూజలు

పోటెత్తిన భక్తులు

విజయవాడ వశ్చిమ మే 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రిపై గురువారం పౌర్ణమి సందర్భంగా అమ్మవారి, స్వామి వారి దర్శనార్థం భక్తులు పోటెత్తారు. భక్తుల రద్దీ వేసవి దృష్ట్యా భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లను ఆలయ ఈవో కె ఎస్ రామరావు స్వయంగా పర్యవేక్షించారు.నిత్య ఆర్జిత సేవలైన శ్రీ స్వామి వారి అభిషేకం, శ్రీ అమ్మవారి ఖడ్గమాలార్చన, లక్షకుంకుమార్చన, శ్రీచక్రనవావరణార్చన, చండీహోమం, శాంతి కళ్యాణం ఇతర సేవల్లో విశేషముగా పాల్గొని, శ్రీ అమ్మవారిని స్వామివారిని భక్తులు దర్శించుకున్నారు.

మాక్ డ్రిల్ నిర్వహించిన జిల్లా పోలీస్ యంత్రాంగం!!!

మచిలీపట్నం మే 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)మచిలీపట్నం గురువారం సార్వత్రిక ఎన్నికలు -2024 ప్రశాంత వాతావరణంలో ముగిసాయి. పోలింగ్ అనంతరం జరగనున్న కౌంటింగ్ నేపథ్యంలో జిల్లావ్యాప్తంగా ఎక్కడా కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, హింసాత్మక చర్యలు చోటు చేసుకున్నా, అసాంఘిక శక్తులు,అల్లరి మూకలు విధ్వంసానికి పాల్పడుతున్న సందర్భాల్లో, శాంతి భద్రతలకు విఘాతం వాటిల్లకుండా సమయస్ఫూర్తితో స్పందించి, జన సమూహాలను నియంత్రించి పరిరక్షించటమే లక్ష్యంగా జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి ఆదేశాల మేరకు ఆధ్వర్యంలో ఆర్మడ్ రిజర్వు పోలీస్ సిబ్బంది కోనేరు సెంటర్ సర్కిల్ నందు"మాబ్ ఆపరేషన్"మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అడిషనల్ ఎస్పీ అడ్మిన్ జి వెంకటేశ్వరరావు, ఏ ఆర్ అడిషనల్ ఎస్పీ ఎస్ వి డి ప్రసాద్ ప్రత్యక్ష పర్యవేక్షణ చేయగా, ఈ మాక్ డ్రిల్ జనసమూహానికి ఎస్ బి సీఐ జేవీ రమణ అధ్యక్షత వహించారు. ఒకవైపు నిరసనకారులు ప్లకార్డులు చేతపట్టి, అల్లరి మూకలు మరోవైపు. వారిని ఎదుర్కొనేందుకు సిద్ధమైన పోలీసులు జన సమూహాలను కంట్రోల్ చేయుటకు మైక్ ద్వారా మొదటగా వార్నింగ్ ఇవ్వడం, అది వినకపోతే మెజిస్ట్రేట్ అనుమతితో భాష్ప వాయువు ప్రయోగించుట, లాఠీ చేతపట్టి చార్జ్ చేపట్టుట, అంతకి పరిస్థితి అదుపులోనికి రానిపక్షంలో ఆ తర్వాత ఫైర్ డిపార్ట్మెంట్ వారితో వాటర్ కెనాన్ వారిపై ప్రయోగించుట, ప్లాస్టిక్ పెల్లెట్స్ ఫైరింగ్, అయినప్పటికి పరిస్థితి అదుపులోకి రాక పోతే ఫైరింగ్ చేయుట, ఫైరింగ్ లో గాయపడిన వారిని అంబులెన్స్ సహాయంతో వైద్య చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించడం వంటివి డెమో ద్వారా ప్రజలందరికీ పూర్తిగా అర్థమయ్యేలా ఎండని సైతం లెక్కచేయకుండా ప్రదర్శించారు ఈ కార్యక్రమంలో బందరు డి.ఎస్.పి అబ్దుల్ సుభాన్ , పట్టణ ఇన్స్పెక్టర్లు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు

హజ్ యాత్రికుల దువాలో పాల్గొన్న ఎంపీ అభ్యర్థి సమద్

అనంతపురం మే 23 :(వార్తా ప్రభ ప్రతినిధి) అనంతపురం ఉమ్మడి జిల్లా నుండి 176 మంది హజ్ యాత్రికులు బెంగళూరు హజ్ భవన్ నుండి హజ్ యాత్రకు గురువారం బయలుదేరారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఏఐసీసీ జనరల్ సెక్రెటరీ మరియు సిడబ్ల్యూసి సభ్యులు డాక్టర్ సయ్యద్ నాసిర్ హుస్సేన్, హిందూపురం కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి సమద్ షాహిన్ దువాలో పాల్గొని హజ్ కు బయలుదేరిన యాత్రికులను శుభాకాంక్షలు తెలిపారు.

బిసిజి టిబి టీకాకు విశేష స్పందన

-324964 మందికి బిసిజి టిబి టీకా

-రాష్ట్ర టిబి జాయింట్ డైరెక్టర్ డాక్టర్ తాళ్లూరి రమేష్

గుంటూరు, మే 23 :(వార్తా ప్రభ ప్రతినిధి):18 ఏళ్లు పైబడిన వారికి

ఆరు కేటగిరీల్లో 12 జిల్లాల్లో కొనసాగుతున్న బిసిజి టిబి టీకాకు విశేష స్పందన లభించిందని రాష్ట్ర టిబి జాయింట్ డైరెక్టర్ డైరెక్టర్ తాళ్లూరి రమేష్ అన్నారు. మొత్తం 324964 మంది ఈ టీకాలు వేసుకున్నారన్నారు. గురువారం ఆయన గుంటూరు పట్టణంలోని పలు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో గోరంట్ల, మల్లికార్జున పేట, నాజ్ సెంటర్, గుంటూరువారి తోట, ఓల్డ్ గుంటూరు, ఐపిడి కాలనీ, లాంచెస్టర్ రోడ్, శ్రీనివాసరావు తోట తదితర సెషన్లలో బిసిజి కా కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ టీకా కార్యక్రమంలో గుంటూరు జిల్లా వెనుకబడి ఉందని, మెడికల్ ఆఫీసర్లు, సిబ్బంది మరింత అంకిత భావంతో పని చేయాలని ఈ సందర్భండా ఆయన సూచించారు. ప్రజలు స్వచ్ఛందంగా ముందుకొచ్చి బిసిజి టిబి టీకాను వేసుకుంటున్నారని, ప్రతి వారంలో గురువారం నాడు ఈ టీకాను వేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ ఆదేశాల మేరకు రాష్ట్ర స్థాయిలో ఆయా జిల్లాలకు నియమితులైన నోడలాఫీసర్లు టీకా కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్నారన్నారు. 12 జిల్లాల్లో బిసిజి టిబి టీకాను ఈనెల 16న ప్రారంభించామనీ, ఆ రోజు 171507 మంది బిసిజి టీకాలు వేసుకున్నారన్నారు. గురువారం విజయనగరం, వైయస్సార్ కడప, చిత్తూరు, యస్‌యస్‌పి నెల్లూరు, శ్రీ సత్యసాయి, కృష్ణా, నంద్యాల, పల్నాడు, విశాఖపట్నం, అన్నమయ్య, గుంటూరు, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో 153370 మందికి ఇప్పటి వరకు ఈ టీకాల్ని వేశామని డాక్టర్ రమేష్ తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ సూచించిన ఆరు కేటగిరీల వారు తప్పని సరిగా ఈ టీకాను వేసుకోవాలని ఆయన కోరారు. 12 జిల్లాల్లోనూ మూడు నెలల వ్యవధిలో ఈ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని కమీషనర్ ఆదేశించారని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

మాచర్ల ఘటనపై వైసీపీ నేతలు సిగ్గుపడాలి

■ టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి జంపాల సీతారామయ్య

ఇబ్రహీంపట్నం మే 23(వార్తా ప్రభ ప్రతినిధి):-మాచర్ల కట్ట ప్రజాస్వామ్యానికి మచ్చ లాంటిదని, ఈవినింగ్ ధ్వంసానికి పాల్పడిన ఎమ్మెల్యే పిన్నెల్లి రామ కృష్ణారెడ్డిని సమర్థించడానికి వైసీపీ నేతలకు సిగ్గుండాలని తీవ్రస్థాయిలో మండిపడ్డారు టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి జంపాల సీతారామయ్య.ఇబ్రహీంపట్నంలో టీడీపీ కార్యాలయంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాల్సిన ఎంఎల్ఏ పిన్నెల్లి రామృష్ణారెడ్డి ఎన్నికల నియమావళిని ఉల్లంఘించి మాచర్లలో పోలింగ్ బూత్‌లోకి ప్రవేశించి ఈవీఎం ను ధ్వంసం చేయడమే కాక అడ్డు వచ్చిన టీడీపీ కార్యకర్త శేషగిరిరావు పై పైశాచికంగా దాడి చేసి ప్రాణాలు తీయాలని చూస్తుంటే అతడి చర్యలను సమర్థిస్తున్న వైసీపీ నాయకుల ప్యాక్షన్ మనస్తత్వాన్ని ప్రజలు చీదరించుకుంటున్నారు. అదే రోజు మహిళల పట్ల ఎంఎల్ఏ ప్రవర్తించిన తీరు సభ్య సమాజం సిగ్గు పడే విధంగా ఉందన్నారు. వైసీపీ మూకల దాడిలో ప్రాణాలతో బయట పడి ప్రాణ భయంతో పొలాల్లో తల దాసుకున్న టీడీపీ కార్యకర్తను పరామర్శించేందుకు మాచర్ల వెళుతున్న టీడీపీ నేతలను పోలీసులు గృహ నిర్భంధాలు చేయడం గర్హనీయమన్నారు. ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేసి ప్రజలకు రాజ్యాంగ బద్దంగా కల్పించిన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించు కొనీయకుండా వారిని భయ బ్రాంతులకు గురి చేయడమే కాక %వజఎ% ను బద్దలు కొట్టిన పిన్నెల్లి కి, దాడులకు పాల్పడిన ఆయన సోదరులకు అనుచరులకు సరిన శిక్ష విధించాలని డిమాండ్ చేశారు. జూన్ 4 న వచ్చే ఎన్నికల ఫలితాలతో వైసీపీ నాయకుల నోళ్ళు మూతపడడం ఖాయం. టీడీపీ కూటమి ప్రభంజనం సృష్టిస్తుందని చంద్రబాబు సీఎం అవుతారని స్పష్టం చేశారు.

వాసవి సేవలు అపూర్వం

కేబీఎన్ కళాశాల కార్యదర్శి తూనికుంట్ల శ్రీనివాసు

విజయవాడ పశ్చిమ మే 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)వాసవి – విజయవాడ సేవలు అపూర్వమని కేబీఎన్ కళాశాల కార్యదర్శి తూనికుంట్ల శ్రీనివాసు అన్నారు. వాసవి – విజయవాడ సంస్థ ఆధ్వర్యంలో ఎంఎస్ఆర్ హైస్కూల్ వద్ద 45 రోజులుగా నిర్వహిస్తున్న మజ్జిగ చలివేంద్రం మగింపు కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన తూనికుంట్ల శ్రీనివాసు మజ్జిగ పంపిణీని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వేసవి కాలాన్ని పురస్కరించుకొని వాసవి విజయవాడ సంస్థ గడిచిన రెండు దశాబ్దాలుగా మజ్జిగ చలివేంద్రాన్ని నిర్వహించటం అభినందనీయమన్నారు ముఖ్యంగా పాతబస్తీకి నిత్యం లక్షలాది మంది వ్యాపారవర్గాలు, స్థానిక ప్రజానీకం రాకపోకలు సాగిస్తుంటారన్నారు. అటువంటి వారికి మజ్జిగను అందించటం మంచి సేవ చేయటమేమనన్నారు. ఇదే స్ఫూర్తితో ముస్ముందు మరిన్ని కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు చిట్టా అమర్‌సుధీర్, మాజేటి రామచంద్రరావు, కార్యక్రమ కన్వీనర్ జల్లూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

విశాలాక్షి అమ్మవారికి కుంకుమ పూజలు

పొదలకూరు మే 23 (వార్తాప్రభ) మండలంలోని తాటిపర్తి గ్రామంలో పౌర్ణమిని పురస్కరించుకుని స్థానిక శ్రీశివశక్తి క్షేత్రంలో విశ్వేశ్వర సమేత విశాలాక్షి అమ్మవారికి లలితాసహస్రనామ కుంకుమార్చను గురువారం నిర్వహించారు. ఈ కుంకుమార్చనలో అధిక సంఖ్యలో మహిళలు భక్తులు పాల్గొని శాస్త్రోక్తంగా అర్చకులు ఉయ్యాల వేణు చేతుల మీదుగా పూజలు జరిపించి, అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం శివశక్తి క్షేత్రం లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఉభయకర్తలుగా చిన్నయరెడ్డి, లక్ష్మీ దంపతులు వ్యవహరించారు.

ఎవరి ముహూర్తాలు వారే పెట్టేసుకుంటున్నారు !

అమరావతి మే 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)ఏపీలో కౌంటింగ్ కి ఇంకా చూస్తే గట్టిగా పది రోజుల సమయం ఉంది. అయినా సరే అటూ ఇటూ కూడా ఎవరూ ఓపలేకపోతున్న పరిస్థితి కనిపిస్తోంది. ఈసారి కచ్చితంగా అధికారంలోకి వస్తామని వైసీపీ చెబుతూంటే మేము గ్యారంటీగా రావడం ఖాయమని టీడీపీ కూటమి అంటోంది. ఇక సర్వేలు చూస్తే రెండు వైపులా వస్తున్నాయి. అవి కూడా ఎవరికి వారుగా చేయించుకుంటున్నవి అని అంటున్నారు. ఇందులో ప్రామాణికత ఎంత అంటే ఎవరూ చెప్పలేని పరిస్థితి. ఓటేసిన జనాలు చూస్తే వారు గుంభనంగా ఉన్నారు. ఎవరు ఏమి అడిగినా జనాల నుంచి జవాబు లేదు. దాంతో ఏవో కొండ గుర్తులు బట్టి గతంలో ఇలా జరిగింది కాబట్టి అని అంచనా వేసుకుని చేసుకుంటున్న సర్వేలు తప్ప అసలు విషయం అయితే ఈవీఎంలలో గుట్టుగానే ఉంది. ఈ నేపధ్యం నుంచి చూసినపుడు ఈసారి మరో కొత్త ట్రెండ్ కూడా కనిపిస్తోంది. అదేంటి అంటే ముహూర్తాలు. ప్రమాణ స్వీకారానికి ఫలానా డేట్ అంటూ టైం కూడా పక్కన రాసేస్తున్నారు. ఇక ఏపీలో అయితే ఒక డేట్ మాత్రం పక్కాగా సీఎం ప్రమాణ స్వీకారానికి కనిపిస్తోంది. అదే జూన్ 9. ఈ డేట్ కి ఉన్న వాల్యూ ఏంటి అంటే తదియ తిధిగా కనిపిస్తోంది. మాసం చూస్తే జేష్ఠ మాసంగా ఉంది. సాధారణంగా చూస్తే పెళ్ళిళ్ళు వేడుకలకు శుభ ముహూర్తాలు అయితే ఇప్పట్లో లేవు. కానీ ప్రమాణ స్వీకారాలకు మాత్రం ఇలాంటి ముహూర్తాలు బాగానే ఉంటాయి. మంచి రోజులుగా కూడా వీటినే చెబుతారు. అందుకే ఈసారి ఈ డేట్ మీదనే అటు వైసీపీ కానీ ఇటు టీడీపీ కానీ కన్నేసి ఉంచాయని అంటున్నారు. ఇక జూన్ 9 ఆదివారం. దాంతో కూడా ఈ డేట్ ని ఎంచుకున్నారు. అలాగే కౌంటింగ్ కి ముహూర్తానికి మధ్య నాలుగు రోజుల గ్యాప్ ఉంది. ఈ లోగా మంత్రుల ఎంపిక ఇత్యాది విషయాలను కూడా చూసుకుని అన్నీ సర్దుబాటు చేసుకుంటారు. మొత్తానికి జూన్ 9 డేట్ టైం ఫిక్స్ చేసుకున్నారు. అలా ఎవరికి వారుగా పండితుల వద్దకు వెళ్ళి ముహూర్తాలు సైతం సిద్ధం చేసుకున్నారు. ఇక పొరుగున ఒడిషాలో అయితే అక్కడ సీఎం బిజూ పట్నాయక్ సీఎం గా ప్రమాణం గురించి వారు ముందే రెడీ ప్రకటించారు. జూన్ మొదటి వారంలో అని వారు చెప్పారు. బీజేపీ కూడా అక్కడ గెలుస్తామని అంటోంది. ఇక దేశాంలో చూస్తే ఎన్డీయే కూటమి గెలిస్తే ఏ తేదీన ప్రమాణం చేస్తారు అన్నది ఇంకా డేట్ ఏదీ ఫిక్స్ చేయలేదు. ఇండియా కూటమి గెలిస్తే ప్రధానిని ముందు ఎన్నుకుని ఆ తరువాత ప్రమాణం డేట్ ఫిక్స్ చేసుకుంటారు. ఇలా చూస్తే రాజకీయంగా ఏపీయే ఈ విషయంలో ముందు ఉందని చెప్పాలి. అన్నీ రెడీ చేసి పెట్టుకున్నారు. మరి ఏపీ ప్రజలు ఎవరిని ఆదరించి పట్టం కడతారు అన్న దాని మీదనే అందరి ఆసక్తి ఉంది. ఈసారి ఎన్నికలు కూడా హోరా హోరీగా జరిగాయి. మళ్లీ ఇలాంటి ఎన్నికలను కూడా ఎవరూ చూసి ఉండరు అనే అంటున్నారు. 2029 నాటికి ఎన్నికలు ఇంతకు ఇంత హీటెక్కించి జరుగుతాయని కూడా ఎవరూ అనుకోవడం లేదు. సో 2024 మాత్రం ఏపీ పొలిటికల్ హిస్టరీలో ఒక స్పెషల్ పేజ్ గా కచ్చితంగా ఉంటుంది అని అంటున్నారు. చూడాలి మరి ఏమి జరుగుతుందో. ఎవరి జాతకాలు ఎవరి ముహూర్తాలు ఎవరి నమ్మకాలు నిజం అవుతాయో అన్నది జూన్ 4 పక్కాగా తేల్చేస్తుంది.

ఏపీలో జనసేన గెలిచే సీట్లు ఎన్ని?

అమరావతి మే 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)దేశ వ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్న సంగతి తెలిసిందే. మొత్తం ఏడు దశల్లో జరిగే ఎన్నికల్లో ఇప్పటికే ఐదు దశలు ముగిసాయి. సార్వత్రిక ఎన్నికలతో పాటు కొన్ని రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. అసెంబ్లీ ఎన్నికలు జరిగే రాష్ట్రాల్లో ఏపీ ఒకటి. తాజా ఎన్నికల్లో హోరాహోరీగా ఎన్నికలు జరిగిన రాష్ట్రం ఏదైనా ఉందంటే అది ఏపీనే అవుతుంది. అధికార వైసీపీ ఒకవైపు.. విపక్ష తెలుగుదేశంతో పాటు జనసేన.. బీజేపీలు కలిసి కూటమిగా ఏర్పడి ఎన్నికల్లో తలపడ్డాయి. ఎన్నికల్లో కీలకమైన పోలింగ్ ముగిసి పది రోజులు దాటింది. ఎన్నికల ఫలితాలు వెల్లడయ్యే జూన్ 4 కోసం అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఏపీలో ఎవరు గెలవనున్నారు? అన్న అంశంపై ఆంధ్రప్రదేశ్ లో మాత్రమే కాదు తెలంగాణతో పాటు ప్రపంచ వ్యాప్తంగా తెలుగు వారు ఉన్న ప్రతి చోట ఇదే చర్చ నడుస్తోంది. ఇదంతా ఒక ఎత్తు అయితే.. పొత్తులో భాగంగా కూటమిలో కీలకమైన జనసేన ఎన్ని సీట్లలో విజయాన్నినమోదు చేయనుంది? అన్నదిప్పుడు ప్రశ్నగా మారింది. తెలుగువారు ఎవరు కలిసినా.. ఏపీలో ఎవరు గెలుస్తారన్నది మొదటి ప్రశ్న అయితే.. జనసేనకు వచ్చే సీట్లు ఎన్ని? అన్నది తర్వాతి ప్రశ్నగా మారింది. 2014 ఎన్నికలకు ముందు పార్టీని అనౌన్స్ చేసిన పవన్ కల్యాణ్.. ఆ ఎన్నికల్లో పోటీ చేయకపోవటం..మద్దతు ఇచ్చి.. టీడీపీ.. బీజేపీ అభ్యర్థుల్ని గెలిపించాలని కోరుతూ ప్రచారం చేశారు. 2019లో మాత్రం పాత మిత్రుల మధ్య స్పర్థలతో విడిపోయి.. బీఎస్పీ.. కమ్యునిస్టులతో కలిసి పోటీ చేసింది. ఆ ఎన్నికల్లో జనసేన అధినేత పవన్ కల్యాణ్ తాను పోటీ చేసిన రెండు చోట్ల ఓడిపోయారు. ఆ పార్టీ ఒక్కటంటే ఒక్క సీటును సొంతం చేసుకుంది. సదరు ఎమ్మెల్యే సైతం తర్వాతి కాలంలో అధికార వైసీపీ గూటికి చేరుకున్నారు. ఈసారి మాత్రం 2014 కాంబినేషన్ ను రిపీట్ చేశారు. 2019లో మాదిరి కాకుండా తాజా ఎన్నికల్లో పవన్ కల్యాణ్ ఒక్కచోటే పోటీలో నిలిచారు. పిఠాపురం నుంచి ఆయన బరిలో దిగగా.. ఆ పార్టీ మొత్తం 21 అసెంబ్లీ స్థానాల్లోనూ.. రెండు ఎంపీ స్థానాల్లోనే పోటీ చేసింది. ఇప్పుడున్న పరిస్థితుల్లో జనసేనకు ఎన్ని సీట్లు దక్కుతాయన్న దానిపై ఆసక్తికర చర్చ నడుస్తోంది.

మాతా, శిశు మరణాల పూర్తిస్థాయి నియంత్రణపై దృష్టిపెట్టండి...

■ గత మరణాల సమగ్ర విశ్లేషణతో ప్రణాళికలు రూపొందించి, అమలుచేయండి... ■ వైద్య, ఆరోగ్య శాఖ అధికారులతో కలెక్టర్ ఎస్.డిల్లీరావు.

విజయవాడ వశ్చిమ మే 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)జిల్లాలో మాతా, శిశు మరణాలు సంభవించకుండా కృషిచేయాలని, అదేవిధంగా గత మరణాలను సమగ్రంగా విశ్లేషించి పూర్తిస్థాయిలో నియంత్రణకు ప్రత్యేక ప్రణాళికను అమలుచేయాలని కలెక్టర్ ఎస్.డిల్లీరావు. వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బందిని ఆదేశించారు.నగరంలోని కలెక్టరేట్ పింగళి వెంకయ్య స్పందన సమావేశ మందిరంలో కలెక్టర్ డిల్లీరావు జిల్లాలో చోటుచేసుకున్న మాతా, శిశుమరణాలపై వైద్య, ఆరోగ్యశాఖ జిల్లాస్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించారు. డిసెంబర్ 23 నుండి ఏప్రిల్ 24 వరకు జిల్లాలో జరిగిన మాతృ శిశు మరణాలకు సంబంధించిన నివేదికలను పరిశీలించారు. అనంతరం కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు నమోదైన మాతా, శిశు మరణాలకు కారణాలను విశ్లేషించి, ఇటువంటి మరణాలు సంభవించకుండా భవిష్యత్తు కార్యాచరణను సిద్ధం చేసి,అమలుచేసుకోవాలన్నారు. ప్రతిమరణంపైనా సంస్థాగత, డీఎంహెచ్ఓ, జిల్లాస్థాయిలో సమగ్ర విశ్లేషణ, తద్వారా రూపొందించిన ప్రణాళికలతో మరణాలను శతశాతం నివారించేందుకు వీలవుతుందన్నారు. ప్రతి మరణాన్ని శాస్త్రీయ దృక్పథంతో విశ్లేషించాలని, అదేవిధంగా పోషకాహార లోపాలు, జన్యు లోపాలు, సామాజిక కారణాలు, అవగాహన లోపాలు తదితర కారణాలను విశేషించుకోవడం ద్వారా మాతా శిశు మరణాలను ఘననీయంగా తగ్గించవచ్చునన్నారు. మహిళలు గర్భం దాల్చిన నాటి నుంచి అవసరమైన అన్ని వైద్య పరీక్షలు చేయించుకునేలా గ్రామ స్థాయిలో ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు అవగాహన కల్పించాలని సూచించారు. వైద్య ఆరోగ్య సిబ్బంది తరచు గర్భిణీల ఇళ్లను సందర్శించి రక్తహీనత సమస్య ఏర్పడకుండా పౌష్టికాహారం తీసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. మాతా, శిశు సంరక్షణకు ప్రభుత్వం అమలుచేస్తున్న వివిధ పథకాలు, కార్యక్రమాలను సద్వినియోగం చేసుకునేలా క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవడంలో నిర్లక్ష్యం చూపకుండా చూడాలన్నారు. రిజిస్ట్రేషన్ దగ్గరి నుంచి గర్భిణీల ఆరోగ్యం వివరాలను ఎప్పటికప్పుడు సక్రమంగా నమోదు చేయాలని, ముప్పు అధికంగా (హైరిస్క్) ఉన్నవారి పట్ల వైద్యులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. మాతా, శిశు మరణాల నియంత్రణకు ప్రభుత్వం అమలుచేస్తున్న కార్యక్రమాలు, విధానాల అమల్లో నిర్లక్ష్యం వహించకూడదని కలెక్టర్ డిల్లీరావు వైద్య ఆరోగ్య శాఖాధికారులకు సూచించారు. సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ యం సుహాసిని, డి.సి.హెచ్.ఏస్ డాక్టర్ బి.సి.కె నాయక్, ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ జి. ఉమాదేవి, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ అమృత, డిప్యూటీ డియంహెచ్ఓ

డాక్టర్ ఇందుమతి, టి.బి వైద్యాధికారి డాక్టర్ పద్మావతి, డిస్ట్రిక్ట్ పబ్లిక్ హెల్త్ నర్సింగ్ ఆఫీసర్ డాక్టర్ లిడియా, సంబంధిత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, పర్యవేక్షకులు, ఏ.ఏన్.ఏమ్‌లు, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు ప్రవచన ఏర్పాట్లుపై సమీక్ష

విజయవాడ వశ్చిమ మే 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ఆధ్వర్యంలో నేడు (శుక్రవారం) రేపు (శనివారం) అనగా 24, 25వ తేదీలలో సాయంత్రం 6 గంటల నుండి 8 గంటల వరకు తుమ్మలపల్లి కళాక్షేత్రం లో బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు తో ఆధ్యాత్మిక, ధార్మిక ప్రవచనం ఏర్పాటు చేసిన విషయం విదితమే. ఈ సందర్భంగా ఆలయంలోని వివిధ విభాగముల అధికారులతో గురువారం ఆలయ కార్యనిర్వాహనాధికారి కె ఎస్ రామారావు సమావేశమై చేస్తున్న ఏర్పాట్లు , భక్తులకు అందిస్తున్న సదుపాయాలు, తదితరముల గురించి చర్చించారు. ఈ సందర్భంగా ఈవో కె.ఎస్.రామారావు మాట్లాడుతూ ఈ నెల 24, 25 తేదీలలో సాయంత్రం 06-08 గం.ల మధ్య ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచనకర్త శ్రీ చాగంటి కోటేశ్వర రావుతో'శ్రీ మాతా వైభవం' గురించి అద్వితీయ ప్రవచనం దేవస్థానం ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరుగుచున్నదని, ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంనకు విచ్చేసి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని భక్తులందరినీ కోరి, అందరూ విచ్చేయవలసినదిగా ఈవో ఆహ్వానించారు.

ఈ నెల 25 న డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్స్ ఉద్యోగాలకు పోటీ పరీక్షలు

విజయవాడ వశ్చిమ మే 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)ఆంధ్ర ప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ (ఏపీపీఎస్సీ) ఆధ్వర్యంలో ఈనెల 25వ తేదీన డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ ఉద్యోగాలకు పరీక్ష నిర్వహించనున్నట్లు జిల్లా రెవెన్యూ అధికారి వి. శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఏపీ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ లో డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ ఉద్యోగాలకు ఈనెల 25వ తేదీ శనివారం పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలో 1460 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారని ఆన్‌లైన్‌విధానంలో నిర్వహించే ఈ పరీక్షకు 8 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. పరీక్ష ఉదయం 9 నుంచి 11.30 గంటల వరకు జరుగుతుందన్నారు.

నగరంలోని కంట్రికలోని ఇయాన్ డిజిటల్ జోన్, ఎస్ఎస్ ఫ్యూచర్ టెక్, వికాస్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, ఎస్ఆర్‌కె ఇన్‌స్టూట్ ఆఫ్ టెక్నాలజీ, క్యూ టెక్నాలజీ, ఎస్‌విటి ఇన్‌ఫో టెక్‌తో పాటు తిరువూరులోని శ్రీ వాహిణీ ఇన్‌స్టూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, మైలవరంలోని లక్కిరెడ్డి బాలిరెడ్డి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ పరీక్ష కేంద్రాలలో డిజిటల్ ఆన్‌లైన్‌లో పరీక్ష జరుగుతుందన్నారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు ఉదయం 7.30 నుంచి 8.15 గంటల వరకు పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తామన్నారు. ఆపై ఆలస్యంగా వచ్చిన వారిని గ్రేస్ పిరియడ్‌లో 8.30 గంటల వరకు అనుమతించడం జరుగుతుందని డిఆర్‌వో శ్రీనివాసరావు ఆ ప్రకటనలో తెలిపారు.

ఇబ్రహీంపట్నం ఎంఈవో అవినీతిపై విచారణ

– లిఖితపూర్వక పత్రాలు అందించిన ఉపాధ్యాయ సంఘాల నేతలు

ఇబ్రహీంపట్నం, మే 23 (వార్తా ప్రభ ప్రతినిధి):- ఇబ్రహీంపట్నం ఎంఈవో సిహెచ్.పుష్పలత అవినీతిపై జిల్లా పాఠశాల విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ (సర్వీసెస్) జి.రాజేశ్వరి గురువారం విచారణ చేపట్టారు. స్థానిక ఎంఈవో కార్యాలయంలో జరిగిన ఈ విచారణకు ఉపాధ్యాయ సంఘాల నేతలు హాజరయ్యారు. గతంలో ఎంఈవో పుష్పలత ఐదు మండలాలకు ఇన్ చార్జిగా వ్యవహరించిన సమయంలో ఉపాధ్యాయుల టీడీఎస్ కోసం డబ్బులు చెల్లించాలని వాట్సాప్ లో సంక్షిప్త సందేశం పంపినట్లు ఆరోపణలు ఉన్నాయి. దీనిపై ఫిబ్రవరి 11న ఒక దినపత్రికలో కథనం ప్రచురితమైంది. దీంతో నందిగామ డీవైఈవో జిల్లా విద్యాశాఖ అధికారి సుబ్బారావుకు రిపోర్టు చేశారు. ఈ మేరకు డీఈవో ఆదేశాల మేరకు పాఠశాల విద్యా శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రాజేశ్వరి విచారణ ప్రారంభించారు. విచారణకు హాజరైన ఉపాధ్యాయ సంఘాల నేతలకు రెండు ప్రశ్నలతో కూడిన పత్రం అందించి లిఖితపూర్వకంగా సమాధానం ఇవ్వాలని కోరారు. నలుగురు ఉపాధ్యాయులు లిఖిత పూర్వకంగా పత్రాలు సమర్పించారు. టీడీఎస్ విషయంలో డబ్బులు వసూలు చేశారని, అలాగే ఉపాధ్యాయుల ఉద్యోగ విరమణ తరువాత వచ్చే బెనిఫిట్స్ ఇప్పించేందుకు అవినీతికి పాల్పడుతున్నారని ఉపాధ్యాయ సంఘాల నేతలు ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. ఎంఈవో ఇన్ చార్జిగా వ్యవహరించిన మండలాల్లో కూడా విచారణ చేపట్టాలని వారు కోరినట్లు సమాచారం. మండలంలో ఎక్కువ మంది ఉపాధ్యాయినులు ఎంఈవో బాధితులుగా ఉన్నారని, వారు ఫిర్యాదు చేసేందుకు సాహసించడం లేదని పేర్కొన్నట్లు తెలిసింది. మరికొంత మంది ఉపాధ్యాయులు లిఖిత పూర్వక పత్రాలు విచారణాధికారికి పంపన్నట్లు సమాచారం. ఈ సందర్భంగా విచారణాధికారి, పాఠశాల విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రాజేశ్వరి మీడియాతో మాట్లాడుతూ ఎంఈవో పుష్పలత అవినీతిపై డీఈవో ఆదేశాల మేరకు విచారణ చేపట్టినట్లు తెలిపారు. విచారణలో అందిన లిఖితపూర్వక పత్రాల రిపోర్టును తదుపరి చర్యల నిమిత్తం డీఈవోకి సమర్పించనున్నట్లు చెప్పారు.

శేష వాహనోత్సవం పై భక్తులకు శ్రీవారు దర్శనం

రాయదుర్గం మే 23 :(వార్తా ప్రభ ప్రతినిధి) రాయదుర్గం పట్టణం కోటలో వెలసిన ప్రసన్న వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవ వేడుకలు కన్నుల పండుగగా కొనసాగుతున్నాయి. గురువారం నాలుగో రోజు స్వామివారు శేష వాహనోత్సవం పై పురవీధుల్లో ఊరేగారు. కుర్ని శెట్టి శాలియా సంఘం సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారి శోభాయాత్ర నిర్వహించారు.

కొత్త చట్టం... 16 ఏళ్లలోపు పిల్లలకు నో సోషల్ మీడియా!

ఈ జనరేషన్ పిల్లలకు, ఫోన్లకు, ఆ ఫోన్లలోని సోషల్ మీడియా అలవాట్లకు ఉన్న అనుబంధం గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. అన్నం తినడానికి మారాం చేసే పిల్లల దగ్గర నుంచి హైస్కూల్స్ కి వెళ్లే వారి వరకూ మొబైల్ ఫోన్ తో ఉన్న బంధం వేరే లెవెల్ అనే చెప్పాలి. అడిక్ట్ అవ్వడానికి కూడా లిమిట్ ఉంటుందనే మాటలు ఈ సందర్భంలో పుడుతుంటాయి!ఈ క్రమంలోనే 16ఏళ్ల లోపు పిల్లలను సోషల్ మీడియాకు దూరం పెట్టాలని ఆలోచిస్తే... ఆ ఆలోచన ఆ వయసువారికి నచ్చకపోవచ్చు, ఆయన ఫ్లాట్ ఫాం కంపెనీలకు నచ్చకపోవచ్చు కానీ.. దీన్ని అభినందించేవారు ఎక్కువగానే ఉంటారని చెప్పడంలో సందేహం లేదనే భావించాలి. ప్రస్తుతం ఈ భారీ ఆలోచన చేస్తుంది ఆస్ట్రేలియా!అవును... పదహారేళ్ల వయసు దాటేవరకూ పిల్లలను సోషల్ మీడియాకు దూరంగా ఉంచాలనే డిమాండ్ ఇటీవల బాగా ఊపందుకుంటోన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో తాజాగా ఆస్ట్రేలియా ఆ దిశగా అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా... 16 ఏళ్లలోపు పిల్లలు సోషల్ మీడియా చూడకుండా నిషేధం విధించాలని ఆలోచిస్తోంది.వాస్తవానికి ఫేస్ బుక్ లాంటి సోషల్ మీడియా సైట్లలో చేరాలంటే కనీసం 13 సంవత్సరాల వయసు ఉండాలనే నిబంధన ఉంది! అయితే... దాన్ని అతిక్రమించడం పెద్ద విషయం కాదనే కామెంట్లు బలంగా వినిపిస్తున్నాయి! దీంతో... ఏకంగా నిషేధం విధించేలా చట్టం చేయాలనుకుంటున్నారు. దీనికి ఆస్ట్రేలియాలోని అనేక రాష్ట్రాలతో పాటు, ఆదేశ ప్రధాని ఆంథోనీ అల్బనీస్ కూడా మద్దతు పలికారు.ఈ సందర్భంగా స్పందించిన ఆంథోనీ... మితిమీరిన సోషల్ మీడియా వాడకం వల్ల పల్లు దారితప్పడంతోపాటు.. వారి మానసిక ఆరోగ్యానికి నష్టం జరుగుతుందని అంటున్నారు. ఆ వయసులోపు పిల్లలను ఆన్ లైన్ లో కాకుండా, మైదానాల్లో ఆడుకునేలా చేయాలని ఆయన అభిప్రాయపడ్డారు. దీంతో... త్వరలో ఈ నిర్ణయం అమలవ్వబోతోందని అంటున్నారు.కాగా... ప్రపంచానికి ఐఫోన్ పరిచయం చేసిన స్టీవ్ జాబ్స్.. తన పిల్లలను టీనేజీ దాటే వరకూ సెల్ ఫోన్లకు దూరంగా ఉంచగా.. మైక్రోసాఫ్ట్ అధినేత బిల్ గేట్స్ సైతం తన పిల్లల్ని గ్యాడ్జెట్స్ నుంచి కాపాడుకున్నట్లు చెబుతున్న సంగతి తెలిసిందే!

శానిటైజేషన్ విభాగంలో కీచక ఉద్యోగి

ఓ మహిళ ఉద్యోగిని బ్లాక్ మెయిల్ చేస్తూ లైంగిక వేధింపులు

కుత్బుల్లాపూర్ మే 23 (వార్తాప్రభ) : జిహెచ్ఎంసి శానిటైజేషన్ డిపార్ట్మెంట్ లో పనిచేస్తున్న ఓ ఉద్యోగి ఒక మహిళా ఉద్యోగిని బ్లాక్ మెయిల్ చేస్తూ తనని లైంగికంగా వేధిస్తున్నాడు. వివరాల్లోకి వెళితే కుత్బుల్లాపూర్ గాజులరామారం సర్కిల్ సూరారంలో ఎస్ఎఫ్ఏగా విధులు నిర్వహిస్తున్న కిషన్ అనే వ్యక్తి తనకింద పనిచేస్తున్న ఓ మహిళ కార్మికురాలను గత కొన్ని రోజులుగా లైంగికంగా వేధిస్తున్నాడు. దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో ఇప్పుడు వైరల్‌గా మారాయి. వారం రోజుల క్రితమే సదరు ఎస్ఎఫ్ఐ ఫిర్యాదు రావడంతో డి సీ మల్లారెడ్డి అతనిని సస్పెండ్ చేసి విచారణ చేస్తున్నారు. తాజాగా అతనిని శాశ్వతంగా విధులనుంచి తొలగించేందుకు ఉన్నత అధికారులకు సిఫార్సు చేస్తున్నట్లు తెలుస్తుంది. కాగా జంట సర్కిల్ పరిధిలో గతంలో ఇలాంటి వ్యవహారాలు బయటపడ్డాయి. తాజాగా ఈ వ్యవహారంపై వీడియోలు వైరల్ అవుతున్నాయి.

ఏపీలో చంద్రబాబు విధ్వంసం సృష్టించాడు

వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

విజయవాడ, మే 23 :(వార్తా ప్రభ ప్రతినిధి): : ఏపీలో చంద్రబాబు విధ్వంసం సృష్టించాడని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి మండిపడ్డారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలపై టీడీపీ శ్రేణులు దాడులకు తెగబడ్డాయని ధ్వజమెత్తారు. టీడీపీ అరాచకాలపై ఈసీకి వైఎస్సార్‌సీపీ నేతలు కాసు మహేష్ రెడ్డి, మల్లాది విష్ణు, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి ఫిర్యాదు చేశారు. అనంతరం కాసు మహేష్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ టీడీపీ అరాచకాలపై ఈసీకి ఫిర్యాదు చేస్తూనే ఉన్నామన్నారు. "సుమారు 60, 70 బూత్‌ల్లో రిగ్గింగ్ చేశారు. వెబ్ కెమెరాల ఫుటేజ్ పరిశీలించి రీపోలింగ్ జరపాలని కోరాం. ఈసీ స్పందించకపోతే న్యాయ పోరాటం చేస్తాం. ఎస్సీ, ఎస్టీ, బీసీల ఇళ్లను సైతం టీడీపీ శ్రేణులు ధ్వంసం చేశాయి. మహిళలు భయాందోళనలకు గురై గుడిలో తలదాచుకున్నారు. దాడులకు పాల్పడ్డ టీడీపీ నేతలపై చర్యలేవి?. మాచర్ల ఘటనలో నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలని కాసు మహేష్‌రెడ్డి డిమాండ్ చేశారు. 'ఓటు వేసిన వారిని టీడీపీ వాళ్లు కొట్టి, చంపాలని చూస్తే పోలీసులు స్పందించలేదు. ఎన్నికలకు వారం రోజుల ముందు పోలీసులను మార్చారు. దాని వల్లనే హింస చెలరేగింది. ఈ హింసకి బీజేపీ, టీడీపీ, ఈసీ ఎవరు బాధ్యత వహిస్తారు?. ఎన్ని చోట్ల టీడీపీ రిగ్గింగ్ చేసినా ప్రజలు మాత్రం జగన్‌ని గెలిపించాలని నిర్ణయించారు. మాచర్లలో తుమ్రకోట, వెల్దుర్తి వంటి చోట్ల టీడీపీ రిగ్గింగ్ చేసింది. టీడీపీ రిగ్గింగ్ చేసినా ఈసీ చర్యలు తీసుకోవడం లేదని కాసు మహేష్‌రెడ్డి పేర్కొన్నారు. 'సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ముందే ఈసీ దృష్టికి తీసుకుని వెళ్లామని ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. ముందస్తు భద్రత కల్పించమని అడిగామని, అయినా భద్రత చర్యలు తీసుకోలేదన్నారు. పురందేశ్వరి అధికారులను మార్చమని ఒత్తిడి తెచ్చారు. ఆమె చేసిన ఒత్తిడి నిర్ణయంతో హింస జరిగిందని మల్లాది విష్ణు మండిపడ్డారు.

పోలీసుల సహకారంతోనే ఎమ్మెల్యే పిన్నెల్లి మాచర్ల నుంచి పారిపోయాడు

స్టాంపులు, గెజిటెడ్ సంతకాలు లేని పోస్టల్ బ్యాలెట్ ఓట్లను పరిగణనలోకి తీసుకోవాలి

టీడీపీ కార్యకర్తల్ని చంపుతా అంటూ బెదిరింపులకు పాల్పడుతున్న మంత్రి కాకాణిని వెంటనే అరెస్ట్ చేయాలి

ఈసీకి టీడీపీ నేతల ఫిర్యాదు

అమరావతి, మే 23 :(వార్తా ప్రభ ప్రతినిధి):వైసీపీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మాచర్ల నుంచి పారిపోవడానికి పోలీసులే సహకరించారని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య అన్నారు. గురువారం నాడు వెలగపూడిలోని సచివాలయంలో రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముకేష్ కుమార్ మీనాను కలిసి పలు అంశాలపై టీడీపీ నేతలు ఫిర్యాదు చేశారు. అనంతరం వర్ల రామయ్య మీడియాతో మాట్లాడుతూ 13వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అక్రమంగా పోలింగ్ బూత్ లోకి చొరబడి ఈవీఎం పగలగొడితే పి.ఓ ఎందుకు ఫిర్యాదు చేయలేదు? గుర్తు తెలియని వ్యక్తి ఈవీఎం ధ్వంసం చేశాడని ఏఆర్ఓ చేత ఫిర్యాదు చేయించడం ఏంటి ? ఎలక్షన్ కమిషన్ ఏం చేస్తుంది? వెబ్ కాస్టింగ్ పెట్టామన్నారు ఏం చేశారు, ఎమ్మెల్యే ఈవీఎం పగలగొట్టి బయటికి వెళ్తుంటే బూతు వద్ద బందోబస్తులో ఉన్న కానిస్టేబుళ్లు పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని ఎందుకు అరెస్టు చేయలేదు? మాచర్ల నియోజకవర్గానికి కేంద్ర బలగాలు వెళ్లాయి, కానీ పాల్వాయి గేటు పోలింగ్ బూత్ లో కేంద్ర బలగాలను ఎందుకు నియమించలేదు? అక్కడ కావాలనే సెంట్రల్ బలగాలు నియమించలేదా? ఈవీఎం బాక్స్ పగలగొట్టినా రిపోర్టు ఇవ్వడానికి రెండు రోజులు ఎందుకు సమయం పట్టింది, ఎందుకు రిపోర్టు చేయలేదు, ఈసీ ఎందుకు విచారణ చేయలేదు? దీని వెనుక ఏదో కుట్ర దాగి ఉంది, ఈ పరిస్థితి చూస్తుంటే ఓట్ల లెక్కింపు సజావుగా జరుగుతుందన్న నమ్మకం లేదు. పిన్నెల్లి మాచర్ల నుంచి పారిపోవడానికి కారణం పోలీసులే. ఈవీఎం ధ్వంసం చేశాక అరెస్టు చేయకుండా హౌస్ అరెస్ట్ చేయడం ఏంటి ? హౌస్ అరెస్ట్ లో ఉన్న వ్యక్తి ఎలా పారిపోతాడు, దీనికి ఎవరు సహకరించారు ఎస్పినా,డి ఐజినా, ఇదంతా ఈసీకి తెలియకుండా జరిగిందా? ఇప్పటికైనా పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని వెంటనే అరెస్టు చేయాలని వర్ల రామయ్య డిమాండ్ చేశారు.కౌంటింగ్ చేయడానికి 500 పోస్టల్ బ్యాలెట్ ఓట్లకి ఒక టేబుల్ ఉండాలని, స్టాంపులు సంతకాలు లేని పోస్టల్ బ్యాలెట్ ఓట్లను కూడా పరిగణలోకి తీసుకోవాలని ఈసినీ కోరామని వర్ల తెలిపారు. మరో వైపు మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి టీడీపీ కార్యకర్తల్ని కౌంటింగ్ అవ్వగానే మీ సంగతి అ చూస్తానంటూ.. బెదిరిస్తున్నాడు. అతనిపై చర్యలు తీసుకోవాలి, బెంగుళూరులో జరిగిన రేవ్ పార్టీలో కాకాని కారు దొరికింది ఇంకా సిగ్గులేకుండా తనది కాదంటూ బుకాయిస్తున్నాడు.అన్ని అక్రమాలు చేసి నాకేం తెలియదు అంటూ బుకాయించడం కాకానికి అలవాటే. దీనిపై కేసు నమోదు చేసి కాకాని గోవర్ధన్ రెడ్డిని వెంటనే అరెస్టు చేయాలి, పిన్నెల్లి రామకృష్ణారెడ్డిలా గోవర్ధన్ రెడ్డి లేచిపోక ముందే అరెస్టు చేయాలి అని వర్ల రామయ్య డిమాండ్ చేశారు. ఈసీని కలిసిన వారిలో మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, టీడీపీ నేతలు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి, మన్నవ సుబ్బారావు తదితరులున్నారు.

దుర్గమ్మను దర్శించుకున్న డిజిపి హరీష్ కుమార్ గుప్తా

విజయవాడ వశ్చిమ : మే 23 :(వార్తా ప్రభ ప్రతినిధి) ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా కుటుంబసభ్యులతో కలిసి విచ్చేయగా ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం వీరికి ఆలయ వేదపండితులు వేదాశీర్వచనం చేయగా ఆలయ కార్యనిర్వహణాధికారి కె ఎస్ రామరావు అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, చిత్రపటం అందచేశారు. అలాగే ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సి.టి. రవి కుమార్ దంపతులు గురువారం కానక దుర్గమ్మను దర్శించుకున్నారు. కార్యనిర్వాహణాధికారి కె.ఎస్ రామరావు ఆలయ మర్యాదలతో వారికి స్వాగతం పలికారు. అనంతరం

వీరు అమ్మవారి పంచహారతుల సేవలో పాల్గొన్నారు. అనంతరం వీరికి ఆలయ వేదపండితులు వేదాశీర్వచనం చేయగా, ఆలయ కార్యనిర్వాహణాధికారి అమ్మవారి ప్రసాదములు, శేషవస్త్రము, చిత్రపటం అందచేశారు.వైభవంగా గిరిప్రదక్షిణ :::ు విజయవాడ ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో పౌర్ణమి సందర్భముగా ఉదయం లోకకళ్యాణార్థం, భక్త జనశ్రేయస్సు కోసం ధర్మప్రచారం నిమిత్తం వేదపండితుల మంత్రోచ్చరణలు, అమ్మవారి నామ స్మరణలు, మంగళ వాయిద్యముల నడుమ శ్రీ కామధేను అమ్మవారి ఆలయం(ఘాట్ రోడ్ ఎంట్రన్స్ వద్ద) వద్ద స్వామి, అమ్మవార్లకు ఆలయ వైదిక సిబ్బందిచే 5.55 గంటల సమయంలో శాస్త్రోక్తముగా పూజలు నిర్వహించి, ఆలయ ఈవో కె ఎస్ రామరావు కొబ్బరి కాయ కొట్టి గిరిప్రదక్షిణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు. గిరిప్రదక్షిణ కార్యక్రమం శ్రీ కామధేను అమ్మవారి ఆలయము, కుమ్మరిపాలెం సెంటర్, నాలుగు స్థంబాల సెంటర్, సితార, కబేలా, పాల ఫ్యాక్టరీ, చిట్టి నగర్, కొత్తపేట, నెహ్రూ బొమ్మ సెంటర్, బ్రాహ్మణ వీధి, ఘాట్ రోడ్ మీదుగా డప్పులు, బేతాల నృత్యములు తదితర సాంస్కృతిక కార్యక్రమముల నడుమ తిరిగి ఆలయమునకు చేరుకున్నారు. గిరిప్రదక్షిణ మార్గము నందు భక్తులు ప్రచార రథము లో కొలువై ఉన్న శ్రీ అమ్మవారు, స్వామి వార్లకు భక్తిశ్రద్దలతో పూలు, పండ్లు, కొబ్బరికాయ లు సమర్పించి, పూజలు చేసి, అమ్మవారిని, స్వామి వారిని ప్రార్థించి, అడుగడుగునా నీరాజనాలు సమర్పించారు. అమ్మవారి శిఖరం చుట్టూ పౌర్ణమి రోజున నిర్వహించే గిరి ప్రదక్షిణ చేస్తే భక్తుల కోరికలు త్వరగా తీరుతాయని ప్రతీతి.

బంగాళాఖాతంలో అల్పపీడనం : రెండ్రోజుల పాటు ఏపీలో వర్షాలు

అమరావతి మే 23 :(వార్తా ప్రభ ప్రతినిధి) బంగాళాఖాతంలో అల్పపీడనం క్రమంగా బలపడుతున్న నేపథ్యంలో మత్స్యకారులెవరూ వేటకు వెళ్లొద్దని అధికారులు సూచించారు. శుక్రవారం పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా మారుతోందని వాతావరణ విభాగం తెలిపింది. ఈ నెల 26 తేదీ సాయంత్రానికి అది మరింత బలపడి తుపానుగా మారుతుందని స్పష్టం చేసింది. ఈశాన్యంగా కదులుతూ మధ్య బంగాళాఖాతంలో తుపానుగా మారనున్నప్పటికీ దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ తీర ప్రాంతానికి ముప్పేమీ లేదని వాతావరణశాఖ స్పష్టం చేసింది. శుక్రవారం నాటికి వాయుగుండంగా మారనున్న బలమైన అల్పపీడనం కారణంగా రాగల రెండు రోజుల్లో కోస్తాంధ్ర తీర ప్రాంత జిల్లాల్లో చాలా చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నట్లు రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ తెలిపింది. బంగాళాఖాతంలో వాయుగుండం ఏర్పడిన దృష్ట్యా మత్స్యకారులు చేపల వేటకు వెళ్లొద్దని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. వాయుగుండం ప్రభావంతో ఉత్తర కోస్తాంధ్రలోని పార్వతీపురం మన్యం, అల్లూరి జిల్లలతోపాటు కాకినాడ, కోనసీమ, ఏలూరు, ఎన్టీఆర్, సత్యసాయి జిల్లాల్లో చాలా చోట్ల మోస్తరు వర్షాలు కురిసే సూచనలు ఉన్నాయి. అలాగే శ్రీకాకుళం, అనకాపల్లి, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణా, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో ఉరుములు, పిడుగులతో కూడిన వర్షాలు పడే సూచనలు ఉన్నట్లు రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ వెల్లడించింది.

తుమ్మల కృష్ణచైతన్యకు ఐఎఫ్ఎస్ లో జాతీయస్థాయిలో 74వ ర్యాంక్

అభినందనలు తెలిపిన రంగన్నగూడెం గ్రామ ప్రజాప్రతినిధులు

జయవాడ మే 23 :(వార్తా ప్రభ ప్రతినిధి) : కృష్ణాజిల్లా బాపులపాడు మండలం రంగన్నగూడెం గ్రామానికి చెందిన

యువ ఇంజనీర్ తుమ్మల కృష్ణచైతన్య 2023 విభాగంలో యుపిఐఎస్సి నిర్వహించిన జాతీయస్థాయి సివిల్ పరిక్షలలో ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ ఎగ్జామినేషన్ – 2023లో జాతీయస్థాయిలో 74వ ర్యాంక్ సాధించి ఐఎఫ్ఎస్ కు ఎంపికయ్యారు. కృష్ణచైతన్య తండ్రి తుమ్మల వీరరాజారావు ఉద్యోగరీత్యా తిరుపతిలోని నవత ట్రాన్స్'పోర్ట్ లో ఉద్యోగిగా ఉండటంతో కృష్ణచైతన్య ప్రాథమిక విద్య అంతా తిరుపతిలోనే కొనసాగించారు. ప్రాథమికస్థాయి నుంచి మెరిట్ విద్యార్థి అయిన కృష్ణచైతన్య 2008లో 528 మార్కులతో 10వ తరగతి, 2010లో ఇంటర్మీడియట్ లో 937 మార్కులు సాధించి తరవాత ఎంసెట్ లో మంచి ర్యాంక్ సాధించి జె.ఎన్.టి.యు అనంతపురం నుంచి 2014 లో కెమికల్ ఇంజినీరింగ్ లో పట్టభద్రుడయ్యారు. అనంతరం తల్లిదండ్రులు మరియు రంగన్నగూడెం గ్రామస్తులు ఇచ్చిన ప్రోత్సాహంతో ఐఏఎస్ కావాలనే బలమైన కోరికతో 2014లో ఢిల్లీలో కోచింగ్ తీసుకున్న అనంతరం ఇంటిదగ్గరే సొంతంగా ప్రిపేర్ అవుతూ 2016నుంచి సివిల్స్ పరీక్షలు రాస్తూ 4వ ప్రయత్నంగా 2023లో జరిగిన ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ ఎగ్జామినేషన్ క్యాటగిరిలో జాతీయస్థాయిలో 74వ ర్యాంక్ సాధించారు. భారతదేశ వ్యాప్తంగా ఐఎఫ్ఎస్ రాత పరీక్షకు సుమారు 3లక్షలమంది హాజరవ్వగా 1,800 మంది మాత్రమే రాత పరీక్షలో ఉత్తీర్ణత సాధించారు, ఆ 1,800మందిని మౌఖిక పరీక్షకు పిలవగా అన్నిక్యాటగిరీలు కలిపి అంతిమంగా 150 మంది ఎంపికయ్యారు, అందులో కృష్ణ చైతన్య 74 ర్యాంక్ సాధించారు. ఈ అనుభవంతోనే 2018లో జరిగిన ఎపిపిఎస్సి గ్రూప్ 2 పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన కృష్ణచైతన్య ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ (ఎ.ఎస్.ఓ) గా విధులు నిర్వహిస్తూనే ఐఎఫ్ఎస్ కు ఎంపికవ్వడం విశేషం. కృష్ణచైతన్య ఐఎఫ్ఎస్ లో జాతీయస్థాయిలో 74వ ర్యాంక్ సాధించటం పట్ల గ్రామ ప్రముఖులు, సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు, గ్రామ సర్పంచ్ కసుకుర్తి రంగామణి, ఎంపీటీసీ సభ్యులు పుసులూరు లక్ష్మీనారాయణ, ఎంపీసిఎస్ అధ్యక్షులు మొవ్వా శ్రీనివాసరావు, పిఏసిఎస్ మాజీ అధ్యక్షులు తుమ్మల ధశరథరామయ్య, మాజీ సర్పంచ్ లు ఆళ్ళ మణికృష్ణ, నత్తా ప్రసన్నరావు తదితరులు అభినందనలు తెలియచేశారు. ఇప్పటికే రంగన్నగూడెం గ్రామంలో గతంలో జరిగిన సివిల్స్ పరీక్షలలో గ్రామానికి చెందిన పుసులూరు రవికిరణ్ జాతీయస్థాయిలో 655 ర్యాంక్ సాధించి ఐసిఎల్ఎస్ కు ఎంపికై ఢిల్లీలో ఉన్నతస్థానంలో ఉద్యోగం చేస్తుండగా ప్రస్తుతం రంగన్నగూడెం గ్రామానికి చెందిన కృష్ణచైతన్య రెండవవాడిగా ఐఎఫ్ఎస్ కు ఎంపికవ్వటంపట్ల రంగన్నగూడెం గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కృష్ణచైతన్య సోదరి తుమ్మల రోజాప్రియాంక తిరుపతి ఎస్వీ యూనివర్సిటీలో మెరిట్ లో మెకానికల్ ఇంజినీరింగ్ పూర్తిచేసి 2017లో జరిగిన ఎపిపిఎస్సీ రాత పరీక్షలో అసిస్టెంట్ ఎగ్జిక్యాటివ్ ఇంజినీర్ గా ఎంపికై విజయవాడ జలవనరుల శాఖ ప్రధాన కార్యాలయంలో పనిచేస్తున్నారు.

వ్యాపారస్తులు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది

టిడిపి ఎంపీ అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని) దరిశి వాసు పుట్టినరోజు వేడుకలు

ముఖ్య అతిథులుగా హాజరైన కేశినేని చిన్ని, గద్దె రామ్మోహన్

విజయవాడ వశ్చిమ, మే 23 :(వార్తా ప్రభ ప్రతినిధి): వ్యాపారస్తులు ఆనందంగా వుంటేనే రాష్ట్రం బాగుంటుందని టిడిపి విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శివనాథ్ అన్నారు. గురువారం దుర్గాపురం సి కన్వేన్షన్ ఫంక్షన్ లో జరిగిన శ్రీశైలం ఆర్యవైశ్య సత్ర సముదాయం అదనపు ప్రధాన కార్యదర్శి దరిశి వాసు పుట్టిన రోజు వేడుకల్లో కేశినేని శివనాథ్, టిడిపి తూర్పు నియోజకర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గద్దె

రామ్మోహన్ తో కలిసి పాల్గొన్నారు. ముందుగా దరిశి వాసుకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. దరిశి వాసు పార్టీ కోసం ఎంతో కష్టుడ్డారని కొనియాడారు. ఉన్నత పదవులు అలకరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ గౌరవ అధ్యక్షులు పెనుగొండ సుబ్బారాయుడు, రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ వైస్ ప్రెసిడెంట్ తుమ్మలపెంట శ్రీనివాస్, మాజీ కార్పోరేటర్ నరసింహచౌదరి, సోషల్ డమోక్రటిక్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షుడు మాదిగాని గురున్నాథం, తెలుగుదేశం నాయకులు డాక్టర్ సంకె విశ్వనాథం, అబీబ్ హుస్సేన్, గుంట్ల మోహనరావులతో పాటు ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు.

కిర్గిజ్‌స్థాన్‌లో చిక్కుకున్న తెలుగు విద్యార్థులను తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు

ఏపీ ఎన్ఆర్‌టీ సొసైటీ సీఈవో హేమలత

అమరావతి, మే 23 :(వార్తా ప్రభ ప్రతినిధి): కిర్గిజ్‌స్థాన్ లో చిక్కుకున్న తెలుగు విద్యార్థులను స్వదేశానికి రప్పించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఏపీ ఎన్ఆర్‌టీ సొసైటీ సీఈవో హేమలత తెలిపారు. విదేశీ వ్యవహారాల శాఖ గురువారం నుంచి ప్రతిరోజు కిర్గిజ్‌స్థాన్‌లోని బిష్కెక్ నుంచి దిల్లీకి నేరుగా రెండు విమానాలు నడుపుతోందని వెల్లడించారు. అక్కడి తెలుగు విద్యార్థులతో ఏపీ ఎన్ఆర్‌టీ సొసైటీ నిరంతరం మాట్లాడుతూ కౌన్సెలింగ్ ఇస్తోందన్నారు. విద్యార్థుల భద్రతపై ఎప్పటికప్పుడు విదేశీ వ్యవహారాల శాఖకు తెలియజేస్తున్నామన్నారు. ప్రస్తుతం పరిస్థితి సాధారణంగానే ఉన్నందున విద్యార్థులు స్వదేశానికి తిరిగి వచ్చే ముందు నేషనల్ మెడికల్ కమిషన్ మార్గదర్శకాలు పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. కిర్గిజ్‌స్థాన్‌లోని భారతీయ విద్యార్థులు బిష్కెక్‌లోని రాయబార కార్యాలయంలో సంప్రదించవచ్చని తెలిపారు. భారత రాయబార కార్యాలయం 0555710041 హెల్ప్‌లైన్ నెంబరు ఏర్పాటు చేసిందని వివరించారు. కిర్గిస్థాన్ రాజధాని నగరం బిష్కెక్‌లో విదేశీ విద్యార్థులను లక్ష్యంగా చేసుకొని ఇటీవల ఓ మూక హింసకు పాల్పడిన విషయం తెలిసిందే.

మయూరి శ్యామ్ దాతృత్వంతో అనాధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం



గూడూరు, మే 23 :(వార్తా ప్రభ ప్రతినిధి) తిరుపతి జిల్లా, గూడూరు గురువారం తేదీన (శ్రీ కృష్ణ సేవా సమితి అధ్యక్షుడు ,విజయవాడ రైల్వే డివిజన్ డి ఆర్ యు సి సి మెంబర్ రొటేరియన్ పి హెహ్ ఫ్ డాక్టర్ బి.శ్యామసుందరరావు (మయూరి శ్యామ్ యాదవ్) దాతృత్వంతో గుడూరు పట్టణం గమళ్ళపాలెంలో ఉన్న యెప్మా సౌజన్యంతో మై ఫ్రెండ్స్ అసోసియేషన్ వసతి గృహం లోని నిరాశ్రయలకు నెలలో ఒక్క రోజు క్రమం తప్పకుండా జరిగే అన్నదాన కార్యక్రమాన్ని ఈ రోజు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మయూరి శ్యామ్ యాదవ్ మాట్లాడుతూ తాను చేయు ఈ సేవా కార్యక్రమాలకు ఆ దేవ దేవుడు శ్రీ కృష్ణ పరమాత్ముడు ఆశీస్సులు , తన తల్లిదండ్రులు బండి కృష్ణయ్య బండి వనమ్మ గార్ల దీవెనలుతో పాటు మయూరి స్వీట్స్ %డ% బేకరీ మరియు వనజాకృష్ణ కళ్యాణమండపం సహాయ సహకారాలతో నిర్వహించడం జరుగుతున్నదని మయూరి శ్యామ్ యాదవ్ చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో కేర్ టేకర్ రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

విజయవంతంగా నిజామాబాద్ సదస్సు

నిజామాబాద్ : మే 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)వచ్చే నెలలో ఖమ్మం పట్టణంలో జరగనున్న తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం 3వ, రాష్ట్ర మహాసభల సందర్భంలో, ఇవ్వాళ నిజామాబాద్ పట్టణంలోని బస్వ గార్డెన్ లో "ప్రజాస్వామ్యం – మీడియా" అంశంపై యూనియన్ నిజామాబాద్ జిల్లా శాఖ నిర్వహించిన సదస్సు విజయవంతంగా జరిగింది. తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి, ప్రజా కవి, రచయిత డాక్టర్ నందిని సిధారెడ్డి, బోధన్ శాసన సభ్యులు సుదర్శన్ రెడ్డి, నిజామాబాద్ అర్బన్ శాసన సభ్యులు సూర్యనారాయణ, మాజీ శాసన సభ్యులు బాజిరెడ్డి గోవర్ధన్, తెలంగాణ ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహేర్, టీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.విరాహత్ అలీ, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎడ్ల సంజీవ్, అరవింద్ బాలాజీ, యూనియన్ నాయకులు బొబ్బిలి నర్సయ్య, అహ్మద్ అలీ ఖాన్, గంగదాస్, శేఖర్, రజినీకాంత్, రమణ, ప్రమోద్ లతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన దాదాపు 300మంది పాత్రికేయులు హాజరయ్యారు.

ప్రశాంతంగా ముగిసిన ఏపీ ఈఏపీ సెట్(ఎంసెట్)-2024 ప్రవేశ పరీక్షలు..

కాకినాడ,మే 23 (వార్తాప్రభ) : జేఎన్టీయూకె కాకినాడ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ ఇంజనీరింగ్, అగ్రికల్చర్ & ఫార్మశీ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (ఏపి ఈఏపిసెట్)-2024 ఆన్లైన్ ప్రవేశ పరీక్ష ఎనిమిదవ రోజు గురువారం రాష్ట్రవ్యాప్తంగా మరియు హైదరాబాద్లో ప్రశాంతంగా జరిగినట్లు ఏపి ఈఏపిసెట్ చైర్మన్ మరియు ఉపకులపతి ప్రొ. జివిజర్. ప్రసాదరాజు తెలిపారు. ఏపి ఈఏపిసెట్ ప్రవేశ పరీక్ష గురువారం ఉదయం సెషన్తో విజయవంతంగా పూర్తయినట్లు ఉపకులపతి వివరించారు.రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నా ఏపి ఈఏపిసెట్-2024 ప్రవేశ పరీక్షను విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి అధికారులకు, యూనివర్శిటీ అధికారులకు, కన్వీనర్కు, కో-కన్వీనర్లకు, కో-ఆర్డినేటర్లకు, ఏపి ఆన్లైన్ మరియు టిసిఎస్ ప్రతినిధులకు, సిబ్బందికి, ఏపి ఈఏపిసెట్ చైర్మన్ మరియు ఉపకులపతి ప్రొ.జీవిఆర్, ప్రసాదరాజు కృతజ్ఞతలు తెలియజేశారు. జెఎన్టీయుడె కాకినాడకు ఏపి ఈఏపిసెట్ - 2024 నిర్వహణా బాధ్యతలను అప్పగించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొ.కె. హేమచంద్రారెడ్డికి ఉపకులపతి ధన్యవాదాలు తెలియజేశారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్న విద్యామండలి ఉన్నత విద్యలో తీసుకువస్తున్న సంస్కరణల కారణంగా ఎక్కువ మంది ఉన్నతవిద్యనభ్యసించడానికి ఆసక్తి చూపడంతో ఏపి ఈఏపిసెట్ ప్రవేశ పరీక్ష వ్రాసే వారి సంఖ్య క్రమంగా పెరుగుతుందని కన్వీనర్ ప్రొ.కె. వెంకటరెడ్డి తెలిపారు. తదనుగుణంగా గత ఏడాది కన్నా ఈ ఏడాది ఏపి ఈఏపిసెట్ ప్రవేశ పరీక్షకు అధిక సంఖ్యలో విద్యార్థులు దరఖాస్తు చేసుకోవడంతో పాటు ఈఏపిసెట్ ప్రవేశ పరీక్షలో హాజరు శాతం కూడా గణనీయంగా పెరిగిందన్నారు. అగ్రికల్చర్ %ఉ% ఫార్మశీ విభాగానికి సంబంధించి గురువారం ఉదయం ప్రాథమిక 'కీ'ను విడుదల చేయడంతో పాటు రెస్పాన్స్ షీట్స్ వెబ్సైట్లో పొందుపర్చడం జరిగిందని, ఈనెల 25వ తేదీ ఉదయం 10గంటల వరకు ప్రాథమిక 'కీ'పై విద్యార్థులకు ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయవచ్చునన్నారు. అదేవిధంగా ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి శుక్రవారం ఉదయం 10గంటలకు ప్రాథమిక 'కీ'ను విడుదల చేస్తామని, దీంతో పాటు రెస్పాన్స్ షీట్స్ వెబ్సైట్లో పొందుపర్చడం జరిగిందని, ఈనెల 26వ తేదీ ఉదయం 10గంటల వరకు ప్రాథమిక 'కీ'పై విద్యార్థులకు ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయవచ్చునని కన్వీనర్ ప్రొ.కె. వెంకటరెడ్డి పేర్కొన్నారు.ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి ఎనిమిదవ రోజు గురువారం ఉదయం 30,102 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 28,182 మంది పరీక్షకు హాజరయ్యారని, 1920 మంది గైర్హాజరైనట్లు ఏపి ఈఏపిసెట్ కన్వీనర్ ప్రొ. కె. వెంకటరెడ్డి తెలిపారు. మొత్తం 93.62శాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారన్నారు. అలాగే కాకినాడ జిల్లాలో ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి ఎనిమిదవ రోజు గురువారం ఉదయం 1930 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 895 మంది పరీక్షకు హాజరయ్యారని, 35 మంది గైర్హాజరు కాగా మొత్తం 96.24 శాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు కన్వీనర్ ప్రొ. కె. వెంకటరెడ్డి తెలిపారు.ఏపి ఈఏపి సెట్ కు సంబంధించి ఇంజనీరింగ్ విభాగానికి అన్ని సెషన్లకు కలిపి 2,74,213 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 2,58,373 మంది పరీక్షకు హాజరయ్యారని, 15840 మంది గైర్హాజరు కాగా 94.22శాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారన్నారు. అగ్రికల్చర్ %ఉ% ఫార్మశీ విభాగానికి సంబంధించి అన్ని సెషన్లకు 88,638 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 80,766 మంది పరీక్షకు హాజరయ్యారని, 7872 మంది గైర్హాజరు కాగా 91. 12శాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారన్నారు. మొత్తంగా 3,62,851 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 3,39,139 మంది పరీక్షకు హాజరయ్యారని, 23712మంది గైర్హాజరు కాగా 93.47 శాతం మంది పరీక్షకు హాజరైనట్లు కన్వీనర్ ప్రొ.కె.వెంకటరెడ్డి తెలిపారు. అదేవిధంగా కాకినాడ జిల్లాలో ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి అన్ని సెషన్లకు కలిపి 8,576 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 8,306 మంది పరీక్షకు హాజరయ్యారని, 270నుండి గైర్హాజరు కాగా 96.85 శాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారన్నారు. అగ్రికల్చర్ %ఉ% ఫార్మశీ విభాగానికి సంబంధించి అన్ని సెషన్లకు 3,683 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 3,336 మంది పరీక్షకు హాజరయ్యారని,347 మంది గైర్హాజరు కాగా 90.58శాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారన్నారు. మొత్తంగా 12,259 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 11,642 మంది పరీక్షకు హాజరయ్యారని, 617 మంది గైర్హాజరు కాగా 94.97 శాతం మంచి పరీక్షకు హాజరైనట్లు కన్వీనర్ ప్రొ.కె. వెంకటరెడ్డి తెలిపారు.ఏపి ఈఏపిసెట్ ప్రవేశ పరీక్షకు సంబంధించి 25% వెయిటేజీ మార్పులను ఇంటర్మీడియట్ మార్కుల ఆధారంగా తీసుకోనున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రెగ్యులర్ ఇంటర్మీడియట్ విద్యార్థులు కాకుండా ఇతర బోర్డులకు చెందిన 10ం2 విద్యార్థులు తమ మార్కులను ఏపి ఈఏపిసెట్ వెబ్సైట్ ద్వారా అప్లోడ్ చేయవలసి ఉంటుందని, తద్వారా వారికి ర్యాంకులు కేటాయించడం జరుగుతుందని కన్వీనర్ ప్రొ.కె. వెంకటరెడ్డి తెలియజేశారు.విద్యార్థులకు ఎటువంటి సందేహాలు ఉన్నా 0884-2359599, 0881-2312199 ఫోన్ నెంబర్లలో గాని, helpdeska-peapcet @ apsche.org మెయిల్ ఐడి ద్వారా గాని సంప్రదించాలన్నారు.

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

● ఎమ్మిగనూరు గ్రామీణ సిఐ కె మోహన్ రెడ్డి

నందవరం,మే 23 (వార్తాప్రభ) : శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని ఎమ్మిగనూరు గ్రామీణ సిఐ కె మోహన్ రెడ్డి అన్నారు.స్థానిక మండలంలోని ఎమ్మిగనూరు గ్రామీణ సిఐ కె మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నందవరం ఎస్సై పి తిమ్మయ్య ఏర్పాటు చేసిన మీటింగ్ కు మండలంలోని వివిధ గ్రామాలలోని పార్టీ నాయకులు,గ్రామ పెద్దలతో స్టేషన్ లో సమావేశం నిర్వహించారు.అనంతరం ఎమ్మిగనూరు గ్రామీణ సిఐ కె మోహన్ రెడ్డి మాట్లాడుతూ మే13వ తేదీన జరిగిన అసెంబ్లీ మరియు పార్లమెంటు ఎన్నికలకు సంబంధించి జూన్ 04వ తేదీన కౌంటింగ్ ఉన్నందున కౌంటింగ్ అనంతరము ఏ పార్టీ గెలిచినా,ఏ పార్టీ ఓడిన 144 సెక్షన్ అమలులో ఉన్నందున గ్రామాలలో బాణసంచా కాల్చడం,ఊరేగింపులు చేయకూడదని,అంతేగాక గ్రామంలో అల్లర్లు సృష్టించడం,శాంతి భద్రతలకు విఘాతం కలిగించిన ఎడల వారిపై నాన్ బెయిలబుల్ సెక్షన్ కింద కేసులు నమోదు చేసి రిమాండ్ కు పంపడం జరుగుతుందని సూచనలు ఇవ్వడం జరిగింది.ఈ సమావేశంలో మండల నాయకులు మరియు వివిధ గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

500 మందిపై బైండోవర్ నమోదు

● సత్తెనపల్లి రూరల్ సర్కిల్ సిఐ రాంబాబు వెల్లడి

సత్తెనపల్లి,మే 23 (వార్తాప్రభ) : సత్తెనపల్లి పరిధిలోని నకరికల్లు,రాజుపాలెం, ముప్పాళ్ళ, సత్తనపల్లి రూరల్ మండలంలోని 500 మంది పై బైండోవర్ కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. వీరిలో కొంతమంది ఎన్నికలకు సంబంధం ఉన్న కేసుల్లో కూడా ఉన్నారన్నారు.వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.అదేవిధంగా ముప్పాళ్ళలో 11 మందికి బాండ్స్ అమౌంట్ చెల్లించ మని తాహసిల్దార్ నోటీసులు జారీ చేశారన్నారు. రాజుపాలెం లో కూడా మరో 5 గురికి నోటీసులు ఇవ్వడం జరిగిందన్నారు. వారిపై రౌడీ షీట్స్ ఓపెన్ చేయనున్నట్లు వెల్లడించారు.మరికొందరిపై పీడీ యాక్ట్ కింద కేసు నమోదు చేసేందుకు పై అధికారులకు ప్రపోజల్స్ పంపిస్తున్నట్లు తెలియజేశారు.

శాంతి భద్రతలను కాపాడేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలి : డి ఎస్ పి జయసూర్య

హనుమాన్ జంక్షన్,మే 23 (వార్తాప్రభ) : హనుమాన్ జంక్షన్ కాకాని కళ్యాణ మండపంలో గురువారం సాయంత్రం అన్ని రాజకీయ పార్టీ ప్రతినిధులు , సోషల్ మీడియా ప్రతనిధులు , కార్యకర్తలతో సార్వత్రిక ఎన్నికల ముగిసిన నేపథ్యంలో జరిగిన కొన్ని సంఘటనలు నేపథ్యంలో జూన్ 4వ తారీఖున నిర్వహించే కౌంటింగ్ సందర్భముగా రాజకీయ పార్టీ ప్రతినిధులు , కార్యకర్తలతో ముందస్తుగా ప్రజాశాంతికి భంగం కలగకుండా ఉండేలాగా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఎన్నికల కౌంటింగ్ శాంతి భద్రతల దృష్ట్యా ముందస్తు చర్యలలో భాగంగా గన్నవరం సబ్ డివిజన్ డి ఎస్ పి ఆర్ జయసూర్య ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలుతో పాటు 144 సెక్షన్, 30 పోలీస్ యాక్ట్ లు అమల్లో ఉన్నందున ప్రజలు నలుగురికి మించి ఒకచోట గుంపుగా ఉండరాదని, కౌంటింగ్ రోజు అనవసరంగా రోడ్ల మీదకు వచ్చి గొడవలకు కారకులై క్రిమినల్ కేసుల్లో ఇరుక్కోవద్దని , రెచ్చగొట్టే చర్యలు, ఇతరులను కించపరిచే వ్యాఖ్యలు చేయరాదని అన్ని రాజకీయ పార్టీల వారు శాంతియుతంగా ఉండాలని ముందస్తుగా అనుమతులు లేకుండా ఊరేగింపులు, ర్యాలీలు చేయరాదని అన్నారు. జూన్ 6 వరకు నమోదయ్యే క్రిమినల్ కేసులన్నిటిని ప్రత్యేకంగా పరిగణించి ఎన్నికల కమిషన్ పర్యవేక్షణలో సదరు కేసులు అన్నిటిలో శిక్ష పడే విధంగా ప్రత్యేక దర్యాప్తు బృందాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా ముగించుటకు రాజకీయ పార్టీ నాయకులు మరియు ప్రజలు తమ వంతు సహాయ సహకారాలు పోలీసులకు అందించి ప్రశాంతమైన వాతావరణం లో ఎన్నికలు నిర్వహించుకున్నట్లు అలాగే కౌంటింగ్ నేపథ్యంలో ఎన్నికల నిర్వహణ కొరకు ఏ విధముగా సహాయ సహకారాలు అందించారో అదే సహాయ సహకారాలను అందించాలని డి ఎస్ పి కోరారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ డి ఎస్ పి వేదశ్రీ హనుమాన్ జంక్షన్ సి ఐ అల్లు నవీన్ నరసింహ మూర్తి, ఎస్ ఐ ఎ డి ఎల్ జనార్ధన్ , పి.అర్జమ్మ , వీరవల్లి ఎస్ ఐ మేడిబోయిన చిరంజీవి , పోలీస్ సిబ్బంది , రాజకీయ పార్టీల నాయకులు వారి ప్రధాన అనుచరులు పాల్గొన్నారు.

మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని వెంటనే అరెస్టు చేయాలి

● జనసేన నాయకులు డాక్టర్ మల్లాడి రాజేంద్రప్రసాద్ డిమాండ్

కాకినాడ,మే 23 (వార్తాప్రభ) : కాకినాడ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా కల్పించిన ఓటు అనే ప్రాథమిక హక్కును కాలరాసిన మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని వెంటనే అరెస్టు చేయాలని జనసేన నాయకులు డాక్టర్ మల్లాడి రాజేంద్రప్రసాద్ డిమాండ్ చేశారు, ప్రజాస్వామ్యంలో ఓటు ఒక ఆయుధం అని, తమకు నచ్చిన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకునే హక్కు ప్రజలకు రాజ్యాంగ ద్వారా కల్పించబడిందని, తద్వారా ప్రజలు స్వేచ్ఛ, శాంతియుతంగా బ్రతకగలుగుతున్నారని, ఇటువంటి అరాచక పాలన ముందున్నడూ చూడలేదని మల్లాడి తెలిపారు. జగన్ రెడ్డి పాదయాత్ర చేసి రాష్ట్రమంతా తిరిగి ప్రతి ఒక్కరికి ముద్దులు పెట్టి, కౌగిలించుకొని ఒక్క ఛాన్స్ ఇవ్వండి అని మొరపెట్టుకుంటే ఛాన్స్ ఇచ్చిన ప్రజలందరినీ అగాధంలోకి నెట్టేసి , ఐదు సంవత్సరాలు విధ్వంస పాలన సాగించి, ప్రజల తీర్పు తమకు వ్యతిరేకంగా ఉన్నదనే అక్కస్సుతో శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఈవీఎంను ధ్వంసం చేసి ఓటర్లను భయభ్రాంతులకు గురిచేయడం అత్యంత హేయమైన చర్య అని మల్లాడి రాజేంద్ర పేర్కొన్నారు.వ్యవహారం బయట పడేసరికి పిన్నెల్లి రాష్ట్రం విడిచి పారిపోయేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సహకరించారని మల్లాడి ఆరోపించారు. కావున ఎలక్షన్ కమిషన్ వారు గాలింపు ముమ్మరం చేసి ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని తక్షణం అరెస్టు చేయడమే కాకుండా పౌరుల ప్రాథమిక హక్కుకు భంగం కలిగించినందుకు జైలు శిక్షతోపాటు భవిష్యత్తులో పోటీ చేయకుండా తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఎలక్షన్ కమిషన్ వారిని కోరుతున్నట్లు మల్లాడి రాజేంద్ర తెలిపారు

ఓట్లు లెక్కింపుకు విస్తృత ఏర్పాట్లు

అమలాపురం,మే 23 (వార్తాప్రభ) : సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు సజావుగా నిర్వహించేందుకు విస్తృత ఏర్పాట్లు ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు చేపట్టినట్లు, జిల్లా కలెక్టరు,జిల్లా ఎన్నికల అధికారి హిమాన్షు శుక్లా పేర్కొన్నారు. గురువారం రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా అమరావతి నుండి 26 జిల్లాల కలెక్టర్లు తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పార్లమెంటు అసెంబ్లీ స్థానాలకు విడివిడిగా ఓట్ల లెక్కింపు ఏర్పాట్ల సన్నద్ధతపై జిల్లాల వారీగా సమీక్షించారు జిల్లా కలెక్టరు మాట్లాడుతూ శ్రీనివాస ఇంజనీరింగ్ కళాశాల నందు స్ట్రాంగ్ రూములను మూడంచెల భద్రత నడుమ నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టరు జిల్లా ఎన్నికల అధికారి అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికా రుల ఉద్దేశించి మాట్లాడుతూ జూన్ నెల 4న తేదీ శ్రీనివాస ఇంజనీరింగ్ కళాశాల నందు ఓట్ల లెక్కింపు కోసం ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం అన్ని ఏర్పాట్లు పటిష్టం గావించాలని ఆదేశించారు. కౌంటింగ్ సిబ్బంది ర్యాండ్మైజేషన్ సిబ్బంది శిక్షణలను ఎన్నికల సంఘం మార్గ దర్శకాల ప్రకారం చేపట్టాలని ఆదేశించారు స్ట్రాంగ్ రూములకు ప్రక్కనే ఓట్ల లెక్కింపు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని లెక్కింపు కేంద్రాలలో పూర్తిస్థాయి వసతులను కల్పించ డంతోపాటు సీసీ కెమెరాల నిఘాలో కౌంటింగ్ ప్రక్రియను పూర్తిగా చిత్రీకరించాలని ఆదేశించారు. అదేవిధంగా కౌంటింగ్ ఏజెంట్లకు పరిశీలకులకు సిటింగ్ ఏర్పాట్లు చేపట్టాలన్నారు. జూన్ 4న తేదీ ఉదయం 8 గంటల నుంచి అమలాపురం పార్లమెంటు, నియోజకవం-ర్గం, అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గం,ముమ్మిడి వరం అసెంబ్లీ, పి.గన్నవరం అసెంబ్లీ, రాజోలు అసెంబ్లీ, కొత్తపేట అసెంబ్లీ,మండపేట అసెంబ్లీ, రామచంద్రాపురంపురం అసెంబ్లీ స్థానాలకు వెరసి కోనసీమ జిల్లాలో ఒక పార్లమెంటు ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు, సంబంధించి ఈవీఎంలలో నిక్షిప్త మైన ఓట్లను లెక్కించనున్నారన్నా రు. లెక్కింపునకు అనువుగా అన్ని రకాల ఏర్పాట్లు ఈనెల 25 నాటికి పూర్తి చేయాలన్నారు.ముందుగా పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు ఓట్లను లెక్కిస్తారని తదుపరి ఉదయం 8 గంటల నుండి ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలలో ఓట్ల లెక్కింపు ప్రారం భమవుతుందన్నారు పార్లమెంట్, అసెంబ్లీ నియోజక వర్గాలవారీగా వేర్వేరుగా ఓట్ల లెక్కింపు జరగనుం దన్నారు. ఆర్వో, ఏఆర్వో పర్యవేక్ష ణలో ఓట్ల లెక్కింపు జరుపుతారన్నా రు.ఓట్ల లెక్కింపు విధుల్లో జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన ఉద్యోగులు పాల్గొంటారన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ ఓట్ల లెక్కింపు గదిలో ఒక రిటర్నింగ్ అధికారి పర్యవేక్షణలో ఒక ఏఆర్వో, గెజిటెడ్ హోదా కలిగిన ఒక కౌంటింగ్ సూపరింటెండెంట్, ఒక సహాయ కుడు, ఒక మైక్రో అబ్జర్వర్, ఈవీ ఎంలను అందజేసేందుకు ఇద్దరు వీఆర్వోలను నియమించడంతో పాటుగా వివిధ పార్టీలకు చెందిన అభ్యర్థుల తరఫున కౌంటింగ్ ఏజెంట్లు లెక్కింపు కేంద్రంలో ఉంటారన్నారు. ప్రతి రౌండ్ వారీగా ఫలితాలు వెల్లడించడం జరుగు తుందని ఆయన తెలిపారు. ఓట్లు లెక్కింపు ప్రక్రియలో సిబ్బంది అలసత్వం ప్రదర్శించకూడదని ఆయన స్పష్టం చేశారు. పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాల వారిగా సిబ్బందిని కేటాయించాలని సూచిం చారు. విద్యుత్ అంతరాయాలకు తావు లేకుండా చర్యలు తీసుకో వాలన్నారు . లెక్కింపు ప్రక్రియలో పాల్గొనే సిబ్బందికి అన్ని వసతులు ఏర్పాటు చేయాలన్నారు. కౌంటింగ్ కేంద్రం ప్రహరీ చుట్టూ వంద మీటర్లు వరకు బారికేడింగ్ ఏర్పాటు చేయా లని ఆదేశించారు. వంద మీటర్ల లోపలికి ఏ వాహనాన్ని అనుమతించకూడదన్నారు. పార్కింగ్ ప్రదే శాలలోనే వాహనాలు పార్కింగ్ చేయాలన్నారు. ప్రధాన ద్వారం వద్ద పోలింగ్ ఏజెంట్లు, అభ్యర్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసి లోపలికి అనుమతించా లన్నారు.నియోజ కవర్గ రిటర్నింగ్ అధికారులు ముందుగానే కౌంటింగ్ ఏజెంట్లకు, అభ్యర్థులకు గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని సూచించారు. కౌంటింగ్ రోజు నిర్వహించాల్సిన విధివిధానాలపై అభ్యర్థులకు, ఏజెంట్లకు పూర్తిస్థాయి అవగాహనను కల్పించాలని ఆదేశించారు.ఎన్నికల అనంతరం జరుగుతున్న పరిణామాలపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. ఎటువంటి హింసాత్మక సంఘటనలకు తావు లేకుండా భద్రత చర్యలు పోలీసు యంత్రాంగం ద్వారా పటిష్టంగావిం చుకోవాలన్నారు.ఎన్నికల నియమావళి అమలులో ఉన్నం దున జూన్ 6వ తేదీ వరకు ఎటు వంటి ర్యాలీలు ఊరేగిం పులు నిర్వహించ రాదని బాణసంచా కాల్చేందుకు అనుమతి లేదని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయిం ట్ కలెక్టరు ఎస్. నుపూర్ అజయ్, రిటర్నింగ్ అధికారులు వి మదన్ మోహన్ రావు, ఎస్ సుధా సాగర్ ,జీవివి సత్యనా రాయణ జి కేశవర్ధన్ రెడ్డి, డివిఎస్ ఎల్లారావు, డిఆర్డిఏ పిడి వి.శివశంకర్ ప్రసాద్, ఐసిడిఎస్ పిడి ఝాన్సీ రాణి,ఎన్నికల సెక్షన్ సూపరింటెం డెంట్ టి వైద్యనాథ్ శర్మ, ఏవో సిహెచ్. వీరాంజనేయ ప్రసాద్ పాల్గొన్నారు.

ఎండుద్రాక్షని ఇలా తీసుకుంటే బరువు తగ్గుతారట..

VARTHAPRABHA HEALTH

ఎండుద్రాక్షలో పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. వీటిని తీసుకోవడం వల్ల జీర్ణక్రియ నుండి బరువు తగ్గడం వరకూ ఎన్నో బెనిఫిట్స్ ఉన్నాయి.ద్రాక్షల్ని ఎండబెట్టి ఎండుద్రాక్షలు తయారుచేస్తారు. వీటిని తినడం వల్ల ఎన్నో హెల్త్ బెనిఫిట్స్ వస్తాయి. మలబద్ధకంతో బాధపడేవారు నానబెట్టి ఎండుద్రాక్షల్ని తినడం మంచిది. ఇందులో పీచు పదార్థం జీర్ణక్రియ ప్రక్రియని స్పీడ్ అప్ చేస్తుంది. దీంతో పాటు ఎండుద్రాక్ష నీటిని తాగితే బరువు కూడా తగ్గుతారు.

ఎండుద్రాక్షలోని పోషకాలు.. ఎండు ద్రాక్షలో యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి మీ కణాలను హానికరమైన పదార్థాల నుండి రక్షిస్తాయి. ఎండుద్రాక్షలో ఫెరులిక్ యాసిడ్, రుటిన్, క్వెర్సెటిన్, ట్రాన్స్ కాఫ్టారిక్ యాసిడ్ వంటి సమ్మేళనాలు ఉన్నాయి. ఇది లెప్టిన్, గ్రెలిన్ వంటి సమ్మేళనాలు కలిగి ఉంటుంది. ఇది కోరికలను నియంత్రించడంలో సాయపడుతుంది. ఇది శరీరంలో రక్తంలో చక్కెరని అదుపులో ఉంచుతాయి. కేలరీలను తీసుకోవడాన్ని తగ్గిస్తుంది. ఇది త్వరగా బరువు తగ్గడానికి సాయపడుతుంది.

ఇన్సులిన్ స్థాయిలు.. ఎండుద్రాక్షలో సహజ చక్కెర తక్కువగా ఉంటుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సాయపడుతుంది. భోజనం తర్వాత ఎండుద్రాక్ష తినడం వల్ల ఇన్సులిన్ నియంత్రణలో ఉంటుంది. అలాగే, గ్లైసెమిక్ ఇండెక్స్ బ్యాలెన్స్ మెంటెయిన్ చేయడంలో సాయపడుతుంది.

రక్తహీనతకి చెక్.. ఎండుద్రాక్షలో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. ఇది శరీరంలో ఎర్ర రక్తకణాలు ఏర్పడడానికి సాయపడుతుంది. ప్రతిరోజూ ఎండుద్రాక్ష నీటిని తీసుకుంటే శరీరంలో ఐరన్ లోపం తగ్గుతుంది. ఇది రక్తహీనతని దూరం చేయడానికి సాయపడుతుంది. ఎండుద్రాక్ష నీటిలోని సహజ లక్షణాలు శరీరాన్ని క్లీన్ చేస్తాయి. ఇది సహజ డీటాక్సీఫైయర్గా పనిచేస్తుంది. దీనిని తీసుకుంటే టాక్సిన్స్ దూరమవుతాయి.

జీర్ణ వ్యవస్థకి.. ఎండుద్రాక్షలో సహజ తీపి ఉంటుంది. ఇది హెల్దీ స్నాక్ కూడా. మీకు కడుపులో యాసిడ్ సమస్య ఉంటే ఎండుద్రాక్ష నీటిని తాగడం మంచిది. ఇందులో ఫైబర్, యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉన్నాయి. ఇవి పేగులని ఆరోగ్యంగా ఉంచడంలో సాయపడుతుంది. ఇది జీర్ణక్రియ ప్రక్రియని స్పీడ్అప్ చేస్తుంది.

వార్తాప్రభ ఆరోగ్య చిట్కాలు



ఎంత తీసుకోవాలి.. ఓ గిన్నె తీసుకుని 2 కప్పుల నీటిని మరిగించాలి. అందులో 15 నుంచి 30 నిమిషాల పాటు ఎండుద్రాక్ష వేసి రాత్రంతా నానబెట్టండి. ఉదయాన్నే నీటిని వడపోసి వేడి చేయండి. ఖాళీ కడుపుతో ఈ నీటిని తాగండి. ఇందులో కొద్దిగా నిమ్మరసం వేయండి. తర్వాత 30 నిమిషాల వర కూ ఏం తినకూడదని గుర్తుంచుకోండి.

మాతా, శిశు మరణాల పూర్తిస్థాయి నియంత్రణపై దృష్టిపెట్టండి..

● గత మరణాల సమగ్ర విశ్లేషణతో ప్రణాళికలు రూపొందించి, అమలుచేయండి...

● వైద్య, ఆరోగ్య శాఖ అధికారులతో కలెక్టర్ ఎస్.డిల్లీరావు.

విజయవాడ,మే 23 (వార్తాప్రభ) : జిల్లాలో మాతా, శిశు మరణాలు సంభవించకుండా కృషిచేయాలని, అదేవిధంగా గత మరణాలను సమగ్రంగా విశ్లేషించి పూర్తిస్థాయిలో నియంత్రణకు ప్రత్యేక ప్రణాళికను అమలుచేయాలని కలెక్టర్ ఎస్.డిల్లీరావు. వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. నగరంలోని కలెక్టరేట్ పింగళి వెంకయ్య స్పందన సమావేశ మందిరంలో కలెక్టర్ డిల్లీరావు జిల్లాలో చోటుచేసుకున్న మాతా, శిశుమరణాలపై వైద్య, ఆరోగ్యశాఖ జిల్లాస్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించారు. డిసెంబర్ 23 నుండి ఏప్రిల్ 24 వరకు జిల్లాలో జరిగిన మాతృ శిశు మరణాలకు సంబంధించిన నివేదికలను పరిశీలించారు. అనంతరం కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు నమోదైన మాతా, శిశు మరణాలకు కారణాలను విశ్లేషించి, ఇటువంటి మరణాలు సంభవించకుండా భవిష్యత్తు కార్యాచరణను సిద్ధం చేసి, అమలుచేసుకోవాలన్నారు. ప్రతి మరణంపైనా సంస్థాగత, డీఎంహెచ్ఓ, జిల్లాస్థాయిలో సమగ్ర విశ్లేషణ, తద్వారా రూపొందించిన ప్రణాళికలతో మరణాలను శతశాతం నివారించేందుకు వీలవుతుందన్నారు. ప్రతి మరణాన్ని శాస్త్రీయ దృక్పథంతో విశ్లేషించాలని, అదేవిధంగా పోషకాహార లోపాలు, జన్యు లోపాలు, సామాజిక కారణాలు, అవగాహన లోపాలు తదితర కారణాలను విశేషించుకోవడం ద్వారా మాతా శిశు మరణాలను ఘననీయంగా తగ్గించవచ్చునన్నారు. మహిళలు గర్భం దాల్చిన నాటి నుంచి అవసరమైన అన్ని వైద్య పరీక్షలు చేయించుకునేలా గ్రామ స్థాయిలో ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు అవగాహన కల్పించాలని సూచించారు. వైద్య ఆరోగ్య సిబ్బంది తరచు గర్భిణీల ఇళ్లను సందర్శించి రక్తహీనత సమస్య ఏర్పడకుండా పౌష్టికాహారం తీసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. మాతా, శిశు సంరక్షణకు ప్రభుత్వం అమలుచేస్తున్న వివిధ పథకాలు, కార్యక్రమాలను సద్వినియోగం చేసుకునేలా క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవడంలో నిర్లక్ష్యం చూపకుండా చూడాలన్నారు. రిజిస్ట్రేషన్ దగ్గరి నుంచి గర్భిణీల ఆరోగ్యం వివరాలను ఎప్పటికప్పుడు సక్రమంగా నమోదు చేయాలని, ముప్పు అధికంగా (హైరిస్క్) ఉన్నవారి పట్ల వైద్యులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. మాతా, శిశు మరణాల నియంత్రణకు ప్రభుత్వం అమలుచేస్తున్న కార్యక్రమాలు, విధానాల అమల్లో నిర్లక్ష్యం వహించకూడదని కలెక్టర్ డిల్లీరావు వైద్య ఆరోగ్య శాఖాధికారులకు సూచించారు. సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డా. యం సుహాసిని, డి.సి.హెచ్.ఎస్ డా.బి.సి.కె నాయక్, ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ జి. ఉమాదేవి, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా. అమృత, డిప్యూటీ డియంహెచ్ఓ డా.ఇందుమతి, టి.బి వైద్యాధికారి డా.పద్మావతి, డిస్ట్రిక్ట్ పబ్లిక్ హెల్త్ నర్సింగ్ ఆఫీసర్ డా. లిడియా, సంబంధిత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, పర్యవేక్షకులు, ఏ.ఏన్.ఏమ్‌లు, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

స్వల్ప అస్వస్థతతో ఆసుపత్రిలో చేరిన షారుఖ్ ఖాన్

● కేకేఆర్ వర్సెస్ ఎస్ఆర్ హెచ్ మ్యాచ్ కు హాజరైన బాద్ షా

● మ్యాచ్ అనంతరం అస్వస్థతకు గురైన షారుఖ్

● అహ్మదాబాద్ లోని కె.డి. ఆసుపత్రిలో చేరిక

వార్తాప్రభ సినిమా..

బాలీవుడ్ బాద్ షా షారుఖ్ ఖాన్ ఆసుపత్రిలో చేరారు. మంగళవారం గుజరాత్ లోని అహ్మదాబాద్ లో ఐపీఎల్ మ్యాచ్ కు షారుఖ్ తన పిల్లలతో కలిసి హాజరైన విషయం తెలిసిందే. అయితే, మ్యాచ్ పూర్తయ్యాక ఆయన స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. దీంతో వ్యక్తిగత సిబ్బంది ఆయనను వెంటనే ఆసుపత్రికి తరలించారు. షారుఖ్ కు వడదెబ్బ తగిలినట్లు ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి. ఐపీఎల్ జట్టు కోల్ కతా నైట్ రైడర్స్ (కేకేఆర్) ను షారుఖ్ కొనుగోలు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే మంగళవారం నరేంద్ర మోదీ స్టేడియంలో సన్ రైజర్స్ జట్టుతో కేకేఆర్ క్వాలిఫయర్ మ్యాచ్ జరగడంతో షారుఖ్ హాజరయ్యారు. తన జట్టు మ్యాచ్ గెలిచిన తర్వాత షారుఖ్ పిల్లలతో కలిసి మైదానంలోకి వెళ్లి అభిమానులకు అభివాదం చేశాడు. ఆ తర్వాత అస్వస్థతకు గురైనట్లు తెలుస్తోంది. ప్రస్తుతం షారుఖ్ అహ్మదాబాద్ లోని కె.డి. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని సమాచారం. ఆయన హెల్త్ అప్ డేట్ గురించి ఆసుపత్రి వర్గాలు అధికారికంగా ఎలాంటి సమాచారం వెల్లడించలేదు. షారుఖ్ ఆసుపత్రిలో చేరడంపై ఆయన అభిమానుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది.

ఆ 'స్పెషల్ పర్సన్' ఎవరో బయటపెట్టేసిన ప్రభాస్.. పెళ్లి వార్తలపై మరింత క్లారిటీ

● పెళ్లికి తొందరపడడం లేదన్న ప్రభాస్ ●మహిళా అభిమానుల హృదయాలను గాయపరచడం ఇష్టం లేదని వ్యాఖ్య ●ఇన్‌స్టా పోస్టుపై స్పందన ● డైరెక్టర్ నాగ్ అశ్విన్ తనతో ఆ పనిచేయించాడన్న ప్రభాస్

టాలీవుడ్ మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్ ప్రభాస్ ఇటీవల పెట్టిన పోస్టు సోషల్ మీడియాలో వైరల్ అయింది. 'డార్లింగ్స్.. ఫైనల్‌గా నా జీవితంలోకి అత్యంత స్పెషల్ పర్సన్ రాబోతున్నారు. వెయిట్ చెయ్యండి' అంటూ తన ఇన్‌స్టా స్టేటస్‌లో రాసుకొచ్చాడు. అది చూసిన అభిమానులు వదినమ్మ వచ్చేస్తోందంటూ సంబరాలు చేసుకున్నారు. ఆ వచ్చేది అనుష్కే అయి ఉంటుందన్న ప్రచారం జరిగింది. దీంతో ప్రభాస్ స్పందించక తప్పలేదు. తనకు ఇప్పుడే పెళ్లి చేసుకోవాలన్న తొందర ఏమీ లేదని, మహిళా అభిమానుల హృదయాలను గాయపరచాలనుకోవడం లేదంటూ తన రాబోయే సినిమా 'కల్కి 2898 ఏడీ' ఫంక్షన్‌లో చెప్పుకొచ్చాడు. సినిమా ప్రమోషన్‌లో భాగంగానే ఆ పోస్టు పెట్టినట్టు డార్లింగ్ చెప్పుకొచ్చాడు. నాగ్ అశ్విన్ (కల్కి డైరెక్టర్) తనతో ఇలాంటి పనులు చేయిస్తూ ఉంటాడని పేర్కొన్నాడు. ఇక 'స్పెషల్ పర్సన్' అంటూ చెప్పింది సినిమాలోని బుజ్జి (కారు) గురించేనని చెప్పకనే చెప్పాడు. ఈ సినిమాలో బుజ్జికి సూపర్ పవర్స్ ఉంటాయనీ, బుజ్జి గురించి తనకు ఉద్వేగంగా ఉందని చెప్పాడు. ఈ సినిమాకు సంబంధించి మూడేళ్ల జర్నీ అద్భుతంగా గడిచిందని, దీనిని ప్రతి ఒక్కరు సిల్వర్ స్క్రీన్‌పై చూసి అనుభవించాల్సిందేనని వివరించాడు. అమితాబ్ బచ్చన్, కమలహాసన్ వంటి దిగ్గజాలతో కలిసి నటించడం తనకు దక్కిన సువర్ణావకాశమని ప్రభాస్ పేర్కొన్నాడు. సినిమాల్లో కమలహాసన్ ధరించిన దుస్తులు కావాలని చిన్నప్పుడు తల్లిదండ్రులను తరచూ అడిగేవాడినని ప్రభాస్ గుర్తుచేసుకున్నాడు. రూ. 600 కోట్ల బడ్జెట్‌తో రూపొందించిన కల్కి 2898 ఏడీ సినిమాను జూన్ 27న తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో విడుదల చేయనున్నారు.

కౌంటింగ్ సిబ్బంది తొలి ర్యాండమైజేషన్ పూర్తి

● జిల్లా కలెక్టర్ ఎస్. డిల్లీరావు

విజయవాడ,మే 23 (వార్తాప్రభ) : సాధారణ ఎన్నికలలో భాగంగా ఓట్ల లెక్కింపుకు సిబ్బంది ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్, ఎస్. డిల్లీరావు తెలిపారు. గురువారం కలెక్టరేట్ ఛాంబర్‌లో జూన్ 4వ తేదీన నిర్వహించనున్న ఓట్ల లెక్కింపుకు కౌంటింగ్ సూపర్ వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లు, మైక్రో అబ్జర్వర్లకు ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ డిల్లీరావు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో విజయవాడ పార్లమెంట్, ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు జూన్ 4వ తేదీన ఓట్ల లెక్కింపు నిర్వహించడం జరుగుతుందన్నారు. కౌంటింగ్ ప్రక్రియకు 403 మంది కౌంటింగ్ సూపర్ వైజర్లు, 504 మంది కౌంటింగ్ అసిస్టెంట్లు, 364 మంది మైక్రో అబ్జర్వర్లు మొత్తంగా 1271 మంది కౌంటింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్‌ను పారదర్శకంగా ఎన్ఐసీ సాఫ్ట్‌వేర్ ఆన్‌లైన్‌లో పూర్తిచేశామని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు తెలిపారు. ర్యాండమైజేషన్ ప్రక్రియలో జాయింట్ కలెక్టర్, మైలవరం నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి డా. పి. సంపత్ కుమార్, డిఆర్‌వో వి. శ్రీనివాసరావు, ఎస్ఐసి డిఐఓ రేవతి, కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ యం.దుర్గా ప్రసాద్, ఇ%-%డిస్ట్రిక్ట్ మేనేజర్ సిహెచ్ గోపి సుధాకర్ ఉన్నారు.

'భారతీయుడు 2'... నుంచి లిరికల్ సాంగ్ రిలీజ్!

కమల్ హాసన్ .. శంకర్ కాంబినేషన్‌లో అగ్ర నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ తో పాటు ప్రముఖ నిర్మాణ సంస్థ రెడ్ జెయింట్ బ్యానర్‌పై సుభాస్కరన్ నిర్మిస్తోన్న భారీ బడ్జెట్ చిత్రం ' భారతీయుడు 2'. ప్రపంచవ్యాప్తంగా తెలుగు, తమిళ, హిందీ భాషల్లో జులై 12న ఈ చిత్రం గ్రాండ్ లెవల్లో రిలీజ్ అవుతుంది. జూన్ 1న చెన్నైలో సినీ ప్రముఖుల సమక్షంలో ఆడియో వేడుకను ఘనంగా నిర్వహించటానికి సన్నాహాలు చేస్తున్నారు. 1996లో కమల్ హాసన్ - శంకర్ కాంబినేషన్‌లో విడుదలై బాక్సాఫీస్ దగ్గర సరికొత్త రికార్డులను క్రియేట్ చేసిన 'భారతీయుడు' చిత్రానికి సీక్వెల్‌గా 'భారతీయుడు 2' రూపొందుతోంది. అభిమానులు, సినీ ప్రేక్షకులు ఎంతో ఆత్రుతతో ఎదురుచూస్తోన్న ఈ మూవీ ప్రమోషన్స్ వేగం పుంజుకున్నాయి. అందులో భాగంగా బుధవారం రోజున మేకర్స్ 'భారతీయుడు 2' మూవీ నుంచి 'శౌర..' అనే లిరికల్ సాంగ్‌ను విడుదల చేశారు. పాటలో చూపించిన కొన్ని విజువల్స్ చూస్తుంటే 'భారతీయుడు 2' అంచనాలను మించేలా శంకర్ తెరకెక్కించారని స్పష్టమవుతుంది. అనిరుద్ రవిచందర్ సంగీత సారథ్యంలో సుద్దాల అశోక్ తేజ రాసిన ఈ పాటను రితేష్ జి.రావ్, శ్రుతికా సముద్రాల పాడారు. కమల్ హాసన్ ట్రైటిల్ పాత్రలో నటిస్తోన్న ఈ చిత్రంలో సిద్ధార్థ్, కాజల్ అగర్వాల్, రకుల్ ప్రీత్ సింగ్, ప్రియా భవానీ శంకర్, ఎస్.జె.సూర్య, బాబీ సింహా తదితరులు ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

విశ్రాంత డైట్ ప్రిన్సిపాల్ ఆంజనేయులు సాహితీ సేవలు అభినందనీయం

గుడివాడ,మే 23 (వార్తాప్రభ) : విశ్రాంత డైట్ ప్రిన్సిపాల్ ఎమ్ వి జి ఆంజనేయులు మరిన్ని పురస్కారాలు అందుకోవాలని మున్సిపల్ మాజీ చైర్మన్ లంక దాసరి ప్రసాదరావు పేర్కొన్నారు. ఫ్రెండ్స్ ప్రోగ్రసివ్ ఫ్రెంట్ ఆధ్వర్యంలో పాత మున్సిపల్ కార్యాలయం షాప్ నెంబర్ 18 లో తెలుగు వెలుగు మహానంది పురస్కార గ్రహీత ఆంజనేయులు సత్కార కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇండస్ట్రీస్ డిపార్ట్మెంట్ విశ్రాంత అసిస్టెంట్ డైరెక్టర్ జన్ను చిరంజీవిరావుతో కలిసి సత్కరించారు. ఎఫ్ పి ఎఫ్ కన్వీనర్ డి ఆర్ బి ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో దూలుపూడి విజయ రాంబాబు, మోకా మాధవరావు, సయ్యద్ గఫార్, అవిర్నేని వెంకటేశ్వరరావు, గాదె మోహన్ బాబు, గొల్లేరు శ్రీనివాసరావు, చింతలూరి సత్యనారాయణ, బాదరవాడ ధర్మరాజు తదితరులు పాల్గొన్నారు.

గుడివాడ మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

గుడివాడ,మే 23 (వార్తాప్రభ) : గురువారం గుడివాడ మండల ప్రజా పరిషత్ సర్వ సభ్య సమా వేశం మండల ప్రజా పరిషత్ (ఎంపిపి) అధ్యక్షురాలు గద్దె పుష్ప రాణి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం నందు వివిధ శాఖల వారీగా అధికారులతో రివ్యూ నిర్వహించి మండలం స్థాయి నుండి గ్రామ స్థాయి వరుకు ఇప్పటికే అమలవుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలు మరియు ప్రజా సమస్యల పరిష్కారానికై తీసుకోవలసిన చర్యల పై సమీక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుడివాడ మార్కెట్ యార్డ్ చైర్మన్ మట్టా నాగమణి, వైస్ ఎంపీపీ బట్టు నాగ మల్లీశ్వరి, ఎంపిడిఓ కె. జ్యోతి, ఈఓపిఆర్‌డి డి. వెంకటేశ్వరరావు, గుడివాడ మండలంలోని ఎంపిటిసి సభ్యులు, గ్రామ సర్పంచ్ లు, వివిధ శాఖల మండల అధికారులు మరియు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి

● ఎన్నికల కమీషన్ ప్రధానాధికారి ముఖేష్ కుమార్ మీనా ను కలసిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంఎల్‌పలు కాసు మహేష్ రెడ్డి,మల్లాది విష్ణు,శాసనమండలి విప్ లేళ్ళ అప్పిరెడ్డి

వెలగపూడి,మే 23 (వార్తాప్రభ) : ఈనెల 13 వతేదీన పోలింగ్ సరళిని బట్టి రాష్ట్రంలోని పలు నియోజకవర్గాలలో తెలుగుదేశం పార్టీ బూత్ క్యాప్చరింగ్, రిగ్గింగ్,ఓటర్లను భయభ్రాంతులకు గురిచేయడం తదితర అంశాలపై వైయస్సార్ సిపి ఫిర్యాదులు చేసింది. ఈ ఫిర్యాదుల్లో 16 నియోజకవర్గాలకు సంబంధించి 60 పోలింగ్ బూత్ లలో రీపోలింగ్ కు చర్యలు తీసుకోవాలని,పోలీసు ప్రొటెక్షన్ ఏర్పాటుచేయాలని పోలింగ్ సజావుగా జరగాలని, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని వైయస్సార్ సిపి కోరడం జరిగింది. కాని ఈరోజు వరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. మేము రీపోలింగ్ కోరుతున్న పోలింగ్ బూత్ లలో లైవ్ వెబ్ క్యాస్టింగ్ ఫుటేజ్ ను పరిశీలించాలని కోరారు. వాటి ఫుటేజిల ఆధారంగా రీపోలింగ్ కు ఆదేశించాలని కోరుతున్నారు. ఎవరైతే చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడ్డారో వారిపై కేసులునమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందించారు. మాచర్లలో పాల్వాయిగేట్, తుమ్మకోట, చింతపల్లి,ఒప్పిచర్ల,జెట్టి పాలెం,వెల్దుర్తి ప్రాంతాలలో జరిగిన అల్లర్లు, విధ్వంసకాండపై ఈసికి ఆరోజే ఫిర్యాదు చేసినా ఎటువంటి చర్యలు తీసుకోలేదు.

విశ్వబ్రాహ్మణ ఉద్యోగుల సంఘ నేత పొన్నపల్లి మృతి

● సందర్శించి శ్రద్ధాంజలి ఘటించిన పలువురు సంఘీయులు, ఉపాధ్యాయులు..

గుడివాడ,మే 23 (వార్తాప్రభ) : పట్టణ విశ్వబ్రాహ్మణ ఉద్యోగుల సంక్షేమ సంఘ ప్రధాన కార్యదర్శి, విశ్రాంత ఉపాధ్యాయుడు పొన్నపల్లి బాల శివరామ ప్రసాద్ (63) బుధవారం మధ్యాహ్నం మృతి చెందారు. కాగా గురువారం అంత్య క్రియలు నిర్వహించారు. గత నెలలో జరిగిన ఓ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఆయన విజయవాడలోని ఓ ప్రయివేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఆయనకు భార్య, కుమారుడు ఉన్నారు. పట్టణంలోని పలు పాఠశాలలో ఆయన ఉపాధ్యాయ విధులు నిర్వహించి, మూడేళ్ళ క్రితం ఉద్యోగ విరమణ చేశారు. ఈ ఏడాది ఫిబ్రవరి నుంచి విశ్వబ్రాహ్మణ ఉద్యోగుల సంఘ ప్రధాన కార్యదర్శిగా సేవలందిస్తున్నారు. రాజేంద్రనగర్ లోని ఆయన స్వగృహంలో వుంచిన భౌతిక కాయాన్ని సంఘ నాయకులు భవిరి శంకరనాథ్, చింతలూరి సత్యనారాయణ, వసుధ బసవేశ్వర రావు పలువురు సంఘీయులు మరియు ఉపాధ్యాయులు గురువారం సందర్శించి పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు.

గుడివాడ, కాళహస్తి కాలనీలో కార్డెన్ సెర్చ్

గుడివాడ,మే 23 (వార్తాప్రభ) : రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఆదేశాల మేరకు, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి ఉత్తర్వులు ప్రకారం, గుడివాడ డి.ఎస్.పి పి శ్రీకాంత్ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి గుడివాడ రూరల్ సర్కిల్ పరిధిలోని గుడివాడ మండలం మల్లాయిపాలెం శివారు శ్రీకాళహస్తి కాలనీలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ తనిఖీలలో 11 ద్విచక్ర వాహనాలకు సంబంధించి సరైన పత్రాలు సమర్పించకపోవడం గుర్తించారు. ఈ సందర్భంగా డిఎస్పి శ్రీకాంత్ మాట్లాడుతూ ఎన్నికల అనంతరం కౌంటింగ్ వరకు శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా చూడటం, ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు ఈ ప్రాంతాలకు వచ్చి అల్లర్లు సృష్టించకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టామన్నారు. చట్ట వ్యతిరేకంగా మద్యం, పెట్రోల్, డీజిల్ వంటివి కలిగి ఉండరాదని డిఎస్పి శ్రీకాంత్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గుడివాడ తాలూకా సి.ఐ కె.యేసుబాబు, తాలుకా ఎస్ఐ, నందివాడ ఎస్సై, సర్కిల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ది గుడివాడ వాకర్స్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

గుడివాడ,మే 23 (వార్తాప్రభ) : ది గుడివాడ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం డి.వి. సత్యనారాయణ సహకారంతో ఎ.జి.కే హైస్కూల్ రోడ్‌లోని చిన్నం గంగాధర్ ఇంటి వద్ద సుమారు 500 మందికి మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో అధ్యక్షులు పామర్తి కేశవరావు, సెక్రెటరీ డి.వి. సత్యనారాయణ, ట్రెజరర్ ఎన్. శేషగిరిరావు, బి.తిరుపతయ్య, ఎం. వీరశేఖర్, గంట చంద్రశేఖర్, కసెట్టి ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కృష్ణాజిల్లా ఛాంపియన్లుగా ఎన్.టి.ఆర్. స్టేడియం పవర్ లిఫ్టర్స్ విజయం

సాధించిన క్రీడాకారులను అభినందించిన స్టేడియం కమిటీ సభ్యులు..

గుడివాడ,మే 23 (వార్తాప్రభ) : ఈ నెల 20వ తేదీన ఎన్.టి.ఆర్. జిల్లా తిరువూరు పట్టణంలో కృష్ణా మరియు ఎన్.టి.ఆర్. జిల్లాల స్థాయిలో "ఉమ్మడి కృష్ణా జిల్లా పవర్ లిఫ్టింగ్ పోటీలు" జరిగినవి. ఈ పోటీలలో స్థానిక ఎన్.టి.ఆర్. స్టేడియం జిమకు చెందిన వెయిట్ లిఫ్టర్స్ పాల్గొని విజయం సాధించటమే కాకుండా ఈ నెల 29వ తేదీ నుండి 31వ తేదీ వరకు జరగబోయే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పవర్ లిఫ్టింగ్ పోటీల కృష్ణా జిల్లా జట్టుకు ఎన్.టి.ఆర్. స్టేడియం నుండి వీరందరూ ఎంపిక కాబడినారు. వివరాల ప్రకారం వెయిట్ లిఫ్టింగ్ నందు యమ్. కుమార్ రాజా -59 కేజీల శరీర బరువు విభాగంలో మొత్తం 367.5 కేజీల బరువునెత్తి "బంగారు పతకం", కె. చరణ్ రుత్విక్ -66 కేజీల శరీర బరువు విభాగంలో మొత్తం 208 కేజీల బరువునెత్తి "బంగారు పతకం", వి. రాజా -59 కేజీల శరీర బరువు విభాగంలో మొత్తం 310 కేజీల బరువునెత్తి " బంగారు పతకం" "యమ్. సాయి "85 కేజీల శరీర బరువు విభాగంలో మొత్తం 310 కేజీల బరువునెత్తి "బంగారు పతకం" లి వి. భగత్ వాలాజి -74 కేజీల శరీర బరువు విభాగంలో మొత్తం 365 కేజీల బరువునెత్తి "బంగారు పతకం" "యమ్.అజయ్ దేవన్ -83 కేజీల శరీర బరువు విభాగంలో మొత్తం 435 కేజీల బరువునెత్తి "బంగారు పతకం" "వి. లక్ష్మణ్ బాబు -105 కేజీల శరీర బరువు విభాగంలో మొత్తం 475 కేజీల బరువునెత్తి "బంగారు పతకం" కె. జీవన్ కుమార్ 74 కేజీల శరీర బరువు విభాగంలో మొత్తం 167.5 కేజీల బరువునెత్తి "బంగారు పతకం" నక్కా వీర నాగ అను 47 కేజీల శరీర బరువు విభాగంలో మొత్తం కేజీల బరువునెత్తి "బంగారు పతకం" అలాగే పి. స్వాతి శ్రీ "84 కేజీల శరీర బరువు విభాగంలో మొత్తం 1975 కేజీల బరువునెత్తి "బంగారు పతకం" సాధించినది. ఎన్.టి.ఆర్. స్టేడియం జిమ్ కోచ్ మారెళ్ళ వెంకటేశ్వర రావు మరియు వెయిట్ లిఫ్టింగ్ అసిస్టెంట్ కోచ్ జంపా ఉషాకుమారి ల శిక్షణలో ఈ క్రీడాకారులు విజయాన్ని సాధించినారు. ఎన్.టి.ఆర్. స్టేడియం కమిటీ వారు విజయం సాధించిన క్రీడాకారులను అభినందించినారు.

ఘనంగా బుద్ధ భగవానుని 2568 జయంతి వేడుకలు

గుడివాడ,మే 23 (వార్తాప్రభ) : పట్టణం ఓల్డ్ బైపాస్ రోడ్డులోని బౌద్ధ స్తూపంలో బుద్ధ భగవానుని 2568 జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. బుద్ధ పౌర్ణమి సందర్భంగా గుడివాడ బౌద్ధ సంఘం ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో బుద్ధ భగవానుని భక్తులు పాల్గొన్నారు. ముందుగా బుద్ధ భగవానుని విగ్రహానికి పూజా కార్యక్రమాలు నిర్వహించి.. బుద్ధ మంత్రాలను జపించారు. గుడివాడలో అతి పురాతనమైన బౌద్ధ ఆరామంలో నేడు బుద్ధ జయంతి వేడుకలు నిర్వహించుకోవడం సంతోషకరమని సంఘ అధ్యక్షుడు డాక్టర్ రామకృష్ణ హర్షం వ్యక్తం చేశారు. బుద్ధజం ద్వారానే సమ సమాజం ఏర్పడుతుందని బామ్ సేఫ్ రాష్ట్ర నాయకులు సర్వేశ్వరరావు అన్నారు. దేశంలో సమ సమాజాన్ని స్థాపించేందుకే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ బుద్ధుని బోధనలు ప్రచారం చేశారని ప్రపంచానికి బుద్ధ భగవానుడు చూపిన మార్గాలే అనుచరణీయమని బౌద్ధిష్టులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బామ్ సేఫ్ రాష్ట్ర నాయకులు రాజ్ కుమార్, చంటి, యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు నీలం ప్రభాకర్, ఉద్యోగ సంఘ నాయకుడు మహేష్, బీఎస్పీ నాయకులు దారం కరుణాకర్, బీసీ సంఘ నాయకులు కొలుసు రాజా, న్యాయవాది హేమంత్ కుమార్, లిటిల్ హాండ్స్ ఆర్గనైజేషన్ ప్రతినిధులు బి కార్తీక్ రామ్, కుమార్, సమీర్ భాష, కౌశిక్ బుద్ధ భగవానుని భక్తులు తదితరులు పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188